27 FEB 1960

Vol II
No 4

27th February, 1959
(Friday)

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## Official Report

### PART II – Proceedings other than Questions and Answers


Business of the House ( 201- )

Privilege Motions

The objectionable remarks of the Minister for Agriculture in a public speech. —Disallowed ( 201-202 )

Prevention of Sri S V K Prasad and Sri G Gopala Reddy by some people from entering into certain parts of their constituencies. —Referred to the Privileges Committee ( 202 203 )

Announcements from the Chair re :

Government Circular to all Collectors to couch the intimation of death of M L As in courteous language and a circular by the High Court to all the Magistrates not to send Court notices and summons through the hon Speaker ( 203-205 )

Calling attention to matters of urgent public importance

The procurement of food grains in Srikakulam, Chittoor and Karimnagar Districts ( 205- )

Announcement from the Chair re :

Quit Work Day. ( 206- )

Ruling from the Chair re

Publication of certain objectionable report in the Deccan Chronicle reflecting on the Chair. ( 206-207 )

Walk out by the Opposition Members in sympathy with the N G Os ( 208-209 )

General discussion on the Budget for 1959-60 ( 209-267 )


Note — * at the commencement of the speech denotes confirmation from the Member not received in time

Printed By Nagarjuna Printing Works, Hyderabad.
For The Director, Government Press, Hyderabad
1960

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATE

[ *Part II– Proceedings other than Questions and Answers* ]

OFFICIAL REPORT

---

***Thirty third day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly***

---

**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

**Friday, the 27th February, 1959.**

The House met at Half Past Eight of the Clock.

( *Mr. Speaker in the Chair* )

Questions and Answers

[ *See Part I* ]

## BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు బందరు ఖాళీకి notification వచ్చింది

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అది ఇక్కడ చదివవలసి నటువంటి అవసరం లేదు. అన్ని newspapers లో కూడా వచ్చింది. It was a news given to every body.

## PRIVILEGE MOTIONS

*The objectionable remarks of the Minister for Agriculture in a public speech.*

మిస్టర్ స్పీకర్ : పర్గడ కోటయ్యగారు ఒక breach of privilege అంటూ ఒక notice ఇచ్చారు. శ్రీ తిమ్మారెడ్డిగారు (Minister for Agriculture), ఒక lecture లో land reforms విషయంలో some proposals are ill-conceived అనిచెప్పారట అది privilege క్రిందకురాదు. మంత్రులలో వ్యతిరేకమైన అభిప్రాయాలు ఉంటే అదివారు cabinet లో చూచుకోవాలి. కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకంగా ఉంటే కాంగ్రెస్ పార్టీలో చూచుకోవాలి. తక్కినదంతా general discussions లో మీరు చూచుకొంటారు. అంతేతప్ప మంత్రులేదో public meeting లో ఒకవిషయాన్ని గురించి చెప్పిన అభిప్రాయాలు అన్నీ privilege క్రిందకురావు. కనుక ఇది privilege motion క్రిందకురాదని కొట్టివేస్తున్నాను. ముఖ్యంగా ఈ privilege motion criminal or semi-criminal అని నేను మనవి చేస్తున్నాను. అది ఒక special chapter. మామూలుగా irregularities of the Ministers, సరియైన పరిపాలన లేకపోవడం, corruption in the administration, favouritism ఇటువంటివన్నీ ఇక్కడ parliamentary rights assert

చేసుకోడానికి discuss చేయవచ్చు. మీకు ఉన్నటువంటి ఇబ్బందులు మీరు discuss చేసుకొంటారు. Opposition వారికి ఇష్టంలేని విషయాలు వారు చెప్పుకొంటారు. దానికి మంత్రులు ఏదో జవాబు చెప్పుకొంటారు. Support చేసే వారు support చేస్తారు. లేనివారు లేదు. అది మామూలు parliamentary పద్ధతేగాని అది privilege motion క్రిందికిరాదు అని ఆవేళ ఒక Member కు కూడా చెప్పాను. ఒకసారి ఒకమాట చెప్పారు. ఇంకొకసారి ఇంకో మాట చెప్పారు అంటే అది మామూలుగా privilege motion క్రిందికి రాదండి, కావాలంటే దాన్నిగురించి చెప్పవచ్చునని అనిచెప్పాను.

*Prevention of Sri S. V. K. Prasad and Sri G. Gopala Reddy by some people from entering in to certain parts of their Constituencies.*

మిస్టర్ స్పీకర్ : తరువాత ఇంకొకటి. S. V. K. Prasad and G. Gopal Reddi వాళ్ళిద్దరు తమ constituencies లోకి వెళ్ళినప్పుడు, అక్కడ ఉండేటటువంటి వాళ్ళు కత్తులు, తుపాకులతోటి వచ్చి prevent చేశారని చెప్పారు ఇది *prima facie* privilege motion. అందువల్ల Privilege Committee వారు దానియథార్థాన్ని విచారించి దాన్ని legal గా చూసుకొంటారు. So, I refer it to the Privileges Committee. కాబట్టి దానిపైన ఇక్కడ చర్చ అక్కరలేదు. వాళ్ళే చూసుకొంటారు. వాళ్ళ constituencies లో వాళ్ళు చేసేటటువంటి duties కు physical prevention అంటే threatening and all that జరిగిందని అంటున్నారు. I need not say all that. అదంతా Privileges Committee వారు చూచుకొంటారు. I have already ordered that.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అధ్యక్షా, అది మీరు Privileges Committee కి పంపించారు, బాగానే ఉంది. దాన్నిగురించి వాళ్ళే చూచుకొంటారు. కాని రేపుపొద్దున ఏమైనా private తగాదాలు గ్రామాలలో వస్తాయి అనుకోండి అక్కడ ఉండే ఈ శాసనసభ్యులుగూడా మనుష్యులేకదా. మనమంతాకూడా పల్లెటూళ్ళలో ఉన్నవాళ్ళమేకదా. అక్కడేదైనా తగాదాలువస్తే, అదంతా privilege క్రిందకే వస్తుందా ?

మిస్టర్ స్పీకర్ : అప్పుడు అది చూస్తాము. ఇప్పుడేమీ చెప్పలేను. ఆ యా కేసులబట్టి ఉంటుంది.

Each depends upon the circumstances of each case....

*Sri R. Lakshmi Narasimham Dora (Takkali)*: Is it in respect of his working in the House or his conduct outside and in the constituency also? Have I to go to the Civil Court saying that an hon. Member in the constituency has not paid over the dues to me, or have I to approach the Privileges Committee?

మిస్టర్ స్పీకర్ : Criminal or semi-criminal తప్పు నూటు రూపాయలు దాకి ఉంటే ఎవరు పొమ్మన్నారు? అటువంటిది తమబోటివారు raise చేయటం నాకు శోచనీయంగా ఉంది,

శ్రీ ఎస్. పి. వంగల్‌రాయనాయుడు (వేపంజేరి) : ఒకవేళ వారు unpopular గా ఉంటే, resign చేయాలని ఆ విధంగా చేశారేమో.

మిస్టర్ స్పీకర్ : మనకెందుకు అది? అదంతా Privileges Committee వారు చూసుకొంటారు, because it is something like threatenning

## ANNOUNCEMENTS FROM THE CHAIR RE :

### *Govt. circular to all collectors to couch the intimation of death of M. L. As in courteous language and a circular by the High Court to all the Magistrates not to send court notices and summons through the Hon. Speaker.*

మిస్టర్ స్పీకర్ : తరువాత, ఇంకా రెండు interesting instances, Government తోటి deal చేయవలసినటువంటివి ఉన్నాయి. ఒకటి ఏమిటంటే- ఒక Sub Judge నుంచి ఒక కాగితం వచ్చింది. Somebody has signed it by order. దాంట్లో ఈ విధంగా వ్రాయబడివున్నది "To the Speaker, Please serve the following summons upon a Member" అని ఆ summons కాగితము పంపించారు. నేను దానిని మళ్ళీ return చేస్తూ, ఇట్లాగనుక మళ్ళీ repeat చేస్తే, it comes under contempt of Speaker అని warning ఇచ్చి పంపించాను. తరువాత High Court వారు ఒక circular అందరికి పంపించారు. Members కు summons Speaker ద్వారాగాని Secretary ద్వారాగాని పంపించకూడదు. Members కు direct గా post ద్వారా పంపించండి అని ఒక circular పంపించారు. So, I thank the

Cheif Justice for the same. ఇంకొకట ఏమిటంటే. One Collector has reported the death of an hon. Member of the House.
వారు వ్రాసినది యిదే కాగితం.

> "Sri x x x, from x x x Assembly Constituency died on x x x at about 11 p. m. at his residence at x x x
>
> (Sd.)
>
> For Collector"

అని దస్కతు పెట్టారు. దీనిమీద సెక్రటరీగారికి పంపించాము. వారు కలెక్టరునుంచి అపాలజీ తీసుకున్నారు – అది చాలా తప్పు అని. స్పీకరుకు వ్రాసే టప్పుడు క్లియర్ గా వ్రాయాలి

He must say, 'I regret to report the death of x x". మెంబరు చనిపోయినప్పుడు ఆ మాత్రం అనకపోతే ఎట్లా?

Chief Secretary has issued a circular to all the Collectors that they should be extremly careful in all these matters. The Circular reads.

> "An instance has been brought to the notice of the Government in which while reporting the death of a M.L.A. a District Collector addressed a letter directly to the Honourable Speaker, Andhra Pradesh Legislative Assembly, baldly stating that "Sri ......... from ......... Assembly Constituency died at such and such place." The letter was typed on a small piece of paper and did not even contain an expression of regret on the death of a popular representative. Besides the letter should *not* have been addressed direct to the Honourable Speaker when the existing instructions require a report to the Secretary to the Andhra Pradesh State Legislature. The report was badly drafted, lacked due courtesy, and was not even typed on suitable paper.
>
> All Collectors are requested to see that such lapses are not allowed to occur as failure to observe

the due formalities and courtesy may amount to contempt of the House entailing disciplinary action..."

The Chief Secretary has done very well. ఇది dignity of the House కు సంబంధించినది.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE RE:

### *The procurement of food grains in Srikakulam, Chittoor and Karimnagar districts.*

మిస్టర్ స్పీకర్ : నరసింహప్పారావుగారు, for the attention of the hon. Minister for Food and Agriculture, నోటీసు యిచ్చారు.

శ్రీ పి. నరసింహప్పారావు (పాలకొండ) : అధ్యక్షా ! శ్రీకాకుళం జిల్లా యీ సంవత్సరం వరదలతో దెబ్బ తిన్నది ఆ జిల్లాలో 58 వేల టన్నుల ధాన్యం ప్రొక్యూర్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆర్డరు యిచ్చినదని చెప్పారు. చిత్తూరు, కరీంనగర్ జిల్లాయు కూడ ఉన్నవి శ్రీకాకుళం జిల్లాలో శిస్తుచెల్లింపుకు గడువు యిచ్చారు. ఇప్పుడు మా జిల్లాలో బస్తా ధాన్యం రు. 19 లు ఉన్నది. ప్రొక్యూర్ మెంట్ అనేటప్పటికి రు. 26 లు అయినది. ప్రజలు యిబ్బంది పడుతున్నారు. కొన్ని తాలూకాలలో పంటలు లేక శిస్తు రెమిషన్ కూడ యిచ్చారు ఈ పరిస్థితుల్లో ప్రొక్యూర్ మెంట్ లేకుండ చేయాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి : అధ్యక్షా ! గడచిన కాలములో గుంటూరు, కృష్ణ, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలలోనే ప్రొక్యూర్ మెంటు చేసేవారు. ప్రొక్యూర్ మెంటుకు ఒక కార్యక్రమం ఉంటుంది. సెంట్రల్ గవర్నమెంటు అనౌన్సు చేయడం, ధరలు నిర్ణయించడం, యీ విషయాలన్ని ఉన్నవి. ఈ సంవత్సరం ప్రొక్యూర్ మెంట్ చేయవలసి వస్తుందని నిజామాబాద్, వరంగల్, చిత్తూరు, శ్రీకాకుళం. నెల్లూరు జిల్లాలుకూడ యీ లిస్టులో చేరిస్తే బాగుంటుందని అప్పటివరకు వచ్చిన crops forecast బట్టి పంటల అంచనాలనుబట్టి యీ జిల్లాలను చేర్చమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కాని కొన్ని ప్రాంతాలలో వరదలు రావడం, పైర్లకు రోగాలు రావడం, యింకా కొన్ని ప్రాంతాలలో సీజను అయిపోవడంవల్ల కొద్దిగా ఉన్న సర్ప్లస్‌ను అమ్ముకోడం జరిగింది. ఈ పరిస్థితిని బట్టి ఈ జిల్లాల్లో ప్రొక్యూర్ మెంట్ లేకుండాఉంటే బాగుంటుందని కేంద్ర ప్రభుత్వమునకు వ్రాశాము. వారి జవాబు త్వరలో వస్తుందని ఆశిస్తున్నాము.

## ANNOUNCEMENT FROM THE CHAIR re: *'Quit-Work Day'*

*Mr. Speaker*: I am glad to tell you that so far as this Assembly is concerned, no official or peon or driver has been absent on account of strike. I am glad that the Secretary has been very tactful in this matter. He has managed everything in a tactful manner.

మన పనిమాత్రం పూర్తిగా జరుగుతోందని మీకు తెలియజేయుటకు నేను సంతోషిస్తున్నాను. (హర్షం)

## RULING FROM THE CHAIR RE:

### *Publication of certain objectionable report in the 'Deccan Chronicle' reflecting on the chair.*

మిస్టర్ స్పీకర్ : ఇంకొక విషయం. దక్కన్ క్రానికల్‌వారు ఒక విషయం వ్రాశారు. వారికి యిక్కడ లాబీ రిపోర్టర్లు ఉన్నారు. ఏదో వ్రాస్తూంటారు, ఒక్కొక్కప్పుడు కొంచెం అధికంగా వ్రాస్తూంటారు. క్రిందటి తడవ స్పీకరును గురించి అమర్యాదగా వ్రాశారు. అది చూచాను. పోనీ అని ఊరుకొన్నాను. మళ్లీ వ్రాశారు. ఇవాళ రెండు ఉన్నవి. I must tell the Deccan Chronicle, particularly the Lobby Correspondent, whoever it is...... "The Democratic Party — it has attained full-fledged status by reaching the required 10% membership, which entitles......" డెమోక్రటిక్ పార్టీవారిని గురించి కొంచెంతప్పు ఉన్నది. అది ఫరవాలేదు. అది మనకు సంబంధించి లేదు. ఇంకొకటి వ్రాశారు. ఇక్కడ కొంత మంది సభ్యులు లాబీలలో కంప్లైంట్ చేస్తూంటారు. — స్పీకరును గురించి కూడ. మాట్లాడుకోవచ్చును. గాని పబ్లిక్‌లోకి, పత్రికలలోకి రాకూడదు. ఏమైనాఉంటే వారు నా చేంబర్‌లోకి వచ్చి నాతో చెప్పవచ్చును, కాని లాబీలలో కూర్చొని అనుకుంటే, అదిఅంతా పత్రికలలో ఎక్కడం చాల తప్పు.

The paper will be responsible. I warn the paper that such things — discontent expressed against the Speaker by members in the lobbies which they have a right..... నా వద్దకు వచ్చి, చెప్పవచ్చును. అంతే తప్ప అటువంటివి పత్రికలలో వ్రాస్తే తీవ్రమైన చర్య తీసుకోవలసివస్తుంది.

I will have to take a severe action against the paper like expelling the Correspondent for sometime and also

bringing them to the Privileges Committee. ఇక్కడ ఏమని వ్రాశారంటే.—

"But there have been times when his rulings have led to a feeling that he yields to the Ministerial Benches or to certain influential individuals".

మంత్రులకు పక్షపాతంగా ఉన్నారని, లేక కొంచెం బలంగా ఉండి నోరు కలవారి పక్షము ఉన్నారని వ్రాశారు. మామూలుగా మెంబర్సు మమ్మలను మాట్లాడనివ్వ లేదేమని, వారిని మాట్లాడనివ్వారేమని అనుకుంటే అనుకుంటారు. తప్పేమీ లేదు. నాతో చెప్పవచ్చును. అంతే తప్ప. ఇది పేపర్సులోకి వెళ్ళే విషయంకాదు.

To this particular sentence, I take strong objection and warn the Deccan Chronicle paper not to allow such things to be published in their paper. That sentence is:

"There have been times that his rulings have led to a feeling that he leans towards the Ministrial Benches or certain influential individuals"

*Sri D. Kondayya Chowdari (Kandukur)*: You were pleased to say that a Member has a right to criticise the Speaker's Rulings. When a member has exercised his right, is it not the right of the correspondent to report what was said by the Member.

మిస్టర్ స్పీకర్ : లాబీలలో ప్రైవేటుగా ఏదో అనుకుంటారు. మనము చాలా సంగతులు మాట్లాడుతాము. ఫలాని ఆఫీసరు లంచం పుచ్చుకున్నాడని అంటాము. అది పబ్లిక్‌లో పోయేటప్పటికి చాలా సీరియస్ విషయం అవుతుంది. ఫలానివాడు యిల్లా చేశాడని తిట్టనుకూడా తిడతాం. లంచం పుచ్చుకుంటున్నాడని అనుకుంటాం. కాని పేపర్సులో వేసేటప్పుడు పూర్తిబాధ్యతతో వేయాలి. అదిగాక స్పీకర్‌మీద పత్రికలలో రిఫ్లెక్షన్స్ ఉండకూడదు. మెంబర్సు నాతో వచ్చి చెప్ప వచ్చును. ఇక్కడ మాట్లాడనివ్వను గాని, చేంబర్‌లోకి వచ్చి నన్ను తొందరచేసినా ఒప్పుకుంటాను, 'ఏమండీ యిట్లా చేస్తున్నారు' అని - అనడానికి మీకు హక్కు ఉన్నది.

Swatantram is in our House, — our home. అందువల్ల అట్లా వ్రాయడం తప్పు.

## *Walk-out by the opposition Members in sympathy with the N G.Os.*

శ్రీ రావి నారాయణరెడ్డి (భువనగిరి) · యన్. జి ఓలు యీ నాడు ఒక యాక్షన్ తీసుకొంటున్నారు. దానిని గురించి నేను క్లుప్తంగా మనవిచేస్తాను.

*Mr. Speaker*: I am not going to allow anybody to speak even for a minute.

శ్రీ రావి నారాయణరెడ్డి : ప్రభుత్వముయొక్క వైఖరికి అసమ్మతిగా, యన్ జి.ఓ లకు సానుభూతిగా వాకవుట్ చేస్తున్నాము.

(All the members of the Communist Party staged a walkout)

డాక్టర్ యం. చెన్నారెడ్డి (వికారాబాదు—జనరల్) : ఈ విషయంలో ప్రభుత్వం అవలంభించిన వైఖరి సరిఅయినది కాదని మనవిచేస్తూ, యన్.జి.ఓలకు సానుభూతి తెలుపుతూ మేముకూడ వాకవుట్ చేస్తున్నాము.

(All the members of the Democratic Party walked out of the House)

శ్రీపి. నరసింగరావు(హుజూరాబాదు-జనరల్): యన్ జి.ఓ ల ఎడల ప్రభుత్వం పూర్తినిర్లక్ష్యంవహిస్తున్నది. వారికిఇంటద్వ్వా ఇవ్వటానికికూడప్రభుత్వం సిద్ధముగాలేదు అందుకు అసమ్మతి సూచకంగా, యన్. జి. ఓ లకు సానుభూతిగా మేము కూడ బయటకు వెడుతున్నాము.

(All the members of the Socialist Party staged a walk-out)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : అధ్యక్షా! మేముకూడ యన్. జి. ఓ లకు సానుభూతిగా, ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకముగా వాకవుట్ చేస్తున్నాము

(All Members belonging to the Independent Group staged a walkout)

మిస్టర్ స్పీకర్ : మళ్లీ వస్తారా ? లేదా ?

శ్రీ యస్.కె.వి. కృష్ణావతారం (కొత్తగూడెం-జనరల్) : మళ్ళి వస్తారా, లేదా, అని మీరు గౌ॥ సభ్యులను అడగటం సరైనదికాదు.........

*Mr. Speaker*: I have to censure you if you throw reflections or if you protest against the ruling of the Speaker. I have a right to ask. Please sit down.

*Sri S.V.K. Krishnavataram* : I am sorry Sir, it is not a ruling but . ...

*Mr. Speaker* : I am not going to allow you to speak. Will you please sit down ?

*S.V.K. Krishnavataram* : It is not proper to throttle down a protest on a point of order from a member of the House. I am submitting that with all respect... ...

*Mr. Speaker:* If you say it is a protest, I have to censure you.

*Sri S.V.K. Krishnavataram :* We shall see that. May I invite the Speaker's attention......

*Mr.Speaker* : If you say you are going to see, I shall have to see about it now itself.

శ్రీ యస్.వి.కె. కృష్ణావతారం: యన్. జి, ఒ లకు సానుభూతి తెలుపుతూ, ప్రజాపార్టీ తరపున మేముకూడ వాకవుట్ చేస్తున్నాము.

(The members of the Praja Party then staged a walk out)

## GENERAL DISCUSSION ON THE BUDGET FOR 1959-60

శ్రీమతి వై. సీతాకుమారి (భాన్సువాడ): అధ్యక్షా, 1959–60 వ సంవత్సరముకొరకు మన ఆర్థిక మంత్రిగారు కొత్తపన్నులు వేయకుండా, లోటు చూపించకుండా, బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు వారిని నేను అభినందిస్తున్నాను. వారు వివిధ శాఖలకు ఎంతో డబ్బు కేటాయించి, మన రాష్ట్రములో విరివిగా అభివృద్ధి కార్యక్రమములు అమలు జరుపుతున్నందుకు నేను సంతోషిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్. విజిటర్స్ గేలరీలలో ఎవరూ మాట్లాడ కూడదు. మాట్లాడితే అందరిని వెళ్ళగొడతాము. మాట్లాడకుండా కూర్చోండి.

శ్రీమతి వై. సీతాకుమారి: ఇదివరకు ప్రభుత్వము తయారు చేసిన బడ్జెట్స్‌లో నగరముల అభివృద్ధికి ఎక్కువ డబ్బు కేటాయించటం గ్రామాల అభివృద్ధికి తక్కువ డబ్బు కేటాయించటం జరిగింది కాని, ఈ సంవత్సరం గ్రామాల అభివృద్ధికొరకు ఎక్కువ డబ్బు కేటాయించారు. ప్రాజెక్టులకు, ఇరిగేషన్ వర్క్సుకు సహకార సంఘాలకు, వ్యవసాయదారులకు ఋణములు ఇచ్చుటకు ఎక్కువ డబ్బు కేటాయించుట చాల సంతోషము. ఈ విధముగా డబ్బు గ్రామాలకు వినియోగపడే టట్లుగా ఉండటము సంతోషకరమైన విషయము. ఈ సంవత్సరము ప్రతిపాదించిన బడ్జెటులో సగము డబ్బు గ్రామాలకు వినియోగపడుతుందని అనుకొంటున్నాను.

మా తెలంగాణాలో అనేక గ్రామాలలో నీటి సౌకర్యాలు, దీపాల సౌకర్యాలు లేవు. నీటిసౌకర్యాలు, లంతి-లపాలా సౌకర్యాలులేనటువంటి గ్రామాలు తెలంగాణాలో ఎన్నోఉన్నవి. వాటినిగురించి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధవహించాలి, వాటిని ముందుకు తీసుకుపోతారని అనుకొంటున్నాను. ఈ సంవత్సరం కొన్ని ప్రాజెక్టులకు కొంత డబ్బు కేటాయించారు ఈ సంవత్సరం నాగార్జునసాగరం, రాజోలిబండ, పోచంపాడు ప్రాజెక్టులకు డబ్బు కేటాయించడం జరిగింది. నిజామాబాదుజిల్లాలో దేవనూర్ ప్రాజెక్టు ఉన్నది. దానిని గురించి బడ్జెటులో ప్రస్తావించబడలేదు. దానిని గురించి ఒక కమిటీ వేశారు ఆ ప్రాజెక్టు అక్కడి ప్రజలకు చాలా ఉపయోగంగా ఉంటుందని గుర్తించారు. ఆ ప్రాజెక్టు చాలా అవసరమైనదని నిర్ణయించారు. పెండిన ప చనర్ల పరిశీలనలో దానికి డబ్బు కేటాయించడం జరిగింది. కాని, ఆ ప్రాజెక్టుకొరకు యీ బడ్జెటులో ఎందుకు డబ్బు కేటాయించబడలేదో తెలియదు. దానిని గురించి మంత్రిగారు చెప్పాలని కోరుతూఉన్నాను. ప్లానింగ్, సోషల్ వెల్ఫేర్ ద్వారా చాలా మంచిపనులు జరుగుతున్నందుకు చాలా సంతోషము. దిక్కులేనటువంటి స్త్రీలకొరకు వుమెన్ వెల్ఫేర్ ద్వారా, సోషల్ వెల్ఫేర్ ద్వారా మంచి పనులు చేస్తున్నారు. ఈ సంవత్సరము స్త్రీలకొరకు నాలుగు అనాధ శరణాలయాలు స్థాపింపబడటం చాలా సంతోషము. ఎక్కువమంది అనాధస్త్రీలు అందులో చేరుటకు అవకాశాలు కల్పించబడునని అనుకొంటున్నాను. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుటకు బస్సురూట్స్‌ను నేషనలైజ్ చేయటం, పాఠ్యగ్రంథాలను నేషనలైజ్ చేయటంలాంటి ముఖ్యమైన (రిస్కుతోకూడిన) కార్యక్రమాలను చేపట్టినందుకు యీ ప్రభుత్వంవారిని అభినందిస్తున్నాను. అదేవిధంగా పరిశ్రమలను, వ్యాపారమును, వ్యవసాయమును జాతీయంచేసి మన రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకువచ్చి, మనరాష్ట్రంయొక్క ఆదాయాన్ని ఎక్కువ చేయటానికి ప్రయత్నం చేయవలసిఉన్నది. తెలంగాణా ప్రాంతంలో ఖాళీగా ఉన్న భూములను సాగులోనికి తీసుకురావటానికి ప్రయత్నంచేయాలి. తెలంగాణాలో సాగుబడిలోకి రానటువంటి భూములు చాలా ఉన్నవి. తెలంగాణా ప్రాంతంలో అడవిప్రాంతం చాలా ఎక్కువగా ఉన్నది. నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలలో విపరీతమైన అడవులు ఉండటంవల్ల, క్రూరమృగాల బాధలు అక్కడి ప్రజలకు కలుగుతున్నాయి, కనుక గ్రామాలకు దగ్గరగా ఉన్న అడవులను నరికించి, ఆ భూములలో సమిష్టి వ్యవసాయ క్షేత్రంక్రింద, సహకార వ్యవసాయ క్షేత్రంక్రింద జాతీయపద్ధతిలో వ్యవసాయం జరిపిస్తే బాగాఉంటుంది. దానివల్ల ప్రభుత్వానికికూడ ఆదాయం వస్తుందని నేను సూచన చేస్తున్నాను.

ఇతరదేశాలలో వ్యాపారం పరిశ్రమలు ప్రభుత్వమే నడిపిస్తూ ఉంటుందని యితరదేశాలకు వెళ్ళివచ్చిన మిత్రులు చెపుతూ ఉంటారు. అదేవిధంగా యిక్కడ కూడా వీలైనంతవరకు పెద్దపెద్ద ఫ్యాక్టరీలను జాతీయం చేయవలసి ఉంటుంది.

ప్రజలకు అవసరమైనటువంటి నాటకశాలలు, భోజనశాలలనుకూడ ప్రభుత్వమే [illegible] జాతీయంచేస్తే తప్పులేదని నేను సూచిస్తున్నాను. Experiment కోసం నగరంలో ఉండే పెద్దపెద్ద నాటకశాలలను ప్రభుత్వం తీసుకొని జాతీయంచేసి మంచి పద్ధతిలో ప్రజలకు వినోదాలు కల్పించి రాబడిని ఎక్కువ చేసుకోవచ్చు.

మనకు బంగారు గనులు, మాంగనీసు గనులు ఉన్నట్లు చెపుతున్నారు. వాటి విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకుని త్వరగా అవి పైకి వచ్చేందుకు ప్రయత్నం చేసినట్లయితే ఆదాయము ఎక్కువ అవుతుంది నిరుద్యోగంకూడ తగ్గుతుంది. 2, 3 రోజులనుంచి సభ్యులు మన దేశంలో నిరుద్యోగము, దరిద్రము, ఆకలి మొదలైన వాటిగురించి చాల చెపుతున్నారు. ధాన్యపు ధరలు ఎక్కువయిన విషయంకూడ ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చారు. ధాన్యం ధరలు తగ్గించినట్లయితే రైతులు దెబ్బ తింటారనే విషయం చాలమంది సభ్యులు మరచిపోతున్నారు. ధరలు ఎక్కిపోతున్నందుకు విచారపడే దానికంటె మన రాష్ట్రానికి ఆదాయం వచ్చేటటువంటి మార్గాలు ఏమి ఉన్నాయో, ఆదాయం ఎట్లా ఎక్కువ చేసుకోగలుగుతామో, ఏవిధంగా ప్రజల నిరుద్యోగ బాధను తొలగించాలో వీటినిగురించి ఎక్కువగా ఆలోచనచేస్తే బాగా ఉంటుందని చెపుతూ, ఇప్పుడు ప్రవేశపెట్టిన budget ను నేను బలపరుస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇవ్వాళ ఒక్కొక్కరికి ఆరు నిముషాలు చొప్పున యిస్తాను.

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు (నరసీపట్నం—జనరల్) : అధ్యక్షా ! మన ఆర్థికమంత్రిగారు ప్రతిపాదించిన budget ను నేను ఆనందంతో హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ప్రస్తుతం రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే పెద్ద అలజడి కలుగజేసిన Opposition Party వారిని నేను ఒక చిన్న విషయం అడగదలచుకున్నాను. Opposition leader తో Pay Committee ని వేసిన ప్రభుత్వం ఎక్కడైన ఉన్నదా అని అడుగుతున్నాను. ‘Opposition leader కూడ dissent లేకుండా approve చేసిన ఆ కమిటీ రిపోర్టు యొక్క గౌరవాన్నైనా నిలపకుండా Opposition Party వారు walkout చేశారు. ప్రభుత్వ పార్టీకన్న మేము ఎక్కువ చేస్తాం. మేము చాల నీతిగా ప్రవర్తిస్తాం అని చెపుతూ, క్రమశిక్షణ ప్రకారం వారి leader గారి అభిప్రాయం ప్రకారం ఎంతవరకు అనుసరించారో వారే యివ్వాళ నిదర్శనం చూపించారని తమతో మనవిచేయడానికి సాహసిస్తున్నాను.

చాలమంది పెద్ద మనుష్యులు N. E. S. Scheme ల గురించి C. D. Scheme ల గురించి అనేకవిధాల విమర్శిస్తున్నారు. అలా విమర్శించిన

పెద్దమనుష్యులే వున్నా మాకు N. E. S. Block ఎందుకు యివ్వలేదని Government ను ఒత్తిడి చేయడం ధర్మమేనా అని అడుగుతున్నాను Block అంటే నల్లగా కనిపిస్తుందని అర్థంకాదు. N.E.S. Block is a block. మా తాలూకాలో 4 బ్లాకులు ఉన్నాయి. పెందుర్తి బ్లాకును గురించి oppositionలో ఉన్న గోపాలకృష్ణయ్యగారు, last time అంత అద్భుతంగా పనిచేస్తున్నటువంటి officer ను ఎక్కడా చూడలేదని పొగిడారు. అందుకు నేను సంతోషిస్తున్నాను మా ఉరిట్ల బ్లాకు విషయంలో ఎవరు వచ్చి చూసినవారు లేరు. ఆ బ్లాకు లో పనులు చాల చురుగ్గా జరుగుతున్నాయని చెప్పుకోడానికి నేను గర్వపడుతున్నాను. నాబ్లాకులో 55 గ్రామాలు ఉన్నాయి. 55 గ్రామాలలో రోడ్లు పూర్తి చేయించాను. ప్రతి గ్రామంలోను యిద్దరు టీచర్లతో elementary school ను open చేయించాము ప్రతి ఊళ్ళో నూతులు త్రవ్వించాము. ఎక్కడయిన hospital కట్టాలంటే 10 వేల రూపాయలు గవర్నమెంటు యిస్తే, 10 వేల రూపాయలు contribution సంపాదించి కట్టిస్తున్నారు. మా బ్లాకులో 10 వేల రూపాయలు గవర్నమెంటు యిస్తే 15 వేల రూపాయల contribution తో building కట్టించాము. ప్రజల దగ్గరకు వెళ్ళి పని చేయించడానికి ప్రయత్నం చేయాలి గాని, అమాయకులైన ప్రజలు వినే వాళ్ళు ఉన్నారుగదా అని ఇక్కడకువచ్చి అసెంబ్లీలో దుష్ప్రచారం చేస్తుంటే యివ్వాళ కాకపోతేరేపైన ప్రభుత్వం సంపాదిద్దామనే దురభిప్రాయం ఉన్నదేమో ననుకోడానికి నేను సూచించడంలేదు. మనరాష్ట్రపు పల్లెటూళ్ళలో చర్మకర్మాగారాలు ప్రారంభించి జోళ్లు కుట్టే స్థితిలోకి మన దేశం వచ్చింది. అందుకు నిదర్శనంగా — అసహ్యం అనుకుంటారేమో, సబబు కాదేమోనని ముందే మనవి చేస్తున్నాను... (కాలి జోడు పైకి ఎత్తి చూపించెను) ఈ జోడును చూడండి. ఈ చర్మం నా బ్లాకులో తయారైంది. నా బ్లాకులో యీ జోడు కుట్టారు. దీనిఖరీదు 10 ॥ రూపాయలు. మేము పల్లెటూళ్లను యీ స్థితిలోకి తెచ్చాము. అదే విధంగా అన్ని బ్లాకులలో కూడ ప్రయత్నం చేయాలి గాని యిక్కడికి వచ్చి యిటువంటి విమర్శలు చేయడం సబబు కాదని మనవి చేస్తున్నాను. అదే విధంగా విస్తరాకుల పరిశ్రమ. మా ఊళ్ళల్లో లేదు కాని, Harijan Villages లో విస్తరాకుల పరిశ్రమ ......

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : On a point of order, Sir, అసెంబ్లీలో చెప్పులు పైకెత్తి చూపించవచ్చునా ?

మిస్టర్ స్పీకర్ : చెప్పులు మైలవి కావు. They are also articles of use. చాల ఉపయోగకరమైనటువంటివి. కళ్ళజోడు ఎట్లాంటిదో చెప్పులుకూడ అట్లాంటివే. చెప్పు ఎత్తి ఎవరికి చూపించకూడదు.

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు : ఈ వస్తువు తయారైందని చెబుతున్నాను గాని వేరే దురభిప్రాయంతో మనవి చేయలేదు. మా జిల్లాలోని

M.L.As చాలామంది "ఒరిస్సాలో కలిసిపోతే బాగా ఉంటుందని" మనవి చేశారు. ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములుగారు తపస్సుచేసి అసువులు కోల్పోయారు అనేకమంది వీరులు, యువకులు ప్రాణాలు అర్పించారు ఎన్నో బాధలుపడి విశాలాంధ్రను సంపాదించాము. అటువంటప్పుడు యిప్పుడు ఒరిస్సాలో కలిసిపోతే బాగా ఉంటుందని చెప్పడం చాలా శోచనీయం అని మనవి చేస్తున్నాను. ఇలాంటి M.L.As తయారైతే ఒరిస్సాలోనే కాదు Bay of Bengal లో కలిపివేయడానికి కూడ సంకోచించరు.

*Sri D. Kondayya Chowdari* : On a Point of Order Sir, we have been hearing for long from the hon. Member from Vizagapatam a series of reflections upon the conduct of the Members here. Is it in order ?

*Mr. Speaker* . It is in order.

*The Chief Minister (Sri N. Sanjeeva Reddy)* : I am glad Mr. Kondayya Chowdary has taken upon his shoulders the effective representation of the opposition.

మిస్టర్ స్పీకర్ . Reflections ఒప్పుకుంటాము. అది అభ్యంతరం లేదు. చేసేది reflection. మీరు అంతా మంచి వాక్యం. వాళ్ళు పనికిరాని వాళ్లు ఇదేగా చెప్పుకొనేది. అందరికీ హక్కు ఉన్నది.

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు: నా brain divert చేయడానికి నా time waste చేయడానికి చేస్తున్నారని తమరు ఆలోచించాలి. 1955 వ సంవత్సరంలో మనం ఐక్య కాంగ్రెసు క్రింద elect అయాము. ఎలెక్షన్సు అయిన వెంటనే మేము unconditional గా కాంగ్రెసులో చేరిపోయాం. అని ప్రతి పెద్ద మనిషి statements యిచ్చారు. 1956 లో మనం హైదరాబాదుకు తరలి వచ్చాము ఐక్య కాంగ్రెసు తీసివేశామని. ...

మిస్టర్ స్పీకర్ : Next point కు వెళ్ళండి.

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు : ఒక ఛాలెంజీకి జవాబు చెప్పి విరమిస్తాను. రెండు సంవత్సరాల వరకు కాంగ్రెసులో వున్నామని అంగీకరించిన వారు యీరోజు కాంగ్రెసు పార్టీని వదలి యింకొక పార్టీలోకి వెళ్లినప్పుడు ప్రజలు తమను అనుసరించారనే భావిస్తున్నారా? వారు ముందు రాజీనామానిచ్చి తిరిగి పోటీ చేసి గెలిస్తే మేమెంతో సంతోషిస్తాం.

మిస్టర్ స్పీకర్ : తమకు హక్కు వుందిగాని......

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : పార్టీ విషయాలు అసెంబ్లీలో చర్చించడం అనవసరమనుకుంటాను. ఈ చాలెంజీల వలన ఎవరికి లాభంవస్తుంది. బడ్జెటు గురించి

చర్చించడానికి మనమిక్కడ సమావేశమైనాము. బడ్జెటు గురించి, administration గురించి ఏవైనా విషయాలు చెబితే బాగుంటుంది

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు : అధ్యక్షా, నేను ఇతర విషయాలు ఏమి చెప్పుటలేదు. తమరు యిదివరకు చెప్పినప్రకారం general గా మాట్లాడాను.

మిస్టర్ స్పీకర్ : గౌరవ సభ్యులు నేను తెలిపే విషయం గ్రహించండి. ఒక సభ్యుడు యీ సభలో చేసిన వుపన్యాసమును పురస్కరించుకొని మీరు జవాబు యిస్తే బాగుంటుంది. కాని పేపర్లోనో, బయట మీటింగులలో తెలిపే వాటికి యిక్కడ మీరు జవాబు చెప్పడం అనవసరం, చెప్పారు. దానిని నేను Un-parliamentary అనను. కాని relevancy లేదు కనుక తమరు next point తీసుకొని వుపన్యసిస్తే బాగుంటుంది.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) : On a point of clarification, Sir. బడ్జెటుపై జనరల్ డిబేటులో సభలోనున్న పక్షాల యొక్క రాజకీయాలు చర్చించడములో తప్పు వుందా? లేదా? అని వారు అడుగుతున్నారు. తమరు దానిని clarify చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : సామాన్యంగా సభలో సభ్యులు చైనానుంచి పెరూ వరకు అన్ని విషయాలు మాట్లాడుతుంటారు. చర్చకు సంబంధించని point ఏదైనా వుంటే దానిని delicate గా mention చేసి వదిలిపెడితే బాగుంటుంది. ప్రస్తుతం రాజుగారు చెప్పేదానిలో relevancy లేదు కనుక వారు next point కు వెళ్లవలసిందిగా చెబుతున్నాను.

శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు : అధ్యక్షా, పంచాయతీ సమితులకు సంబంధించి ఒక ముఖ్య విషయం మనవిచేస్తాను. మా ప్రాంతములో సమితిని ఏర్పాటుచేసిన తరువాత ఒక extra supervisor కావలయునని మేము ప్రార్థించాము. మా సమితి resolution pass చేసి పంపించినది. ఇంతవరకు యివ్వడం జరగలేదు. ఈ సమితులు చక్కని అభివృద్ధిని సాధించేందుకు అవకాశముంది experiment గానైనా మేము కోరిన సహాయాన్ని యిచ్చి అభివృద్ధికి తోడ్పడతారని ఆశిస్తున్నాను.

Irrigationకు సంబంధించి శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు చాలా వెనుకబడి వున్నవి. P.W.D. వారితో ఎటువంటి పనులు చేయించుకొనడానికి అవకాశం లేకుండాఉంది. ప్రభుత్వానికి తెలియజేస్తే వేరేసర్కిలు యిప్పించారు. ధవళేశ్వరంసర్కిలు చాలా పెద్దది కనుక మాకు పనులుజరగవని విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు వేరేసర్కిలు యిచ్చి అభివృద్ధికి చక్కని అవకాశాన్ని కల్పించారు. ఇకనుండి ఇరిగేషన్‌కు

సంబంధించిన పనులు చాలా చురుకుగా జరగగలవని ఆశిస్తూ నాకీ అవకాశాన్ని కలుగజేసినందుకు కృతజ్ఞత తెలియజేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న. అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు గురించి ఎక్కువగా చర్చించడానికి యిందులో విశేషాలేమీ లేవని మనవిజేస్తున్నాను

1958 వ సంవత్సరము ఆఖరు నాటికి మన రాష్ట్రపు ఋణం 150 కోట్ల 36 లక్షల రూపాయలు. 1959 మార్చిఆఖరుకు 169 కోట్ల 57 లక్షలు. 1960 మార్చి ఆఖరుకు 185 కోట్ల 85 లక్షల రూపాయలకు పెరుగుతుంది. ఈ ఋణాన్ని నివారించుకోవడానికి ఒక నిర్ణీతమైన సూచనగాని, ప్రతిపాదనగాని మన బడ్జెటులో కనిపించుటలేదు. పైగా యీ ఋణంయొక్క వడ్డీక్రింద యీ సంవత్సరం, వచ్చేసంవత్సరం 6 కోట్ల 6 లక్షల రూపాయలు చెల్లించవలసి వుంటుందని కూడా ఆర్థిక మంత్రిగారు పేర్కొన్నారు. దీన్నిబట్టి చూస్తే చివరకు మన రాష్ట్రపు ఆర్థిక పరిస్థితి ఎటువంటి దివాలా పరిస్థితికి, అగమ్యగోచరమైన పరిస్థితికి దారితీస్తుందో తెలియకుండా వుంది.

1961 ఏప్రిల్ నుండి తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రారంభం కాబోతున్నది. ఇప్పటి మన బడ్జెటు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక నాలుగవ సంవత్సరంలో ప్రతిపాదించబడింది కనీసం తృతీయ పంచవర్ష ప్రణాళిక స్థూలస్వరూపం ఏ విధంగా వుంటుందని సూచీప్రాయంగానైనా బడ్జెటులో పేర్కొనబడలేదు. ఆ విషయం బడ్జెటులో పేర్కొనబడుతుందని ఆశించడములో తప్పులేదు.

బడ్జెటులో కొత్త పన్నులగుర్కించి స్పష్టంచేయకుండా మధ్యంగా విడిచిపెట్టడం ప్రభుత్వ స్థాయిలో శాసనసభ పై వు దృష్టి సారించివున్న ఆంధ్ర ప్రజానీకంపట్ల సరియైన ధర్మాన్ని నిర్వర్తించలేదని గట్టిగా చెప్పవలసి వుంటుంది. మంత్రిగారు అనంతరామన్ కమిటీ రిపోర్టులో బడ్జెటు రహస్యాన్ని యిమిడ్చారేమో నని చెప్పక తప్పదు. రాబోయే కాలానికి డబ్బు సర్దుబాటు చేసుకొనడానికి అవకాశ ముందని చెబుతూ, దానికి ఎటువంటి విధానం అవలంబించబడుతుందో స్పష్టపరచ లేదు. ఈ విధముగా మధ్యపెట్టడం సభా సంప్రదాయానికి, ఆర్థికమంత్రి గౌరవానికి తగినదికాదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం డబ్బును సర్దుబాటు చేసుకొనడానికి ఎటువంట పన్నులను విధించవున్నదో ఏ విధానాన్ని అవలంబించనున్నదో తెలుపడం సహజమని మనవి చేస్తున్నాను.

Prohibition కు సంబంధించి ఒక విషయం మనవి చేయదలచుకొన్నాను. చాలామంది గౌరవసభ్యులు ధర్మాలగురించి, నైతిక సిద్ధాంతాల గురించి చెప్పారు. దీనిని వారు యీ నాడు కొత్తగా చెప్పవలసిన అవసరంలేదు. నాగరిక ప్రపంచం పుట్టినప్పటినుండి త్రాగుబోతుతనం నీచమైనదిగానే పరిగణించబడుతూ వచ్చింది.

ఈనాడు దానిని గురించి కొత్తగా ఉపన్యాసాలు చేయవలసిన అవసరంలేదు. అయితే దాని నిర్మూలనకు చేసిన ప్రయత్నాలు ఎంతవరకు జయప్రదమైనవనే విషయం ఆలోచించాలి. దీని అమలులో ఎన్ని కష్టాలు, నష్టాలు వచ్చినప్పటికి, నైతికంగా మనం ఎంత బాగుపడ్డాము ? ప్రభుత్వ యంత్రాంగములో సమాజములో మనమెంత అభ్యున్నతిని సాధించాము ? అనే దృష్టితో పరిశీలించవలయునని మనవిచేస్తున్నాను

Prohibition వలన పోలీసు డిపార్టుమెంటు, రెవెన్యూ డిపార్టుమెంటు, కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు వున్నతమైన నైతిక స్థాయిని పొందాయనే విషయంలో ఎవరికీ, ఎటువంటి సందేహాలు లేవని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో నేడున్న సమాజపు పరిస్థితినికూడ గమనించవలసి వుంది. ప్రతి గ్రామంలో యిది కుటీర పరిశ్రమగా అభివృద్ధిచెంది అనారోగ్య పదార్థాలతో కృత్రిమ సారాయిని తయారుచేసి, సమాజాన్ని సర్వవిధాలా ఆరోగ్యరీత్యా నన్నగిల్ల చేయుచున్నవి. గ్రామాలలోని అధికారులు, బాధ్యతగల పెద్దమనుషులు యీ కృత్రిమ సారాయి వ్యాపారాన్ని, చూచి, చూడకుండా తటస్థంగా వుండుటవలన అభివృద్ధి నిరోధకపర్వ ఎక్కువగుచున్నది. ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. ఇదేవిధంగా యికముందుకూడ సాగితే సమాజం నైతికంగా దెబ్బతింటుంది. మరోప్రక్క ఆరోగ్యరీత్యా అభివృద్ధి నన్నగిల్లిపోతుంది. అయితే దీనిని చక్కపెట్టుటలో సభ్యులు తోడ్పాటు నివ్వవలయునని అనవచ్చు. అనేకమంది విజాయితీగా వీటి గురించి ఫిర్యాదు చేసినా చర్యలేమీ తీసుకొనబడలేదు. ఇందుకు నేను అనేక నిదర్శనములు చూపగలను. రిపోర్టు నిచ్చినవారు శారీరకంగా అనేక బాధలు పడుతున్నారు. కొంతమంది దెబ్బలుతిని ప్రాణాపాయ పరిస్థితిలోకి వచ్చిన ఘటనలు అనేకమున్నాయి.

ఇది ఒక విషమ పరిస్థితి. ప్రభుత్వానిది తప్పు అని నేను అనడంలేదు. అక్రమాలు, అవినీతి పెరుగుతున్నాయని తెలిసివుండికూడ చూచి చూడనట్లు తటస్థంగా ఊరుకోవడం, ఆ పరిస్థితిని చక్కబరచడానికి, విధానాన్ని సవరించుకోడానికి ప్రయత్నించకపోవడం, ఏ నైతిక సూత్రానికి, ధర్మానికి సంబంధించినదో నాకు అర్థంకావడంలేదు. ఇంతకుముందు రాజాగారు చెప్పిన విషయమై కొంత చెప్పవలసి యున్నది. పక్క కాంగ్రెసు పేరుతోవచ్చిన సందర్భంలో ఎన్నికల ప్రణాళికలోని మొట్టమొదటి విషయాన్ని ప్రభుత్వం జ్ఞాపకం ఉంచుకొన్నదో, మరచిపోయినదో తెలియదు. ఇది చాల శోచనీయమైన విషయం. Prohibition వల్ల నిరుద్యోగులైన గీత పనివారందరికీ పునఃవృత్తులు కల్పిస్తామని, అట్లా కల్పించలేనప్పుడు వారి వృత్తిని వారికి సంక్రమింప చేస్తామని, ఆ పరిశ్రమను co-operative పద్ధతిలో రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి చేస్తామని స్పష్టమైన పదవచనాలతో పక్క కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో వున్నది. సూత్రప్రాయంగా

చేసిన యీ వాగ్దానాలను నెరవేర్చలేదనుటలో ఏమీ సందేహంలేదు. ఇది అక్రమమైన విషయం. ప్రభుత్వం యిప్పుడైనా దీనినిగురించి ఆలోచించాలి. నీరా సొసైటీలు ఏర్పాటు చేస్తున్నాము కదాయని వారు చెప్పవచ్చు. కాని, ఆ ఏర్పాటు కాంగ్రెసు ముఠా రాజకీయాలకు దారితీయలేదని ఎవరైనా గుండెమీద చేయివేసుకొని చెప్పగలరాయని అడుగుతున్నాను. నీరా సొసైటీలు పెట్టించమని అనేకమంది సభ్యులు మంత్రిగారిని అడిగినారు. ప్రభుత్వం తమ ముఠాలకు, ప్రేమాభిమానాలకు, విశ్వాసాలకు, అంతరంగికమైన సాంప్రదాయాలకు సంబంధంలేని మెంబరులున్న తాలూకాలలో నీరా సొసైటీలు పెట్టకుండా ఆడుతున్న కపటనాటకం రాజకీయ కుతంత్రం కాదా? ముఠాతత్వం కాదా: మోసంకాదా? ఈనాడు శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం దొరగారి నియోజకవర్గం అయిన టెక్కలి విషయం చూడండి అక్కడ సొసైటీ కావాలని వారు ప్రభుత్వానికి రెండు ఉత్తరములు వ్రాశారు. నేను కూడ ఎన్నో reminders ఇచ్చాను. ఈనాడు టెక్కలి పట్టణంలో సుమారు 200 కుటుంబాలకు పైగా 'అన్నమో రామచంద్రా', 'అలోలక్ష్మణా' అని ఏడుస్తూంటే శాసనసభలో ప్రకటించిన విధంగా అక్కడ సొసైటీ పెట్టడంలో కృత్రిమమైన రాజకీయ ఆలోచనలు, పక్షపాత ధోరణి వహించడం సవ్యమైనదేనా అని నేను అడుగుతున్నాను. ఒక ప్రక్కన prohibition అని చెబుతూ నీరా, జాగరీ ఉత్పత్తి చేయవచ్చునని బహిరంగంగా చెబుతున్నారు. గజానన నాయక్‌గారు గాని, ఇండియా గవర్నమెంటుగాని, కాటేజ్ ఇండస్ట్రీస్‌వారు గాని తయారుచేసిన లెక్కల ప్రకారం నీరా తీసి, బెల్లం తయారుచేసి అమ్మినా ఆ పనివానికి రోజుకు రు. 1-4-0 లు కంటె ఎక్కువ దొరకదని స్పష్టంగా తెలుస్తున్నది. ఈనాడు యీ కాంగ్రెసు సాంప్రదాయాలు ఏ సత్యాహింస ధర్మాలను అనుసరించినవో తెలియదు గాని licence fees, tree tax అదనంగా వేస్తున్నారు. Legal గా right ఉన్నదికదాయని శాసనసభలో చర్చించకుండానే ఒక్కొక్క గీతవానికి చెట్టుకు రు. 3-4-0 లు అదనంగా పన్ను వేయడం ఏ నైతిక ధర్మాన్ని అనుసరించి చేశారు? అసలు prohibition అనేది ఒక శాసనంద్వారా వచ్చింది. దానికి సంబంధించిన శిస్తుదస్తులన్నీకూడ శాసనబద్ధం చేయబడ్డాయి. తిరిగి వాటిని శాసనసభకు తీసుకురాకుండానే, చర్చలు లేకుండానే డొంకతిరుగుడుగా దొడ్డిదారి పద్ధతిలో executive order ద్వారా అదనంగా చెట్టుకు రు. లు 3-4-0 వేయడం ఎంత ఘోరమైన అన్యాయమో, దుర్విధానమో గమనించాలని కోరుతున్నాను. ఒక్కొక్క గీత పనివానికి 10 licences ఇస్తున్నారు. అంటే 10 చెట్లకు కలిపి 32-8-0 ఇవ్వవలసి ఉంటుంది. అది మూడు మాసాలకు ఒకసారి చెల్లించాలి. ఈతచెట్లు అయితే సంవత్సరానికి మూడుసార్లు ఒక సంవత్సరంలో 4 చెట్లను గీయడానికి ఏలు ఉంటుంది. రోజుకు రు. 1-4-0 లు అయినా గడించుకోలేని గీతవాడు సంవత్సరానికి 40 చెట్లకు 120 రూపాయలకుపైగా ఎట్లా చెల్లించ గలుగుతాడు? రోజుకు 1-4-0

కంటె ఎక్కువ రాదని ఒక ప్రక్కన లెక్కలు నిరూపణ చేస్తుంటే 120 రూపాయలకుపైగా పన్నుల భారాన్ని వారి నెత్తిమీద రుద్దడం దుర్మార్గం కాదని ఎవరైనా చెప్పగలరా? ఇది సరైన ధోరణికాదు. వారికి తమాషాగా కనపడవచ్చు, మాకు మెజారిటీ ఉంది, మాకేమీ లెక్క; యీ డెమాక్రసీలో మాకు స్థూలంగా మెజారిటీ ఉన్నది, ఎవరు ఏమి అనుకున్నా మాకు లక్ష్యంలేదు-అనుకుంటే ఇది ఎంతకాలం సాగుతుందో వెనుకటి చరిత్ర జ్ఞాపకం పెట్టుకుంటే మంచిదని నేను వినయంగా మనవిచేస్తున్నాను. (కరతాళ ధ్వనులు). ఇది లక్షలకొలది జనంయొక్క బదుకు మంటకు సంబంధించిన సమస్య. వారిమీద అవసరంగా ఆ విధానాన్ని సవరించుకోవలసిన అవసరం ఉన్నదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఇక social welfare గురించి ఒక చక్కని విధానాన్ని మంత్రిగారు ఆచరణలో పెడుతున్నందుకు సంతోషంగానే ఉన్నది. పేదవారు ఎవరైనాసరే అందరికీ రక్షణ ఇస్తాము అని ఒక పెద్ద ఆధ్యాత్మిక సిద్ధాంతాన్ని శాసనసభలో ప్రకటించి అందుకోసం 3 లక్షల రూపాయలు ఎకాఎకీని కేటాయించిన మన ప్రభుత్వానికి 3 లక్షల విలువగల అభినందనలు చెప్పక తప్పదు. ఇందులో ఏమీ సందేహంలేదు ఈ విషయంలో మిగతా వెనుకబడిన తరగతుల వారినిగురించి, హరిజనులను గురించి ప్రభుత్వం తీసుకొంటున్న శ్రద్ధ ఏమిటి? సోషల్ వెల్ఫేర్ మంత్రిగారు నేను చెప్పే విషయాలను చిరునవ్వుతో పరిశీలిస్తున్నారు; వారికి అభినందనములు. నేను యీ సందర్భంలో యీ allotment కు సంబంధించి కొన్ని లెక్కలు చెబుతాను. Scheduled castes కు 1957-58 లో 92,000 రూపాయలు ఖర్చుచేశారు 1958-59 లో 109,000 రూపాయలు ఖర్చుచేశారు. 1959-60 లో 99,000 ఖర్చు పెడతామని సెలవిస్తున్నారు. ఇది ఎంతకు దిగజారుతుందో తెలియదు. ఇవి Scheduled castes కు ఇచ్చిన scholarships గురించి ప్రభుత్వం యిచ్చిన లెక్కలు.

Construction and repairs of buildings అనేదానికింద 1958-59 లో 62,000 రూపాయలు ఖర్చుఅయినవని చెప్పగా 1959-60 లో 'nil' అని చూపిస్తున్నారు. Repairs గురించి ఏమీ శ్రద్ధతీసుకోవడంలేదు.

Maintenance of hostels విషయంలో 1958-59 లో 4,25,000 రూపాయలు ఖర్చవుతుందని స్పష్టపరుస్తున్నారు. కాని 1959-60 కి 2,50,000 ఖర్చు చేయగలమని హామీ ఇస్తున్నారు. ఇది ఎంతవరకు ఆచరణలోకి వస్తుందో తెలియదు. ఇది దిగజారుడు పద్ధతిఅని మనవిచేస్తున్నాను.

ఇక other grants గురించి 1957-58 లో 43,000 చిల్లర వున్నది. 1958-59 లో ఏమీలేదు. 1959-60 కి కూడా ఏమీలేదు.

Construction and repairs of wells and burial grounds క్రింద Scheduled Castes వారి అభివృద్ధి గురించి ప్రభుత్వం ఎంతశ్రద్ధ వహిస్తున్నదో యీ లెక్కలు చూస్తే తెలుస్తుంది. 1958-59 లో 7,18,000 రూపాయలు 1959-60 లో పంచవర్ష ప్రణాళికను చాలా ముందుకు తీసుకుపోయాము కాబట్టి allotment తగ్గిపోయింది. 3,68,000 రూపాయలు మాత్రమే ఇచ్చారు.

Grants towards the cost of acquisition of house sites for Adi-Dravidas అనే పద్దుక్రింద 1958-59 లో 9,60,000 రూపాయలు ఖర్చు చేస్తామంటున్నారు. 1959-60 నాటికి 70 మందికి ఇళ్ళు పూర్తి అయాయని ప్రభుత్వం ఆలోచనకాబోలు 9 లక్షలనుంచి 6,80,000 కు దిగజారనిచ్చారు.

మిస్టర్ స్పీకర్ : మీరు ఇక 2, 3 నిమిషాలలో పూర్తిచేయాలి.

శ్రీ జి. లచ్చన్న . Social welfare లో మనం చాలా అభివృద్ధిలోనికి పోతున్నాము. కాబట్టి దానిని గురించి చాలాలెక్కలు చెప్పవలసి యున్నది.

విముక్తి జాతులను గురించి కేంద్రప్రభుత్వం ఏదో ఇస్తున్నాదనే దృష్టితో మన ప్రభుత్వం 'nil allotment' చూపించింది. హరిజనుల పరిస్థితులు విముక్త జాతుల పరిస్థితులు యీ విధంగా ఉన్నాయి. ఇక వెనుకబడిన తరగతుల వారిని గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. వెనుకబడిన తరగతుల విద్యార్థుల సెలక్షనులోనే అన్యాయం జరుగుతున్నది. గత రెండు మూడు సంవత్సరాలలో Justice Subba Rao గారు ఉండినప్పుడు Students selections విషయమై 6 writ cases హైకోర్టులో దాఖలు చేయబడినాయి. Reserved Seats యొక్క selection, general seats కు సెలక్షను అయిపోయిన తరువాత జరగడం న్యాయం అని ఆవిధంగా జరగకుండా ఉన్నందువల్ల Reserved seats కు సెలక్షను ముందుగా చేసినందువల్ల general seats కు compete చేయుటానికి సమర్థత కలిగిన వెనుకబడ్డిన తరగతుల వారుగాని, హరిజనులుగాని general seats లో ప్రాతినిధ్యంపొందే అవకాశం లేకుండా పోతున్నది. ఇది అన్యాయం అని తీర్పు వచ్చింది. క్రిందటి సంవత్సరంకూడా రెండు కేసులు దాఖలు అయినాయి. మొదటి ఆరు కేసులలో general seats కు సెలక్టు అయిన అభ్యర్థులకంటె ఎక్కువ marks వచ్చినవారు reserved seats కు చెందిన అభ్యర్థులయినంత మాత్రాన సెలక్షను లేకుండా నిరాకరించబడినట్లు ఉన్నది. 1957-58 గురించి 1958-59 గురించి general seats కు పోటీచేయడానికి సామర్థ్యం లేని వెనుక బడిన తరగతుల వారికి, హరిజనులకూ రిజర్వు స్థానాలు ఏర్పాటు చేయబడినాయి కాని, general seats కు పోటీ చేయకూడదని చెప్పడం తప్పు. అసలు యీ reservation యొక్క principle అదికాదు. ఇది అన్యాయం అని జస్టిస్

సుబ్బారావుగారు స్పష్టంగా తీర్పు ఇచ్చి ఆ ఆరుగురు విద్యార్థులకు కూడ మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలలో seats ఇచ్చే ఏర్పాటు చేశారు. అయితే హైకోర్టు జడ్జిమెంటు వున్నాకూడా మన ప్రభుత్వము తన విధానాన్ని మార్చుకొనకుండా పాతపద్ధతినే అవలంబించినందువల్ల మరల రెండు రిట్ కేసులు హైకోర్టులో గతఏడాది file చేయటమైంది. Chief Justice సుబ్బారావుగారు వెళ్ళిపోయిన తర్వాత హైకోర్టువారు "ఇది ప్రభుత్వంయొక్క ఇష్టము, ఇందులో constitutional point లేదు. తమ ఇష్టమువచ్చినట్లుగా ముందుది వెనుకకు వెనుకది ముందుకు నడిపించుకొనే అధికారము ప్రభుత్వానికి వున్నది కాబట్టి ఇది రిట్ క్రిందరాద"ని తిరిగి అదే హైకోర్టు, వ్యక్తులుమారిన తర్వాత ఇచ్చిన Judgment అది. మీరుఆత్మపరిశోధనచేసుకొని నిజంగాహరిజనులకు,వెనుకబడినజాతులకుప్రత్యేక స్థానాల సౌకర్యము కలుగజేస్తున్నామంటే ఏ విధంగా చేస్తున్నారు? ఇది advanced communities కు reservation చేసుకొనే విధానము తప్ప మరేమి కాదు. ఇది సహించరానిది. ఈ విధానము దేశంలో భవిష్యత్తులో అలజడికి ఆందోళనకే కాకుండా అనేక రకములైన పరిణామాలకు దారి తీస్తుంది. దీనిని సవరించుకొనడము చాల అవసరము. ఇక ముందైనా వచ్చే ఏడాదికి 100కి 25 స్థానాలు Backward Classes కు 100కి 16 స్థానాలు హరిజనులకు ఇమిడ్చి మిగిలిన 60% స్థానాలు advanced Communities Private Property గా చేసుకొనే తప్పుడు పద్ధతిని సవరించుకొనవలసిన అవసరమున్నదని నేను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. దీనివలన దేశంలో చాల అలజడి వున్నది.

నేను చెప్పవలసిన విషయాలు చాలవున్నవి. ముఖ్యంగా నేను మనవి చేసేదేమిటంటే శ్రీకాకుళం, విశాఖపట్టణము జిల్లాలు బడ్జెట్‌లో వున్నవా లేవా అని పిస్తుంది. అసలు యీ జిల్లాలు ప్రభుత్వ దృష్టిలో లేనట్లే స్పష్టమౌతుంది. ఇది నేనొక్కడనే చెప్పే మాట కాదు. కావాలంటే రహస్యంగా ముఖ్యమంత్రిగారు వారి పక్షంలోవున్న శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాల M .L. As తో సంప్రదించవచ్చునండి. ఇదేదో మేము శాసనసభలో పోటీగా చెప్పే మాట కాదు. వంశధార సుమారు వంద సంవత్సరాల క్రితము పెట్టిన ప్రతిపాదన. ఇదివరలో రాజకీయ పురాతత్వాలపల్లి సింగిడివద్ద మొదలుపెట్టి గొట్టపరకు దిగజారి ఇపుడు గుణుపురం గుడారంపైకి పరుగెత్తి పోయింది. ఇది ఎప్పటికి దిగివస్తుందో అని ప్రజలలో అనుమానము వుంది. ఇక మేము చేయలేమని చెప్పడము మంచిది. చేస్తాము చేస్తామని ఇదిగో పునాదిరాయి వేస్తామని మంత్రులు బహిరంగముగా శ్రీకాకుళం మునిసిపాలిటీ ఇచ్చిన address కు సమాధానంగా ప్రకటించిన పుట్టాలు లేకపోతేను ఇంతవరకుకూడా రూపురేఖలు లేకుండా పోయినది. ఇది చాల శోచనీయము.

ఇక తరువు విచారణ పనులున్నవి. రోడ్ల విషయంలో కరువు విచారణ పనుల క్రింద కొన్ని కోట్ల రూపాయలు కేంద్రప్రభుత్వ గ్రాంటులతో 1942 లో వేసిన రోడ్లు

యీ నాడు మనుష్యులు కూడా నడువడానికి వీలులేని పరిస్థితికి వచ్చినవి. వీటిని బాగు చేయడానికని ప్రతిఏటకూడా డబ్బు allotment చూపించి repairs చేయకుండా ఆ డబ్బును మరొకచోట ఖర్చు పెట్టేపద్ధతి చాల అన్యాయమైనది. ఉత్తరాంధ్రకు చెందిన శ్రీకాకుళం, విశాఖపట్టణము జిల్లాల గురించి ఇదివరకు డెప్యూటీ ముఖ్యమంత్రిగాను యీ రోజు ముఖ్యమంత్రిగాను వున్నవారు విశాఖపట్టణమునకు ఒకకోటి రూపాయలు, శ్రీకాకుళంకు ఒకకోటి రూపాయలు కేటాయించి వున్నామని, మమ్ము లను ఏదో భూలోకస్వర్గానికి తీసుకవెళ్లుతామని ప్రకటనలు చేసినా యీ రోజువరకు వాటికి మరమ్మతులు లేకుండా వున్నవి. అక్కడ మాత్రం అదనపు నీటితీరువవల్ల ప్రజలకు చాల అన్యాయము జరుగుచున్నది. దీనిని పునఃపరిశీలన చేసి సవరించుకో వలసిందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటూ వున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇకనుంచి అందరికి కూడా 6 నిమిషాలు ఇవ్వబడు తుంది. చాలమంది మాట్లాడవలసిన వారున్నారు.

శ్రీ యమ్. మాచిరాజు (గూడెం) : అధ్యక్షా, బడ్జెటును నేను సంతృప్తి కరముగా అంగీకరిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఏజెన్సీ area లోని నీటివనరుల గట్టులకుగాను సిమెంటు ప్రభుత్వము సప్లై చేసినయడల అక్కడున్న రైతులు బాగా cultivation చేసుకోడానికి వీలౌతుంది. యీ విషయములో చాలా అసంతృప్తి వున్నది. ఇప్పటికి 5 సంవత్సరాలైనా కూడా ప్రభుత్వమేమీ చేయక ఊరుకోవడము చాల విచారకరమైన విషయము. యీ నీటివనరుల గట్టులకు గాను ప్రభుత్వము వెంటనే సిమెంటు సప్లై చేయించి loans కూడా ఇవ్వవలసిం దని మనవిచేస్తున్నాను. ఇక విద్యావిషయములో Agency area లో schools కు repairs లేకుండా పడిపోవుచున్నవి. ఇంతవరకుకూడా వాటికి repairs లేవు. ఇక ఉపాధ్యాయులకు జీతము విషయంలో మీ posts sanction కాలేదని చెప్పి 18 నెలలు 14 నెలలవరకుకూడా జీతాలు ఇవ్వలేకుండా వున్నారు. అటుల జీతాలు ఆపుచేయకుండా వారికి ఏ month జీతము ఆ month యిచ్చేట్లు చూడమని కోరు చున్నాను. ఇకపోతే రోడ్లవిషయము చాల అధ్వానముగా వున్నది. యీ area లో సుమారు 4, 5 వందల గ్రామాలకుగాను ఒక ముఖ్యమైన రోడ్డు వున్నది. దానిని ఇంతవరకు పాడేరువరకు వేయించారు. పాలేరునుంచి గంగారాజు మడుగు, లోతు గడ్డవరకు దీనిని కలపమని ఒక ప్రపోజలు ఉన్నది. అది ఇంతవరకు sanction కాలేదు. ఇదుగో చేస్తాము అదుగో చేస్తామంటూ కాలయాపన చేస్తున్నారు. కాబట్టి అక్కడి ప్రజలు పండించే దినుసులను market కు తీసుకుపోవడానికి lorry [illegible] పెట్టించడానికిగాను త్వరగా ఆ రోడ్డును వేయించే ఏర్పాటు చేయవల [illegible] నేను కోరుచున్నాను. తర్వాత మాచ్‌ఖండ్ area లో Hydro-elec-

tric service పెట్టిన తర్వాత అక్కడున్న రైతులకు చాల కష్టము కలిగింది. ఆ స్కీముకింద వాండ్ల భూములనన్నిటిని తీసుకొని వారికొక colonisation scheme పెట్టించారు. అది సుమారు రెండువందల కుటుంబాలకు వాసయోగ్యముగా వున్నది. వారికి గవర్నమెంటువారు ఇండ్లుకూడా కట్టించారు. కాని ఆ dam ను ఇదిగో కట్టిస్తాము అదుగో కట్టిస్తామని కాలాతీతము చేస్తున్నారు. ఆ dam కు 8 లక్షల రూపాయలు sanction చేసివున్నారు. కాని ఇంకా 3 లక్షల చిల్లర ఖర్చుపెట్టితేకాని అది పూర్తికాదని అక్కడ investigate చేయడానికి వచ్చిన వారు చూచివెళ్ళి పోవుచున్నారు. అక్కడి రైతులు నిస్పృహ చెందుచున్నారు. అందుచేత ఆ dam ను వెంటనే తీసుకొని దానికి క్రిందవున్న రెండువేల ఎకరాల భూమిని సాగులోనికి తీసుకొచ్చి ఆ రెండు వందల కుటుంబాలకు సహాయము చేయ మని కోరుతున్నాను. యీ రెండు వందల కుటుంబాలవారు ఒరియాలు. వారికి తెలుగు కూడా అర్థముకాదు. ఇకపోతే ఆ Agency area లో నాలుగు colonistation schemes వున్నవి. చింతపల్లిలో ఒక scheme వుంది. అన్నవరంలో ఒకటి వున్నది. మంపారేవల్లలో ఒక scheme వున్నది. వాటికన్ని విధాల సహాయము చేస్తామని గవర్నమెంటువారు చెప్పారు. కాని ఇప్పటికీ ఒక్క colonistation scheme కూడా పూర్తికాలేదు. వెంటనే యీ మూడింటివికూడా పూర్తిచేయాలని నేను కోరుచున్నాను. అక్కడవున్న రైతులు పోడువ్యవసాయంమీదనే జీవించే రైతులు.' వారు ఏడు అన్నము 6 మాసములు తర్వాత సామ, చోళ్లవంటి మెట్ట పంటలమీద మిగిలిన 6 నెలలు ఆధారపడి వుంటారు. అక్కడ అడవిని నాశనము చేయకూడదని అది నాశనమైతే వర్షాలు కురవక, డామ్‌లోనికి నీరు రాదని రైతులకు పెద్ద అలజడిగా వుంది ఈ పోడు cultivation stop చేసినపుడు పల్లపు భూము లలో వరకట్టించి stop చేయడానికి పూనుకోవాలి గాని ఏ చిన్నపోడు 'చేసినప్పటికి 30 రూ॥ల మంచి 100 రూ॥ల వరకు విధిస్తున్నారు. ఎన్నిసారులు forest officer తో చెప్పినప్పటికి మామూలుగానే కేసులు పెట్టుతున్నారు ఈ అలజడి తగ్గించడానికిగాను నీటివసరులు కలుగచేసి, వరకట్టించిన ఈ పోడు cultivation సాగుతుంది.

ఇక schools అభివృద్ధి గురించి, రోడ్ల మరమ్మతులగురించి ప్రభుత్వము తగిన శ్రద్ధ తీసుకొంటుందని ఆశిస్తున్నాను.

శ్రీ పేట బాపయ్య (తిరువూరు) : అధ్యక్షా, సామాన్యముగా ప్రతి సంవ త్సరము శాసనసభలో బడ్జెటు ప్రవేశపెడతారనగానే ఏమేమి క్రొత్తపన్నులు వచ్చి పడుతవో అనే భయము ఈ సంవత్సరము ఏమి క్రొత్త schemes అమలు జరుపు తారో అనే అభిలాషకూడ కలుగుతూవుంటాయి. ఈ సంవత్సరము క్రొత్త పన్నులకు ఆస్కారమే లేకుండా చేయడమేకాకుండ చాలకాలమునుండి ఆశిస్తున్న రసాయనిక

ఎరువుల ఫ్యాక్టరీ విషయములో ఆశ చేకూర్చారు మంత్రిగారు. చాల సంతోషగాము వుంది. చాల సంతృప్తి కలుగజేసినందులకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఇప్పుడు దేశముయొక్క అభ్యుదయము ప్రణాళికాబద్ధముగా జరుగుతూ వుంది కేంద్రము రచించిన ప్రణాళికలను అనుసరించి మన రాష్ట్రము తమ వంతును వెనుకబడకుండా పూర్తిచేయుచున్నది సమాజవికాస కేంద్రాలలో జరిగేపని మన రాష్ట్రములో యితర రాష్ట్రాలకంటె ప్రశంసనీయముగా వుందిఅని 'కేంద్రనాయకులు కూడ ప్రశంసించుచున్నారు. అధికార వికేంద్రీకరణ విషయమై శ్రీ మెహతా 'కమిటీ సిఫార్సులను అమలు జరుపడములో మన రాష్ట్రము అన్ని రాష్ట్రములకన్న ముందుగా నడుస్తున్నది, మన రాష్ట్రములో ప్రతి జిల్లాలోను Ad hoc పంచాయితీలను బ్లాకు సమితులను ఏర్పాటుచేసే పని గత సంవత్సరమే ప్రారంభించారు, జిల్లా పరిషత్తులు, బ్లాకు సమితుల బిల్లు తయారుఅయినది. త్వరలో చట్టము కానున్నది. ఈ చట్టము గ్రామసీమల అభివృద్ధికి చాల తోడ్పడుతుందిఅని ప్రజలు ఆశిస్తున్నారు. ఆహార ధాన్యాలు ఎక్కువ పండించవలసినదిగా నాయకులు పదేపదే చెప్పుతున్నారు కాని పంటలు పండించడానికి కావలసిన సౌకర్యములు మాత్రము ప్రభుత్వము కలుగచేయలేకున్నదని చెప్పుటకు విచారపడుతున్నాను. ఎరువుల సప్లయి చాల లోపభూయిష్టముగా వుంది. ఈ రసాయనిక ఎరువులు కేంద్రమునుంచి మన రాష్ట్రానికి సరియైన కోటా రావడములేదు. వచ్చే కోటా అయినా రైతులు భరించలేని ధరలతో వస్తున్నది. అమ్మోనియా సల్ఫేటు, యూరియా మొదలగునవి కోఆపరేటివ్ సొసైటీలద్వారా అమ్మకము చేయబడుచున్నవి. టన్ను ఒకటికి 350 రూ॥లు ప్రభుత్వం నిర్ణయించిన ధర అయితే రైతుల ఇళ్ళవద్దకు చేరునప్పటికి 380 రూ॥లు అవుతుంది, ఇక రైతులకు కావలసిన ఎరువులు mixtures కావాలి. ఎంతో ఎక్కువ ఖరీదులో అమ్ముతున్నారు. ప్రభుత్వము ఈ mixtures తయారుచేసి రైతులకు యివ్వడము కోసము మిక్చరులు తయారుచేసే కంపెనీలకు 350 రూ॥లకే ఇస్తారు. ఈ mixtures తయారుచేసే కంపెనీలు societies ఇంకొక 100రూ॥లు పైగా వేసుకొని టన్ను 480 రూ॥లకు రైతులకు అమ్ముతున్నారు. ఈ mixtures తయారుచేయడములో chemical process గాని, Technical real గాని ఏమీ లేదు. వ్యవసాయ ఉద్యోగస్థులు రైతులకు ఏ యే భూమికి యే యే ఎరువులు ఏ శాతములో mixture కలపాలో చెప్పేస్తే వారు తమకు కావలసిన mixtures తయారుచేసుకొనడానికి వీలుగా వుంటుంది. దీని వలన ప్రయివేటు కంపెనీలకు ఎక్కువ లాభాలు యివ్వడానికి అవసరం లేకుండా పోతుంది. చైనీస్ పద్ధతి, జాపనీస్ పద్ధతి వ్యవసాయం అధికాహారోత్పత్తికి ఉపయోగపడుచున్నది. చైనాలో ఎకరానికి 360 టన్నుల ధాన్యము పండుతోందని ప్రచారములో వుంది. దానిలో ఎంత అతిశయోక్తి వుందో, మనకు తెలియదు. కాని మనకంటె కొన్నిరెట్లు

ఎక్కువ చైనాలో పండుతోందని చెప్పడానికి సందేహము లేదు. కేంద్ర ప్రభుత్వం మన దేశములోని అచ్చటకు delegation ను పంపి అక్కడ వ్యవసాయ పద్ధతులు తెలుసుకొనుచున్నది. అలాగే మన రాష్ట్ర ప్రభుత్వముకూడ రైతులను కొందరిని, వివిధ ప్రాంతాలలోని కొందరు ఉద్యోగస్థులను, కొందరు M.L.A. లను delegates గా అక్కడకు పంపించి అక్కడి వ్యవసాయపద్ధతులను తెలిసికొని వచ్చి యిక్కడ ప్రచారముచేయుటకు వీలుకలుగజేసినచో ఎక్కువ లాభదాయకంగా వుంటుందని నా ఉద్దేశము. దీనికిగాను ఒక 25 వేల రూ॥లు allot చేయుటకు మన ఆర్థికమంత్రిగారికి యేమంత కష్టసాధ్యము కాదని చెప్పుతున్నాను. ప్రభుత్వం స్వాధీనంచేసుకొన్న జమీందారీలలో ఇప్పుడు settlement జరుగుతోంది. వానిలో చాలా భాగం private చెరువులు ఉన్నాయి. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో మాత్రమే private చెరువులు ఉన్నాయి గాని, తక్కిన చోట్ల యున్నట్లు ఆధారాలులేవని సెటిల్‌మెంటువారు చెప్పుతున్నారు కృష్ణాజిల్లా తిరువూరు తాలూకాలో కూడా చాలా private చెరువులున్నవి. కృష్ణాజిల్లాలో private చెరువులు ఉన్నట్లు records లో లేదుగనుక, ఇక్కడి చెరువులను గురించి settlement చేయవలసిన పనిలేదని settlement officer గారు చెబుతున్నారు. Private చెరువులను మాత్రం settlement లో చేర్చటానికి తమకు orders లేవని అంటున్నారు. ఇది చాలా విచారించవలసిన విషయం. ఈ విధంగా చేస్తే కృష్ణా జిల్లాలో private చెరువులను అనుభవిస్తున్నవారికి చాలా నష్టం వస్తుంది. దీని విషయం ఆలోచించవలసిందని కోరుతున్నాను.

దీనికి సంబంధించే మరియొక విషయంలో సిన్న రెవిన్యూ మంత్రిగారిని ఒక ప్రశ్న అడిగాను. వారు దానికి ఇచ్చిన సమాధానం సమగ్రంగా లేదు. జమీందార్లు ముఠాదార్లు తమకు పట్టాలు ఇవ్వవలసిందిగా దరఖాస్తులు పెట్టుకుంటే Settlement officer పట్టాలు ఇవ్వడానికి తిరస్కరించారు. వారు Tribunal కు appeal చేశారు. దాని పర్యవసానం తేలడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. కాబట్టి అప్పటివరకు అనుభవించవచ్చుననే ఉద్దేశ్యంతో వారికి హక్కు ఉన్నా లేకపోయినా, appeal చేయడం జరుగుతోంది. Settlement Officer నిరాకరించిన తరువాత, Tribunal కు appeal చేస్తే దాని పర్యవసానం తేలేలోపల ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటుందా? లేక Tribunal లో కూడా వారికి వ్యతిరేకంగా జరిగితే ఈ మధ్యకాలంలో వారు అనుభవించిన దానికి ప్రతిఫలం ప్రభుత్వం వసూలుచేస్తుందా అనే విషయం సరిగా clarify చేయాలని కోరుతున్నాను.

Prohibition ను రద్దుచేయాలని చాలామంది చెబుతున్నారు. దాని [illegible] శ్రీ వెంకటరామిరెడ్డిగారు ఇచ్చితమైన సమాధానం ఇచ్చినందుకు [illegible]

సంతోషం. Prohibition ను ఖచ్చితంగా అమలుజరిపే విషయంలో వారు తగిన శ్రద్ధ తీసుకోవడంలేదేమోనని అనుమానంగా ఉంది. దానికి ముఖ్యంగా ఒక సంఘ నీరా సొసైటీలను ఇచ్చినట్లు ప్రకటనకూడా జరిగింది. నీరా సొసైటీలంటే కల్లు అమ్మడమే అనే విషయంలో అనుమానం లేదు. ఆంధ్రప్రదేశ్‌లోని ఆంధ్ర ప్రాంతంలో మద్య నిషేధము అమలులో ఉన్నది, తెలంగాణాలో అది లేదు. ఈ రెండుప్రాంతాలు వేరువేరుగా నున్నప్పుడు ఆంధ్ర తెలంగాణా సరిహద్దులలో కొంత దూరంవరకు కల్లుదుకాణాలు ఉండరాదనే నిషేధపు rules ఉండేవి. కాని ఇప్పుడు రెండుప్రాంతాలు ఒకే ప్రభుత్వంక్రింద ఉండుటచే ఈ rules సరిగా అమలుజరగక అనేక చిక్కులు ఉద్భవిస్తున్నాయి. ఇప్పుడు ఈ రెండుప్రాంతాల మధ్య సరిహద్దులనేది లేనందువల్ల ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధం దెబ్బతిన్నటుంది. కాబట్టి ఇదివరకున్న rules సక్రమంగా అమలుజరిగేటట్లు చూస్తూ ఆంధ్రలో మద్యనిషేధం జయప్రదంగా కొనసాగేటట్లు చేయవలసిందని కోరుతున్నాను.

శ్రీ ఉప్పల మల్సూర్ (సూర్యాపేట-రిజర్వుడు):- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ ప్రజలకు రు. 71 కోట్లు ఖర్చుచేయబడుతోందని మన ఆర్థికమంత్రిగారు తమ ఉపన్యాసంలో చెప్పారు. దానిపై మూడురోజులనుంచి చర్చ జరుగుతోంది. రు. 71 కోట్లును వివిధపద్దులక్రింద కేటాయించారు, వాటన్నిటిగురించి కాకుండా, హరిజనులకు, వెనుకబడిన కులాలకొరకు కేటాయించబడిన ఒక కోటి మూడులక్షల రూపాయల పద్దుమీదమాత్రం నేను మాట్లాడదలచాను. ఆసొమ్ము వారికి ఎంతవరకు అందుతోందనే విషయాన్ని వివరించడానికి నేను ప్రయత్నంచేస్తాను.

పైనచెప్పిన మొత్తంలో హరిజనులకు నాలుగులక్షల డెబ్బదివేల, తొమ్మిది వందల రూపాయలను కేటాయించారు. గత సంవత్సరం రు. 10,27,800/- అయితే ఈఏడు రు. 4,70,900/- లు మాత్రమే కేటాయించారు. వివిధపద్దులక్రింద గత సంవత్సరం కేటాయించిన మొత్తాలకు, ఈ సంవత్సరం వాటికీగల తేడాలను తెలియ చేస్తాను. బావులకు గత సాలు రు. 2,26,000 అయితే ఈఏడు రు. 72,000 లు మాత్రం; ఇండ్లస్థలాలకు రు. 2,57,000 లు గతసాలులో అయితే ఈఏడు రు. 1,32,000 లు; విద్యావసరాలకు గత సంవత్సరం రు. 2,20,000 లు అయితే, ఈ సంవత్సరం రు. 66 వేలు మాత్రమే కేటాయించారు. వివిధపద్దులక్రింద ఈవిధంగా తేడాలు కనపడుతున్నాయి. గత సంవత్సరంకన్నా, ఈ సంవత్సరం వెనుకబడిన కులాలవారుకాని, హరిజనులుకాని బాగుపడ్డారు ఇక వారికి చేయవలసిన పని ఏమీలేదని తీర్మానించుకొని ఈవిధంగా చేశారా; యిండ్లస్థలాలకొరకు కేటాయించబడిన సొమ్ము గతంలో ఎంతవరకు ఉపయోగపడింది; ఎంతమందికి స్థలాలు

కేటాయించారు: అనే విషయాలను దానికి సంబంధించిన చర్చ వచ్చినపుడు కేసులతో సహా ఊరు పేర్లతోసహా చెబుతాను. వాటినిగురించి ఆలోచించే సమయం ప్రభుత్వానికి ఉంటే విచారణ చేయవచ్చు. వీటివల్ల హరిజనులకు సంక్షేమంకన్నా సంక్షోభమే ఎక్కువ కలుగుతోంది. ఈనాడు ఈ ప్రభుత్వం హరిజనులకొరకు చేస్తున్న పనుల వల్ల ఏమాత్రం సంక్షేమం కలిగి, వారి సమస్యలు పరిష్కారం కావు. గాంధీగారు చెప్పినట్లు భూసమస్య పరిష్కారమై, వారు చేస్తున్న కష్టంయొక్క ఫలితం ఇతరుల చేతుల్లోకి పోకుండా, వారికి వారి పిల్లలకు రెండుపూటలా కడుపునిండా తినడానికి అవకాశం కలిగించిననాడే వారి సమస్యలు పరిష్కారమౌతాయి. ఆలాకాకుండా బావులు, ఇండ్లస్థలాలకొరకు కేటాయించిన సొమ్మును; చెట్టుపేరు చెప్పుకొని కాయలు అమ్ముకొనే కొంతమందిమధ్యదళారీలకు హరిజనపెద్దమనుష్యులకు ఇచ్చినంతమాత్రాన వారి సమస్యలు పరిష్కారమై వారు బాగుపడరు. ప్రభుత్వంలోని ఏశాఖయూ హరిజనుల సంక్షేమంకోసం పనిచేయడంలేదని చెబుతున్నాను.

భూసంస్కరణలను చేసి, కొద్దో, గొప్పో హరిజనులకు భూమి లభించిననాడే వీరి సమస్యలు పరిష్కారమౌతాయి. ఈ భూసంస్కరణలనుగురించి ఆర్థిక మంత్రిగారు తమ ఉపన్యాసంలో ఒక్కమాటకూడా ఎందువల్లచెప్పలేదు?

అన్ని సమస్యలను ఒకసారే ఎట్లా పరిష్కరించడం అని, బడ్జెట్టు ఉపన్యాసంలో మంత్రిగారు అనవచ్చు. కాని భూసమస్యలగురించి ఒక్కమాటైన చెప్పవచ్చుకదా? ఈరోజున అన్నిటికంటె భూసమస్య చాల ముఖ్యమైనది. అది పరిష్కారం కావాలి. పెద్దపెద్ద భూస్వాముల దగ్గరఉన్న భూమిని తీసుకొని, భూమిలేనివారికి పంచిపెట్టాలి. ఈవిషయాన్ని బడ్జెట్టులో ప్రస్తావించనేలేదు. ఈరోజున వ్యవసాయానికి లాయకిఅయిన బంజరుభూములు ఉన్నవాటిని ప్రభుత్వం ఎందుకు పంచిపెట్టకూడదు? అవి పంచిపెట్టినట్లయితే పశువులకు మేత ఉండదని ప్రభుత్వంవారు చెబుతున్నారు. మనుష్యులు తిండిలేక చస్తోంటే చూస్తూ ఊరుకొంటున్నారుగాని పశువుల మేతకు ముందుగా అయత్తపడుతున్నారు. ఆ భూములను ఎందుకు పంచిపెట్టకూడదని అంటె 'కానూను (చట్టం) తెస్తున్నాం' అని రెవిన్యూమంత్రిగారు అంటారు. ఈవిధంగా ఉన్నప్పుడు ఆహారధాన్యాలను అధికంగా పండించడం ఎట్లాగ? ఇక హరిజనులకు ప్రభుత్వంచేసే సహాయంగురించి పెద్దగా చెబుతున్నారు. కాని హరిజనులకు యింతవరకు యిచ్చిన భూములకు పట్టాలు యివ్వలేదు సరికదా వారిని ఆ భూములనుండి తొలగించడం, బేదఖలు చేయడం జరుగుతున్నది. కాంగ్రెస్ నాయకులో, ఎవరో, తాలూకాలో ఉన్నవారు రిపోర్టుచేస్తే పైనుండి వెంటనే బేదఖలుచేయమని ఆర్డరు వస్తుంది. ఆవిధంగా చేసేస్తున్నారు. స్థానికంగా ఉన్న అధికారులు హరిజనులకు ఏమాత్రం ఉపయోగపడటంలేదు. జబర్దస్తీగా వారి పొలాలు, ప్రభుత్వం తీసుకొన్న సందర్భాలు అనేకం ఉన్నాయి. చిట్టచివరకు పంట

కూడ దక్కకుండాపోయిన ఉదాహరణలు ఉన్నాయి. మంత్రిగారు 1406 జీ. ఓ. ను పరిశీలించి దానిని అసెంబ్లీలో చర్చించి ఆమోదపుముద్ర పొందకముందే తాలూకాలలో తహశీల్దార్లు ఆ జీ.ఓ. ను అమలుపరచి హరిజనులను బేదఖలుచేయడం ప్రారంభించారు ఇదంతా హరిజనుల సంక్షేమంకోసం జరిగేదేనా అని అడుగుతున్నాను. వేల ఎకరాల భూములున్నా బంజరుభూములు చేస్తున్న భూస్వాముల జోలికి కూడ పోదలచుకోలేదు ఈ ప్రభుత్వం. సూర్యాపేట తాలూకాలో నెమరగొమ్ముల సీతా రామారావుదగ్గర వందల ఎకరాల భూమి ఉన్నది. అటువంటివారిని ఎందుకు లొంగించరు? అటువంటివారిని ఏమీ అనకుండా రెండుగుంటల భూమిఉన్న హరిజనుని అందులోనుంచి వెళ్ళగొట్టడానికి పెద్ద ప్రయత్నం చేయడం జరిగినది. వంద రూపాయలు ఖర్చుపెట్టుకొని బావి త్రవ్వుకొని, వ్యవసాయం చేసికొనే హరిజనుని, ఆ రెండుగుంటల భూమినుంచి గెంటివేయడం జరిగింది. ఏమైన ఆభూమినుంచి కదలనంటె సర్కిల్ ఇనస్పెక్టరు సహాయంతో గెంటించడం జరిగింది. ఈవిధంగా రెవిన్యూ డిపార్టుమెంటు హరిజన సంక్షేమంకోసం పాటుపడుతున్నారు; అలాగే సర్వే నెం. 87 కలిగిన భూమి మా సూర్యాపేట తాలూకాలో, నరసింహాపురం గ్రామంలో ఉన్నది. ఆ భూమిమీద 60 కుటుంబాలవారు 6 సంవత్సరములనుంచి సేద్యము చేస్తూఉన్నారు హరిజనులు, ముత్రాసివారు కలసి వున్నారు. రెవిన్యూ డిపార్టుమెంటు ఆ భూమిని ఆక్రమించుకోడానికి తహశీల్దారుతోవస్తే మేము రెవిన్యూ బోర్డునుండి stay order తీసుకుని రావలసి వచ్చింది. అయినప్పటికి ఆ హరిజనులకు పంటమాత్రమే దక్కింది. ఆ భూమిని ఒక ex-service man కు యిచ్చివేశారు. ఈవిధంగాఉన్నది హరిజన సంక్షేమము.

*Mr. Speaker*: Please sit down. మీ టైము అయిపోయింది.

శ్రీ యం. బాగారెడ్డి (జహీరాబాదు): అధ్యక్షా! ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్టును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచినాను. ఈ రెండు సంవత్సరాల బడ్జెట్టును చూచినట్లయితే మొదట అంకెలలో లోటుగా మాత్రమే చూపెడుతున్నాము కాని సంవత్సరం పూర్తి అయ్యే సరికి లోటు, మిగులుగా మారి పోతోంది. ఈ మార్పు కేటాయించిన డబ్బు ఖర్చు పెట్టలేనందువల్లనే జరుగుతున్నది. 1957-58లో 409 లక్షల రూపాయలు ఖర్చుపెట్టలేక పోయినారు. అలాగే 1958-59లో 457 లక్షల రూపాయలు ఖర్చు పెట్ట లేకపోయినారు. ప్రభుత్వ సిబ్బందికి, ఎంత కేటాయించారో అంత ఖర్చు అయిపోతున్నది. కాని, అభివృద్ధి పనులకు కేటాయించిన మొత్తాలలో, ప్రజల కోసం ఖర్చు అయ్యే మొత్తాలలో మాత్రం మిగిలి పోతున్నవి. అందులో తెలంగాణాలో ప్రత్యేకంగా, ఎక్కువ డబ్బు ఖర్చు కాకుండా ఉండి పోతున్నది. దీనికి ప్రతి స్టేజిలోను ఆలస్యం ప్రధాన కారణము.

డిఫెక్టివ్ రూల్సు ఉండడంవలన, పెద్ద ఎత్తున కేంద్రీకృత పరిపాలన జరుగుతుండడంవలన, లంచగొండితనం వలన ఈ ఆలస్యం జరుగుతున్నది. ఈ డిఫెక్టివ్ రూల్సును ఆర్థిక మంత్రిగారి శాఖలో చూచినట్లయితే తెలుస్తుంది. ఆర్థిక శాఖా సెక్రెటేరియట్, ఎ. జి. డిపార్టుమెంటు చూచినట్లయితే అక్కడ ఎంతెంత ఆలస్యాలు జరుగుతున్నవో బోధపడుతుంది. తెలంగాణాకు సంబంధించినంత వరకు కొన్ని ప్రత్యేక రూల్సు ఉన్నవి దాని ప్రకారం, ఏ లోను అయిన, గ్రాంటు అయినా ప్రభుత్వం ప్యాసు చేసి జి. ఓ. యిచ్చినప్పటికి, అకౌంటెంట్ జనరల్ ఆథరైజేషన్ యివ్వకపోతే నిష్ప్రయోజనం అయిపోతుంది. కొన్ని కొన్ని సంవత్సరాలలో ఈ ఆథరైజేషన్ యిచ్చుటకు 4, 5, 6 నెలలు కూడ తీసుకొంటున్నారు వారి ఆథరైజేషన్ రానందున అలాగే పడి ఉన్న కేసులు అనేకం ఉన్నాయి, ప్రభుత్వం, మార్కెటింగ్ సొసైటీలకు షేరు మొత్తాల క్రింద ప్రతి సొసైటీకి 10 వేల రూపాయలు శాంక్షన్ చేసినది. ప్రభుత్వ మంజూరి వచ్చి 5, 6 నెలలు అయినప్పటికి ఎ. జి. ఆథరైజేషన్ రానందున, లక్షల రూపాయలకు పైగా ప్రజలకు రాకుండపోయినవి. అలాగే construction of godowns విషయంలో కూడ ప్రభుత్వ శాంక్షన్ అయినప్పటికి ఎ. జి. ఆథరైజేషన్ లేక ఆగిపోయినది. ఏ జీ. ఆథరైజేషన్ పేరుతో కేటాయించిన మొత్తాలు ఖర్చు కాకుండా ఉండిపోతున్నవి. ఇంకొక ముఖ్యమైన విషయాన్ని ఈ సందర్భంలో మంత్రిగారి దృష్టికి తీసుకుని రాదలచాను. జిల్లా బోర్డులకు, పంచాయితీలకు, మ్యునిసిపాలిటీలకు ప్రభుత్వం గ్రాంటులు యిచ్చినది; కాని ఎ. జి. ఆథరైజేషన్ మార్చి 31వ తేదీ 5 గంటలకు వచ్చింది. ఈ తీరుగా వస్తే ఆడబ్బును ఖర్చు పెట్టడం ఎట్లాగ? గోడవుల్సు కనస్ట్రక్షన్‌కు ప్రభుత్వం డబ్బు ఇస్తున్నది. యీ డబ్బును ట్రెజరీవారు ఇవ్వవలెనంటే ఎ. జి. యొక్క ఆథరైజేషన్ ఉండాలి. ఎ. జి గారివద్ద నుంచి ఆథరైజేషన్ వచ్చేవరకు ప్రభుత్వం జారీచేసిన ఆర్డరులు execute కాకుండా ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఆంధ్ర ప్రాంతంలో ఇటువంటి ఆథరైజేషన్ పద్ధతి అమలులో లేనట్లున్నది. ఆ విధంగానే తెలంగాణా ప్రాంతంలోని ఖర్చులకు కూడా ఆథరైజేషన్ లేకుండా చేయవలసినదని కోరుతున్నాను. దీనిని గురించి మంత్రిగారికి వ్రాయడం జరిగింది. మంత్రిగారు ఫోన్‌లో ఏ. జీ. గారితో మాట్లాడి ఆథరైజేషన్ లేకుండా డబ్బు వెంటనే పార్టీలకు ముట్టేటట్లు చేయవలెనని కోరుతున్నాను.

ఫైనాన్సు డిపార్టుమెంటువారు కూడా కొంత ఆలస్యమునకు బాధ్యులు అవుతున్నారు. ఇందుకు ఒక ఉదాహరణ చెబుతాను. మేము కోటాలో గోర్రియల్ల్స్ అసోసియేషను రిజిస్టర్ చేసుకొని ఉంటిమి. ఆ సొసైటీకి ఇచ్చే నిమిత్తం కో-ఆపరేటివ్ శాఖకు వారి వద్ద డబ్బులేకుండాపోను. అయితే అగ్రికల్చరల్ డిపార్టుమెంటువారు తమ వద్ద సీడ్సు నిమిత్తం అదనంగా ఉన్నడబ్బు ఇవ్వడానికి అంగీకరించారు.

కో-ఆపరేటివ్ డిపార్టుమెంటువారు తీసుకోవడానికి అంగీకరించారు. కనుక దీనికి సెక్రెటేరియట్‌లలోని డిపార్టుమెంటువారు కూడా అంగీకరించి ఫైనాన్సు డిపార్టుమెంటువారికి పంపించారు. ఒక డిపార్టుమెంటుకు ఇచ్చిన డబ్బు ఇంకొక డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫర్ చేయరాదని వారు అభ్యంతరం తెలుపడంవల్ల డబ్బు మంజూరు కాలేదు. ఇటువంటి రూల్సు, రెగ్యులేషన్సువల్ల ఎన్నో కార్యక్రమాలు నిలిచి పోతున్నాయి. వాటిని సవరించుకోవాలని మనవి చేస్తున్నాను. ఒక డిపార్టుమెంటులో ఖర్చు కాని డబ్బు ఇంకొక డిపార్టుమెంటుకు బదిలీ చేసే అవకాశం ఉండడం మంచిది.

"హైలీ సెంట్రలైజేషన్ ఆఫ్ ఎడ్మినిస్ట్రేషన్" గురించి మనవి చేస్తాను. చిన్న విషయములకు కూడా సెక్రెటేరియట్ వరకు పోవలసివస్తున్నది. దీనివలన పనులు ఆలస్యమవుతున్నవి. తెలంగాణాలోను, రాయలసీమలోను ఇరిగేషన్ ప్రాజెక్టులు తొందరగా జరుగవలసియున్నది. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారికి ఐదువేల రూపాయలవరకే శాంక్షన్ చేసే అధికారమున్నది. సూపరింటెండింగ్ ఇంజనీర్‌గారు పదివేల రూపాయలవరకు మాత్రమే శాంక్షన్ చేయగలరు. అంతకు మించిన మొత్తములను చీఫ్ఇంజనీరుగారే శాంక్షన్ చేయవలసియున్నది. జిల్లాలలో ఉండే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు, సూపరింటెండింగ్ ఇంజనీర్లకు హెచ్చు మొత్తములను శాంక్షన్ చేసే అధికారం ఇస్తే పనులు తొందరగా జరగటానికి ఎక్కువ అవకాశముంటుంది. తెలంగాణాలో ఎన్నో చెరువులను వెంటవెంటనే అమలు చేయుటానికి వీలు చిక్కుతుంది.

తాలూకాలో తక్కావీ అప్పులు మంజూరు చేసే విషయంలో తహశీల్దారుగారు రు. 100 ల వరకు మాత్రమే యీయగలరు. అంతకు మించినట్లయితే కలెక్టరుగారి వద్దకు వెళ్ళవలసివుంటుంది. యీ రోజులలో కలెక్టరుగారికి ఎన్ని పనులు ఉంటున్నాయో మనకు తెలియనిదికాదు. అందువల్ల రెండువేలు, రెండువేల అయిదు వందల రూపాయలవరకు తక్కావీ అప్పులను మంజూరుచేసే అధికారం తహశీల్దార్లకు యీయవలెనని కోరుతున్నాము. తాలూకా లెవెల్‌లో ఇట్టి అధికారములను అచ్చటి ఉద్యోగస్థులకు ఇచ్చినట్లయితే పనులు చాలా తొందరగా జరగటానికి, రైతులకు హెచ్చు మేలు కలుగడానికి అవకాశముంటుందని మనవి చేస్తున్నాను.

ఇక ఆహార ధాన్యము విషయమున్నది. యీ ధరలు ఎక్కువగా ఉన్నాయని అందువల్ల రైతులకు వచ్చే ఆదాయంలో నూటికి 10 వంతుల వరకును భూమి శిస్తుగా వసూలు చేయవలెనని యీ మధ్యన శ్రీ మన్నారాయణగారు చెప్పినట్లు తెలుస్తున్నది. మొన్నటికి శ్రీ మహమ్మద్‌ఖాన్ కూడా యీ విధంగా చేయదలచినట్లు మనము చదువుతున్నాము. శ్రీమన్నారాయణగారు పెద్ద మనిషి. అయితే ఆయనకు వ్యవసాయాన్ని

గురించి ఎక్కువగా తెలియదనుకుంటాను. ఈనాడు ఆహార ధాన్యాలు ఎక్కువగా పండించవలెనని ప్రభుత్వం వారు పలుమార్లు చెబుతున్నారు. ఘామిశిస్తు 'ఎక్కువ చేసినట్లయితే రైతులు ఆహార ధాన్యాలను పండించరు. ఎక్కువ ఆదాయంవచ్చే క్యాష్ క్రాప్సును మాత్రమే పండిస్తారు. దానివల్ల దేశంలో ఆహారముకొరత ఎక్కువ కావడంవల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినడం జరుగుతుంది. ఆ కారణంచేత రైతులపై పన్ను భారం ఎక్కువ చేయవద్దని కోరుతున్నాను.'

శ్రీ జి. సూర్యనారాయణ (గజపతినగరం — రిజర్వుడు): అధ్యక్షా, యీ బడ్జెటు సామ్యవాద సిద్ధాంతాలకు సోషలిస్టు సమాజానికి అనుగుణంగా తయారు చేయబడినదని ఆశించాను కాని అటువంటి సిద్ధాంతములేవీ దీనిలో కనుపించుటలేదు. దీనిలో సామ్యవాద సిద్ధాంతాలు కాని ప్రజాస్వామిక పద్ధతులుకాని గోచరించడంలేదు.

విశాఖపట్టణం, శ్రీకాకుళం ,జిల్లాలు చాలా వెనుకబడి ఉన్నవి. యీ విషయం అనేకసార్లు మేము ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాము. మా జిల్లాలో చిన్న ప్రాజెక్టులను నిర్మించవలెనని ఎన్నో పర్యాయములు విన్నవించుకొన్నాము. అయిన ప్పటికి ప్రభుత్వము ఎటువంటి శ్రద్ధా తీసుకొనకపోవడం చాలా విచారకరం. మా జిల్లాలో చాలా భాగం జమీందారీ ప్రాంతం. జమిందారులు ఉన్నప్పుడు ఏవో కొన్ని నీటివనర్లు ఏర్పాటుచేశారు. అవి ఇప్పుడు మరమ్మతు కావలసిఉన్నవి. ఎన్ని పర్యాయములు చెప్పినప్పటికి ప్రభుత్వం ఆ చిన్న మరమత్తులుకూడా చేయించుటలేదు. అక్కడ గందికుండ, కడకుండ చంపావతి మొదలయిన ప్రాజెక్టులు నిర్మించవలసి ఉన్నది. ఈ నదులలోని నీరు అనవసరంగా సముద్రంలోకి పోవడమే గాని రైతులకు ఉపయోగంలేకుండా ఉన్నది. ఎన్నో పర్యాయములు శాసనసభలో చెప్పినప్పటికి ప్రభుత్వం శ్రద్ధతీసుకొనకపోవడం విచారకరమని మనవి చేస్తున్నాను.

ఆహార ధాన్యముల ధరలు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నాయి. యీ పెరుగుదలను అరికట్టడానికి ప్రభుత్వం ఇంతవరకు ఏ విధమైన చర్యను తీసు కొనక పోవడం ఏ విధముగా ప్రజాస్వామిక మనిపించుకుంటుందో నాకు అర్థం కావడంలేదు వ్యవసాయకూలీలకు కనీస వేతనాలు లభించడంలేదు. మనరాష్ట్రంలోని ఏ 4,5 గ్రామాలలోనో కనీసవేతనాల చట్టాన్ని అమలుపరిచారు. మిగతా ప్రాంతానికి కూడా దానిని ప్రభుత్వం అమలు పరచినసేకాని వ్యవసాయకూలీలకు సరియైన కూలి లభించదు. యీ నాడు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క కూలిరేటు ఉన్నది, మాజిల్లాలోని కొన్నిగ్రామాలలో స్త్రీకికూలి రోజుకు రూ.0-6-0లు నుంచి 0-8-0ల వరకు. పురు షునికి 0-12-0 మాత్రమే కూలి ఇస్తున్నారు. ఇంతతక్కువ కూలితో ఆ వ్యక్తులు పిల్లలతో తిండి, బట్ట, తదితర వస్తువులు సేకరించుకొని గట్టిగా పోషించుకుంటారో,

తరువాత ఈనాడు హరిజనాభ్యుదయం గురించి, మనకు స్వతంత్రము వచ్చిన తరువాత, ఇంతవరకు కొన్ని కోట్లు ధనాన్ని ప్రభుత్వము ఖర్చు పెట్టారని అన్నారు. ఇంత డబ్బు ఎక్కడ ఖర్చుపెడుతున్నారో నాకు అర్థంకావడంలేదు. విశాఖపట్టణం జిల్లాలో మొన్న ఒక బై ఎలెక్షన్ జరిగిన సందర్భంలో అక్కడ మంత్రులు పర్యటన చేసినప్పుడు, వారు అన్ని గ్రామాదులు చూశారు అక్కడ వారివారికి తగిన వాగ్దానాలు చేశారు. అప్పుడు మంత్రులు ఆ ప్రజలతో ఈ విధంగా చెప్పారు — "అయ్యో ఇక్కడ పరిస్థితులు ఎంత అధ్వాన్నంగా ఉన్నాయి ఇక్కడ ఇంత పాడైపోయిందని నాకు తెలియదు. ఇంతవరకు, ఈ జిల్లానుంచి వచ్చిన శాసనసభ్యుడు ఎప్పుడుగాని నోరెత్తి చెప్పలేదే" అని అన్నారు ఈ విధంగా అక్కడబహిరంగసభలో మంత్రులు చెప్పినారంటె, ఇది ఎంతవరకు సమంజసమో నాకు అర్థంకావడం లేదు. ప్రతి సంవత్సరం, ప్రతి బడ్జెటులో కూడా శాసనసభ్యులైన మేము మా జిల్లాలోని పరిస్థితి అంతా చెప్పుకొంటూనే వస్తున్నాము కాని మేము చెప్పినదేమీ చెవిలో వేసుకోకుండా, అక్కడ ప్రజలలో అనవసరమైన propaganda చేయడమనేది మంచిదా, అది ప్రజాస్వామ్యమా అని అడుగుతున్నాను. "మీరు సోషలిస్టుపార్టీకి ఓట్లు వేసినంత వరకు మీ జిల్లాలో ప్రభుత్వము మాత్రం కన్నెత్తిచూడదు. ఈ జిల్లాను అలాగే అట్టిపెడతాము. ప్రజలకు బుద్ధివచ్చేవరకు ఆ జిల్లాను అట్లే అట్టి పెడతాము" అంటె, ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమా అని అడుగుతున్నాను. ప్రజాస్వామ్య ప్రభుత్వమైతే ప్రతి జిల్లాను దృష్టిలో పెట్టుకోవాలి. ఏ జిల్లాలో ఏ పార్టీవారు అయినా ఉండనివ్వండి. ఆ పార్టీ ఆ ప్రజల కార్యక్రమాలలో పనిచేసింది కదా. అటువంటప్పుడు, మీది Socialist Party area గనుక దానిని పైకి తీసుకరాము. వారు మాకు వోటుచేసేవరకు ఆ జిల్లాని అట్లే అట్టిపెడతామని అంటే అది ప్రజాస్వామ్యమునకు సంబంధించింది కాదని నేను మనవి చేస్తున్నాను.

ఇక కొండజాతుల విషయంగురించి, అనంతగిరి ప్రాంతాలలో కొన్ని వేల కొండజాతుల కుటుంబాలు ఉన్నాయి కాని ఇంతవరకు వారికి ఏ విధమైన సౌకర్యాలు అందుబాటులోకి రాలేదు. వారికొరకు ఎంతో డబ్బు ఖర్చుపెడుతున్నామని చెప్పడమే గాని, స్థానికంగా చూస్తే, అక్కడ ఎటువంటి సౌకర్యాలు లేవు Schools కూడా లేవు ఆ కొండ ప్రజలు పూర్వము ఎట్లున్నారో, ఇప్పుడు కూడా అట్లాగేఉన్నారు. వారికి ఈనాడు ఈ ప్రభుత్వములో ఈ సౌకర్యాలు జరిగాయి, దీనివల్ల వారు బాగు పడతారనేది ఒకటికూడా కన్పడడంలేదు. ఏదో చేస్తున్నారు, తీర్మానాలుచేస్తున్నారు. estimates వేస్తున్నారు, allotment చేస్తున్నారు, staff ను వేస్తున్నారు, social welfare అని, కొండజాతుల welfare అని ఏవేవో welfares అన్ని పెడుతున్నారు. కాని, వారు కేవలం plans, estimates వేయడమే గాని, ఏ ఒక్కపనిని పూర్తిగా నిర్వర్తించడంలేదు. కనుక, ఈ కొండజాతులకు, హరిజనులకు

ప్రభుత్వము ఇంతడబ్బు మిగులుపోయిస్తున్నదంటే, ఇంత ధనము ఖర్చు చేస్తున్నారంటె, ఇది ఏ విధంగా ఖర్చుఅవుతున్నదో నాకేమి తెలియడంలేదు. Budget పుస్తకాలలో మాత్రం చూపిస్తున్నారుగాని, నిజానికి ప్రజా సౌకర్యాలేమీ జరగలేదు కనుక, ఇక ముందైనా ఈ విషయాన్ని ప్రభుత్వము బాగా పరిశీలించి, అక్కడ ఉండే ఉద్యోగస్థులకు తగిన instructions ఇచ్చి, వారు బాగా చురుకుగా పనిచేసేటట్లు చూడవలెనని మనవి చేస్తున్నాను.

ఇక, N.G.O. లు గురించి, చిన్న చిన్న ఉద్యోగస్థులు గురించి పదేపదే అసెంబ్లీలో చెపుతూవస్తున్నాము. ప్రతివారికి బ్రతకడానికి సరియైన వేతనము ఉండాలని చెపుతూనే ఉన్నాము. దీనికి డబ్బు ఆయిపోయిందని చెప్పుతున్నారు కాని, ఆ డబ్బును ఈ ఆదాయాన్ని పెంచేది ఎవరు? గ్రామాలలో నిజంగా ఎంతో కష్టపడి గ్రామాధికారులు, శిస్తులు వసూలుచేసి పంపిస్తారు. కాని వారికి ఏమి ఇస్తున్నారు? అదే విధంగా బంట్రోతులకు 30, 40 రూపాయలు ఇస్తున్నారు. ఈ పెంచేము జీతములో వారు ఏమి కొనుక్కోగలుగుతారు, ఏమి తినగలుగుతారు, అనేది మనము బాగా ఆలోచించాలి. పెద్ద ఉద్యోగస్థులకు కొన్నివేల రూపాయలు ఇస్తున్నప్పటికి, ఇంకా వారికి అప్పులు ఉంటూనే ఉన్నాయి. అటువంటప్పుడు 30 రూపాయలు తీసుకొనే అతని స్థితి ఏ విధంగా ఉంటుందో, ఎంతవరకు తనపిల్లల బాగోగులను చూసుకోగలుగుతాడో, ఏ విధంగా బ్రతకగలుగుతాడో ఆలోచించవలసిందని కోరుచున్నాను. కనుక ముఖ్యంగా చిన్నజీతాలవారికి బ్రతకడానికి అవకాశము ఇవ్వాలి. వారికకూడా అన్ని సౌకర్యాలు ఉండాలి. ఈ విధముగా ప్రభుత్వము ఈ విషయాన్ని బాగా పరిశీలించి ప్రతివారికి తిండి, బట్ట కలుగజేయువలెనని మనవి చేస్తున్నాను. Socialist సమాజము తీసుకురావలెనని అనే ప్రభుత్వము ఈనాడు N.G.O. లు సమ్మెచేస్తే, వాళ్ళను dismiss చేస్తామనేది చాలా విచారకరమైన విషయం. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రతి మానవుడు తన కష్టాలు చెప్పుకోడానికి అవకాశం ఉండాలి. ఆ రకంగా అవకాశాలు ఇచ్చిననాడే ప్రజాస్వామ్యం అంటారు. కనుక ఈ రకంగా 'మిమ్ములను dismiss చేస్తాము' అని బెదిరించడం ప్రభుత్వానికి మంచిది కాదని, ఇటువంటి ప్రజాభివృద్ధి కార్యక్రమాలలో పని చురుకుగా జరిగేటట్లు చూడవలెనని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. పి. వెంగళ్‌రాయ నాయుడు:- అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటును బలపరుస్తూ కొన్ని సూచనలు మాత్రం చేస్తున్నాను. ముఖ్యంగా దేశం మొత్తంమీద, రాష్ట్రంలో ఎక్కడచూచినా అనేక అభ్యుదయ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఎక్కడచూచినా ఈ National Extension Blocks లో గాని, ఇతరవిధాలుగా గాని గ్రామాలలో ఈ అభివృద్ధికార్యక్రమాలు విరివిగా జరుగుతున్నాయి. అయితే, అనేకతరాలనుండి కూడా గ్రామాలన్నీ వెనుక

బడి ఉన్నాయి కాబట్టి అన్నీ ఒకరోజున కావాలంటె కావు అయినా గ్రామాలలో ఎక్కడ చూసినా, మాకు ఈపనికావాలి, ఆపనికావాలి అని అడుగుతున్నారు. వారి కోర్కెలన్నీ తీర్చవలయునంటె, ఇంకా అధికంగా డబ్బు ఖర్చుచేయవలసియుంటుంది. ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటు ప్రతిపాదనలో క్రొత్త పన్నులు ఏవీ లేకుండా వారు ప్రతిపాదించారు. క్రొత్త పన్నులు మరల ఏమైనా వేస్తారేమో అనే భయం మాత్రం ప్రజలలో ఉన్నది. ఆర్థికమంత్రిగారి ఇంటిపేరు 'కాసు' (కాసు బ్రహ్మానందరెడ్డిగారు) అని ఉన్నది. వారి ఇంటిపేరులోనే డబ్బు ఉండేటప్పుడు, ఇంకా డబ్బు ఎందుకు. కనుక అధికంగా పన్నులు వేయకుండా వారు ఆర్థికమంత్రిగా చతురతచూపి క్రొత్త పన్నులు లేకుండా సర్దుకొని కావలసినా డబ్బు centre నుండి తెచ్చుకొనేందుకు ప్రయత్నిస్తారని అనుకొంటాను.

చిత్తూరుజిల్లాలో చాలా వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి. అక్కడ ఒకపెద్ద ప్రాజెక్టు వచ్చేందుకుకూడా వీలులేదు. ఏమిఉండినా వ్యవసాయంమీదనే ఆధారపడి ఉండాలి. అందుకు విద్యుచ్ఛక్తి విరివిగా సరఫరాచేస్తే రైతులు అభివృద్ధికి రావచ్చు. ఇప్పుడు డబ్బు కేటాయించడంలో, మా చిత్తూరుజిల్లాకు చాలా తక్కువగా కేటాయించబడింది. ఈ మాదిరిగా డబ్బు కొద్దికొద్దిగా కేటాయించి పనులుజరుపుతూవస్తే ఎన్నో వందల సంవత్సరాలు అవుతుందనే భయంమాత్రం ఉన్నది. అందువల్ల ఇసి ప్రాజెక్టులేమి వచ్చేందుకు అవకాశంలేని ప్రాంతం కాబట్టి బావులనుంచి నీరు తోడుకొనేందుకు రైతులకు సౌకర్యం కలిగించాలి; అందుకు విద్యుచ్ఛక్తి విరివిగా సరఫరాచేయవలసి యుంటుంది. దానినిమాత్రం ప్రభుత్వంవారు గమనించి ఈ చిత్తూరుజిల్లాకు అధికంగా డబ్బు కేటాయించి విద్యుచ్ఛక్తి సరఫరాచేస్తారని ఆశిస్తున్నాను.

ఇవి వ్యవసాయంచేసేవారు ఇప్పుడే తలకుమించిన పన్ను కడుతున్నారు. వ్యాపారపంటలపైన పన్నువేస్తే దానికేమి ఆక్షేపణలేదు. కాని ఈ తలకుమించిన పన్నులలో వ్యాపారపంటలపైన పన్ను ఒకటి అది వేయుటకు ఆక్షేపణ లేదు. కాని ధరలు పడిపోయినప్పుడు సహాయంచేస్తామనిగాని ధరలు తగ్గుముఖం పట్టకుండ ఒకేవిధంగా అట్టిపెడతామనిగాని ఆవిషయమై శ్రద్ధ తీసుకొనుటలేదు. బెల్లంధర బస్తా రు 35/- వరకు ఉండేది, 15 రోజులలో రు 10/- లు తగ్గిపోయింది. ఇప్పుడు రు 25/- లు అయితే మాట్లాడే నాథుడు-లేదు. ఒక్క రూపాయి ధాన్యం ధర ఎక్కితే అందరూ ఆందోళన చేస్తారు. కాని బస్తాకు రు 10/- లు తగ్గితే ఆలోచించేవారు ఎవరులేరు. ప్రభుత్వం శ్రద్ధతీసుకొని వ్యాపారపంటల ధరలు పడిపోయినప్పుడు ఆ పన్ను రద్దుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

చిత్తూరులో అనేక పాఠశాలలు ఉన్నవి. ఉన్నత పాఠశాలలు ఉన్నవి. కాని అనేక సంవత్సరాలుగా అడిగినప్పటికి చిత్తూరులో కాలేజి పెట్టుకునే భాగ్యం మాకు

కలగలేదు. ప్రభుత్వం పెట్టలేదు. ఆంధ్ర ప్రాంతంలో ప్రతి జిల్లా కేంద్రాంలోను కాలేజీలున్నవి. కాని చిత్తూరులో కాలేజి పెట్టడానికి ఆలోచించుటలేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : తిరుపతిలో ఉన్నదికదా-

శ్రీ ఎన్. పి. చంగల్‌రాయనాయుడు : తిరుపతిలో ఉండవచ్చు. అది ఎట్లా ఉన్నదంటే నందికొండ వద్ద పండుతోంది కాబట్టి నందికొండ క్రిందఉన్నవారు బాగుపడతారన్నట్లు. చిత్తూరులో ఉంటే నా కేమి లాభం? చిత్తూరులో కాలేజి ఉంటే స్థానికంగా ఉండే బీదవారు కలో గంజో తాగి బిడ్డలను చదివించుకుంటారు. అంతే గాని తిరుపతిలో తమ బిడ్డలనుఉంచి, డబ్బు పంపి చదివించాలంటే కష్టము అందుచేత చిత్తూరులో ఒక కాలేజి పెట్టాలని మనవి చేస్తున్నాను. ఆర్ట్సు కాలేజి కాను పోలీటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్ అయినా పెట్టితే ఏదైనా వృత్తివిద్య నేర్చుకొని జీవించేందుకు వీలుంటుంది. అటువంటివి పెట్టుటకు ప్రభుత్వం ప్రయత్నించాలని కోరుతున్నాను.

చిత్తూరుజిల్లాలో ఎట్టి పరిశ్రమ లేదు, చక్కెర ఫ్యాక్టరీ సహకార పద్ధతిపైన పెడతామన్నారు. రూ. 10 లక్షలు పేదరైతులు కష్టపడి వసూలుచేసియున్నారు. ఇప్పుడు ఢిల్లీ ప్రభుత్వంవారు నాలుగు ఫ్యాక్టరీలకు అనుమతియిచ్చి అవి ఎవరికి యివ్వాలో priority రాష్ట్రప్రభుత్వానికి వదిలారు నాకు తెలిసిన విషయం ఏమంటే—మన రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్టణం జిల్లాకు ఒకటి, శ్రీకాకుళం జిల్లాకు ఒకటి— priority యిచ్చారని తెలుస్తోంది ఇప్పటికి విశాఖపట్టణం జిల్లాలో చక్కెరఫ్యాక్టరీ ఉన్నది భోజనం చేసినవారికే భోజనం పెట్టితే అధికలాభం ఉండదు. చిత్తూరుజిల్లా వెనుకబడ్డ ప్రాంతం. అధికంగా చెరకుపండించే ప్రాంతం. అక్కడ ఒకఫ్యాక్టరీ యిస్తే బాగుంటుంది. చిత్తూరుకు కూడా priority యివ్వాలని కోరుతున్నాను. ఇంకా చిన్నచిన్న పరిశ్రమలుకూడా కొన్ని స్థాపించాలని మనవి చేస్తున్నాను.

N. G. O. ల విషయం చెపుతాను. మద్రాసులో interim relief అని కొంతడబ్బు యిచ్చారు. మనప్రభుత్వంకూడ యిచ్చింది. అంతటితో ఊరుకోకుండా జీతాలను సమన్వయం చేస్తూ సహాయం చేయాలని మంచిమనస్సుతో good intentions తో ముఖ్యమంత్రిగారు ఒక నిపుణుల కమిటీని ఏర్పాటుచేశారు. ఆ కమిటీలో మన అసెంబ్లీలోని అపోజిషన్ పార్టీ లీడరునుకూడ సభ్యులుగా వేశారు. అపోజిషన్‌కు స్థానంయిస్తే ఏమి తొందర చేస్తారో, అని ధైర్యంగా ఎవరూ వేయరు. అయినా మన ముఖ్యమంత్రిగారు అపోజిషన్‌కు స్థానం యిచ్చినా, యీ కమిటీ చేసినది సక్రమంగా లేదని అపోజిషన్ పార్టీవారు చెబుతూంటే ఆశ్చర్యం వేస్తోంది. కమిటీ రిపోర్టు సక్రమంగా ఉందని ఆనాడు దస్కత్తు చేశారు అప్పుడు ఇందులో లోపాలున్నవని అపోజిషన్ నాయకుడు ఎందుకు చెప్పలేదు? ఈనాడు N.G.O.లను

తప్పుడుదార్లు తొక్కితే లాభంలేదు. మంచి చేయాలనే, కమిటీవారు రిపోర్టు యిచ్చారు. అయినా వీరు దేవతలు కాదు, మంచిచేశారని చెప్పలేము. కొన్ని లోపాలు ఉండవచ్చును. వాటిని సరిదిద్దుకోవాలని చెబితే తప్పులేదు. ఆ లోపాలను సరిదిద్దుకొనుటకు ఆ కమిటీని యింకొకతూరి చూడమని చెప్పుట బాగుంటుంది. N. G. O. లకు మేలు చేసే బదులు, political parties interfere అయి వారికి జరగవలసిన మేలు జరగకుండ చేస్తున్నారు. ఈ రోజున అపోజిషన్‌వారు అసెంబ్లీనుంచి ఎందుకు లేచిపోవాలి? N. G. O. లు ఈ రోజున మూకుమ్మడిగా సెలవు దినంగా ప్రకటించారు. ఇంతకు ముందు వారొక తీర్మానము చేశారు. — ఈ కొత్త స్కేల్సులో జీతాలుతీసుకోము — అన్నారు. అంతటితో ఊరుకుంటే బాగుండేది. ఇందులో లోపం ఉన్నది, సరిదిద్దాలని ప్రభుత్వం ఆలోచించేది. దాని బదులు ఈ మూకుమ్మడి సెలవు ఏర్పాటైనది. అయినా వారి కష్టము తెలుపుకునేందుకు చేశారని అనుకుందాము. దానికి మన ప్రభుత్వంతో మాట్లాడి, చిన్నతప్పులుంటే సరిదిద్దుటకు పునరాలోచించమని చెబితేబాగుంటుంది. గాని, ప్రతిపక్షంవారుకూడ ఈవిధంగా చేయుట బాగుండలేదని మనవి చేస్తున్నాను ముఖ్యమంత్రిగారికి ఒక విషయం మనవి చేస్తున్నాను. N.G.O.లు కూడ మామూలు రైతు కుటుంబాలనుంచివచ్చిన వారు. వారికి ప్రభుత్వ యిబ్బందులు, కష్టసుఖాలు తెలుసు. వారిలో Lower Division, Upper Division Clerks ఉన్నారు. న్యాయం జరగలేదు. ఇందులో కొన్ని పొరపాట్లు ఉన్నవి, అవి సరిదిద్దుటకు ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను ఒక స్టేటుమెంటు అసెంబ్లీలో యిచ్చిగాని, లేక executive order వేసిగాని, ఈ కమిటీని పునరాలోచించమని, చిన్నపొరపాట్లుఉంటే సరిదిద్ది న్యాయం కలుగజేయాలని మనవి చేస్తున్నాను. Political Parties యిందులో interfere కావద్దని కోరుతున్నాను.

శ్రీమతి కె. కనకరత్నమ్మ (నరసంపేట) : అధ్యక్షా, మన ఆర్థికమంత్రి గారు చాలా గంభీరంగా — వారి విగ్రహంకూడ గంభీరంగా ఉంటుంది — బడ్జెటును ఏమీలోటు లేకుండ, మిగులులేకుండ, తయారుచేసి మనందరి ఎదుటపెట్టినందుకు అభినందిస్తున్నాను. ముఖ్యంగా విద్యుచ్ఛక్తి పథకంకొరకు ఖర్చుపెట్టేది చాలా ప్రశంసించదగిన విషయం. ఎందుచేతనంటే గత రెండు సంవత్సరాలలోను గ్రామాలకు చాలా విరివిగా విద్యుచ్ఛక్తి అందజేయబడుతోంది. తాలూకా హెడ్‌క్వార్టర్సులోనే కాకుండా, పల్లెలలోకూడ ఆ పథకాన్ని ప్రవేశపెడుతూ రైతాంగానికి ఎంతో మేలుచేయ సంకల్పించినందుకు వారిని అభినందిస్తున్నాను. కాని ఇది చాలదు. ప్రతి సంవత్సరం 200 గ్రామాలు తీసుకొంటున్నారు. దీనికంటె యింకా త్వరగా ప్రతి గ్రామానికి చేరే పథకం తయారుచేస్తే బాగుంటుందని కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను.

ఆంధ్రప్రాంతములో ఎలక్ట్రిసిటీ చాలాభాగం వ్యాపింపజేయబడింది తెలంగాణాలో ఇప్పుడిప్పుడే ఎలక్ట్రిసిటీ విస్తరింపజేస్తున్నారు. ఇంతవరకు తెలంగాణాలో చాలా కొద్దిప్రాంతాలలో మాత్రమే ఎలక్ట్రిసిటీని విస్తరింపజేసినారు. తెలంగాణాలో ఇంకా ఎక్కువ ప్రాంతానికి ఎలక్ట్రిసిటీని విస్తరింప జేయవలసిందిగా మంత్రిగారిని ప్రార్థిస్తున్నాను. ఈ సంవత్సరం అధిక వర్షాలవలన పంటలకు నష్టము ఏర్పడింది. వరి పంటకు నష్టము కలగక పోయినా, తెలంగాణాలో ఎక్కువ జనము ఆధారపడే మెట్ట పంట నష్టమైనది. మొక్కజొన్నలు, జొన్నలు, వేరుసెనగ చాలా దెబ్బతిన్నవి. అయినప్పటికీ, ప్రజలు ప్రభుత్వానికి పన్నులు ఇవ్వడంలో వెనకబడలేదు. రూపాయికి నాలుగు అణాలు ప్రభుత్వం వసూలుచేస్తున్న స్మాల్ సేవింగ్స్ ఇవ్వటానికి ప్రజలు నిరాకరించలేదు. కాని వారివ్వవలసిన బకాయిలను ప్రభుత్వం ఏమాత్రం కనికరము లేకుండా వసూలు చేయటము విచారకరము. పొదుపు ఉద్యమంలో, పన్నులు చెల్లించటంలో ప్రజలు ప్రభుత్వంతో సహకరిస్తున్నప్పుడు, ప్రభుత్వం వారినుండి బలవంతంగా బకాయిలను వసూలుచేయుటము బాగాలేదు ఇదివరకు హైదరాబాదు ప్రభుత్వము బకాయిలు వసూలుచేయమని తొందర చేయలేదు. ఒకటి రెండు సంవత్సరాలు ఊరుకొని, యీ సంవత్సరం అకస్మాత్తుగా బకాయిలు కట్టాలని ప్రభుత్వం చెప్పటంవల్ల, ప్రజలలో అలజడి బయలుదేరింది. మేము, యం. ఎల్. ఏ లము, వారితో చెప్పి, రెండుమూడు వాయిదాలలో బకాయిలు చెల్లించటానికి ప్రయత్నం చేశాము. ప్రభుత్వం వేలంపాట వేయటం, జప్తులు చేయించటం ఆపుచేయించాలని కోరుతున్నాను తెలంగాణాలో రోడ్ సౌకర్యాలు, ఇరిగేషన్ సౌకర్యాలు ఏమాత్రం లేవనే విషయం అందరికీ తెలుసు ఆంధ్రప్రాంతంతో తెలంగాణాను పోల్చి చూచినపుడు, ప్రతి విషయంలోను తెలంగాణా వెనకబడి ఉన్నదనేది అందరికీ తెలిసిన విషయమే. తెలంగాణాలో ఇరిగేషన్ కొరకు, రోడ్స్ కొరకు ఇప్పుడు బడ్జెటులో ఎలాట్ చేసినడబ్బు చాలదని చెబుతున్నాను. తెలంగాణాలో ఇరిగేషన్, రోడ్స్ సౌకర్యాలను కలిగించుటకు యీబడ్జెట్‌లో ఇంకా ఎక్కువ డబ్బు కేటాయించాలని నేను మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

పోచంపాడు ప్రాజెక్టును మీడియమ్ ప్రాజెక్టుగా గుర్తించి, దానికి పదిలక్షలు ఖర్చుపెట్టుటకు యీబడ్జెటులో చూపించారు, దానిని మీడియమ్ ప్రాజెక్టుగా తీసుకొంటే, దానివల్ల కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు మాత్రమే ఫలితం ఉంటుంది. దానిని మేజర్ ప్రాజెక్టుగా తీసుకొంటే, దానివల్ల నాలుగైదు జిల్లాలకు లాభంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. కనుక దానిని మేజర్ ప్రాజెక్టుగా తీసుకొని పని సాగించాలని కోరుతున్నాను.

ఘన్పూర్ పేట తాలూకా పాకాల చెరువుగురించి ఇదివరకు ఒక కమిటీ వేయబడింది. శ్రీ జె. వి. నరసింగరావుగారు, తిమ్మారెడ్డిగారు, చీఫ్ ఇంజనీర్లుగారుకూడ

అక్కడకు దయచేశారు. దానిక్రింద ఎగువకాల్వ త్రవ్వబడుతుందని, దాని భూముల మరమ్మతుకు 4 లక్షల రూపాయలు ఖర్చుఅవుతుందని, దానిక్రింద కొన్నివేల ఎకరాలు సాగుచేయటానికి అవకాశం కలుగుతుందని చెప్పటం జరిగింది. ఆ ఇరిగేషన్ వర్క్సుకు నాలుగు లక్షలు ఖర్చుపెట్టుటకు ఏర్పాటు జరిగింది. అందులో ఒక లక్ష రూపాయలు ప్రజలు ఇవ్వటానికి సిద్ధముగా ఉన్నప్పుడు, ఆ విషయం గురించి యీ బడ్జెటులో ఎందుకు ప్రస్తావించలేదో తెలియదు. దానిని అమలు జరపటానికి ఆలోచన ఉన్నట్లుకూడ కనుపించటంలేదు. దానిని పునరాలోచించి, దయజేసి, యీ సంవత్సరంలోనే అమలు జరపటానికి, యీబడ్జెటులో తర్వాతనైనా ఇందుకు డబ్బు కేటాయించటానికి మంత్రిగారు కనికరించాలని కోరుతున్నాను.

మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న హాస్టల్స్‌చూస్తే, తెలంగాణాలో హాస్టల్స్ చాలా తక్కువ ఉన్నవని నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. తెలంగాణాలో, బాలుర హాస్టల్స్, బాలికల హాస్టల్స్ ఎక్కువ చేయుటకు యీ బడ్జెటులో అవకాశం కల్పించలేదు. హాస్టల్స్ సంఖ్యనుపెంచి, వాటికి ఎక్కువడబ్బు ఇవ్వాలని మనవి చేస్తున్నాను. ఆంధ్రలో ఉన్నరూల్సు తెలంగాణాకు వర్తింపజేస్తున్నారు. ఆంధ్రలో బాక్‌వర్డ్‌క్లాసెస్‌వారికి, హరిజనులకు ఏవైతే స్కాలర్‌షిప్స్ ఇస్తున్నారో. ఆస్కాలర్ షిప్స్ తెలంగాణా ప్రాంతంలోని వారికికూడా ఇస్తే బాగుంటుంది. ఆంధ్రరూల్సు ఇక్కడ తెలంగాణాకు వర్తింప జేస్తున్నప్పుడు, ఆంధ్రలో ఇస్తున్న స్కాలర్ షిప్స్‌ను తెలంగాణాలోకూడ ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

ఈ నాడు తిండిగింజల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. రైతుయొక్క ధాన్యం ధరలు తగ్గించాలని నేను చెప్పటంలేదు. రైతు తక్కువ ధరకే ధాన్యం అమ్ముతున్నాడు, కాని, వ్యాపారస్థులు ధాన్యంధరలు పెంచుతున్నారు. హనుమంతుని తోకలాగా, యీనాడు, ధాన్యంధరలు పెరుగుతున్నవి. పది రోజుల క్రిందట ఉన్న బియ్యం ధర ఇపుడు ఉండటంలేదు. ఒక్క వారం రోజులలో, బస్తాకు ఐదు రూపాయలు ధర పెరిగింది. ఒకవైపున ప్రభుత్వము ధరలు తగ్గాయని చెబుతున్నది. రెండవవైపున బస్తాకు 5 రూపాయలు ధరపెరిగిపోతున్నది. మంత్రిగారు స్వయంగా బజారు పోయి ఆహారధాన్యాలు కొంటే ఇపుడు ఎంత ధరలు ఉన్నవో వారికి తెలుస్తుంది. వారి చప్రాసీలుపోయి కొనుక్కువస్తారుకాబట్టి, మంత్రులకు ధాన్యంధరలు, తిండిగింజల ధరలు, నిత్య అవసర వస్తువుల ధరలు ఏవిధంగా పెరుగుతున్నవో తెలియదు; తిరగమూత పెట్టేందుకు కావలసిన జీలకర్ర మొదలుకొని మిరపకాయల వరకు అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. వాటి ధరలను ప్రభుత్వం కంట్రోల్ చేయాలని కోరుతున్నాను: మనం మిరపకాయలు ఎక్కువతింటాము. నెలకు రెండువీశలు మిరపకాయలు వాడే కుటుంబాలుకూడ ఉన్నవి. ఇక్కడ ఎక్కువ మిరపకాయలు పండుతాయి, అవి ఇతరచోట్లకు ఎక్కువగాఎక్స్‌పోర్టు అవుతున్నవి.

ప్రభుత్వం దానిని కంట్రోల్ చేయవలసిఉన్నది. ఈ రోజున తిండిగింజల ధరలు విపరీతంగా పెరిగిపోవటంవల్లనే ప్రభుత్వఉద్యోగులు, యన్. జి. ఓ లు తమకు ఎక్కువ జీతాలు కావాలని అడగటానికి అవకాశం కలుగుతోంది. ముందు ప్రభుత్వం తిండిగింజల ధరలు కంట్రోలు చేయాలి. వ్యాపారస్థులు ధరలు పెంచకుండా చూడాలి. నిత్యజీవిత వస్తువుల ధరలు తగ్గినపుడే, మనం కోరుకుంటున్న రామరాజ్యం శ్రేయోరాజ్యం ఏర్పడే అవకాశం ఉంటుంది, అందుకు వీలుగా ప్రభుత్వం ఆహార ధాన్యాలధరలను, నిత్యఅవసరవస్తువుల ధరలను తగ్గించుటకు ప్రయత్నించాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (చొప్పదండి) ; అధ్యక్షా, 1959_60 సంవత్సరానికి సంబంధించిన ఆయవ్యయపట్టిక గౌరవనీయులైనఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ప్రవేశపెట్టారు. ప్రతి సంవత్సరం సామాన్యంగా బడ్జెట్‌లో కొత్త పన్నులు ఉన్నాయా అని ప్రజలు శాసనసభ్యులుకూడ చూడటం అలవాటు అయిపోయింది. ఆ అలవాటు ప్రకారం కొత్త పన్నులు ఉన్నాయా అన్నది చూడటం జరిగింది. కొత్త పన్నులు లేవుకాబట్టి చాలామందికి బ్రహ్మానందము కలిగినట్లుగా కనుపించింది. ప్రజలు పన్నులుచెల్లిస్తూ, ప్రభుత్వానికి అన్నివిధాల సహకారంచేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉన్నారు. దేశాభివృద్ధికొరకు, రెండవ ప్రణాళికద్వారా కృషిచేస్తూ, భారతదేశపు అధినేత అయిన పండిట్ నెహ్రూ చెప్పిన సామ్యవాదనిర్మాణానికి కృషిచేస్తున్నారు. ఈ మధ్య నెహ్రూగారు సామ్యవాద సిద్ధాంతంగురించి సూటిగా, స్పష్టంగా చెప్పిన అంశాలను దృష్టిలో పెట్టుకొని. ఉత్తేజం పొంది, దానిని ఆచరణలో పెట్టాలని ఉత్సాహంతో ఉన్న యీ అశేషప్రజానీకానికి యీ బడ్జెటుద్వారా, సాంఘికఅభివృద్ధి, ఆర్థికఅభివృద్ధి, సంక్షేమము సాధించగలమనే ఆశ కనుపించటంలేదు; ఈ బడ్జెటును చూడగానే వారిలో విస్పృహ కనబడుతోంది; ఈ బడ్జెటును చూడగానే వారిలో ఉత్సాహం కనబడటంలేదు.

Budget ను చూచి, జమా ఖర్చులు చూచి, లెక్కలు చూచి యిది మిగులు బడ్జెటు లేకపోతే తరుగు బడ్జెటు అని నిర్ధారణ చేసుకొనే సమస్యకాదు. సాంఘిక మార్పులు చాలా తీవ్రంగా జరుగుతున్నటువంటి ఈ రోజులలో, సామ్యవాదాన్ని త్వరితగతిని ఆచరణలోకి తీసుకురావాలని దేశంలో ఉన్న జనాభా అంతా ధైర్యంగా ఉత్సాహంగా ముందుకు పోవాలనే దీక్షతో ఉన్న ఈ రోజులలో ఏవో అంకెలు చూపించి మిగులులేను, తరుగులేదు అని సంతృప్తిపరచే రోజులుకావు యివి. వాస్తవంగా జీవితంలో కనబడేటటువంటి మార్పులను చూపించి, ఆ మార్పులను ప్రణాళికబద్ధంచేసి, ప్రణాళిక బద్ధంగా ఏర్పాటుచేసుకున్న target ను పూర్తిచేసి క్రొత్త target ను ఏర్పాటు చేసుకొని దేశాన్ని అభివృద్ధి చేసుకొనే పద్ధతిలో

Budget ఉపన్యాసం ఉండాలిగాని, వెనుకటి 30, 40 సంవత్సరాలనుంచి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కాలంనుంచి ఉన్న సాంప్రదాయ సిద్ధమైనటువంటి పద్ధతులలో budget ఉపన్యాసంచేసి, యిలాంటి అంకెలు వివరించి, వాస్తవిక ప్రపంచాన్ని, వాస్తవిక ఆదర్శాన్నికూడ మరచిపోయి ఆ అంకెలద్వారా సంతృప్తిపరచే ప్రయత్నం చేయడం ఈనాటి సమస్యలకు, ఈనాటి పద్ధతులకు అనుగుణంగాలేదు. కాబట్టి వారి బడ్జెట్ ఉపన్యాసం, ఈనాటి అవసరాలకు, ఈనాటి అభివృద్ధికి అనుగుణ్యమైనటువంటి ఉపన్యాసం కాదని, పాత పద్ధతిలోనే నడిచిందని చెప్పక తప్పదు. వివరాలలోకి వెళ్ళి చూచుకోవలసిన అవసరం ఉన్నది. 17 కోట్లు రూపాయలు మనం కేంద్ర ప్రభుత్వానికి ఋణపడి ఉన్నాం. కేంద్ర ప్రభుత్వానికి ఎంత ఋణపడి వున్నప్పటికీ, ఆ ఋణాన్ని మనం తీర్చవలసిన అవసరం లేదు 7 కోట్లు 8 కోట్లు రూపాయిలవరకు దానికి వడ్డీ చెల్లిస్తూఉంటామని ఇదివరకు కేంద్ర ప్రభుత్వం మనపైన దయతలచో లేక కేంద్ర ప్రభుత్వానికి మనకు ఉన్నటువంటి ప్రత్యేక సంబంధాలవల్లనో, లేక రాష్ట్ర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కొంతడబ్బు యివ్వకపోవచ్చు. లేకపోతే right off చేయించుకోవచ్చునని ప్రయత్నం చేసినట్లయితే ఆ చర్చలోకి నేను పోదలచుకోలేదు. కాని మన స్వంత ఆర్థిక పునాదులపై ఆధారపడకుండా, ఇక్కడి అభివృద్ధిపైన ఆధార పడకుండా, ఈ పద్ధతిలో మాకు డబ్బులోటు లేదని వాదించుకుని సంతృప్తి పడేందుకు ఎలాంటి అవకాశము లేదు. ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్నులు ఎగవేత విపరీతంగా ఉన్నదని గుర్తించి, ఈ ఎగవేతను తగ్గించడం కొరకు ప్రత్యేకంగా property tax ను, ఆదాయపు పన్నును పెస్తూవుంటే, దానివల్ల 40, 50 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నట్లు తెలుస్తున్నది. అందులో రాష్ట్రాలకు వాటా కావాలని చెప్పి కేంద్ర Second Finance Commission వారు రాష్ట్రాలకు ఎక్కువ డబ్బుయిచ్చే విషయాన్ని గురించి ప్రత్యేకంగా సూచించారు. కాబట్టి ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంలో తమ వాటాను ఎక్కువ చేసుకుని, property tax, wealth tax పైన వచ్చే ఆదాయాన్ని ఆంధ్ర రాష్ట్రం పంచుకొనే ప్రయత్నంచేస్తే కనీసం కోటి, రెండుకోట్ల రూపాయలైనా వచ్చే అవకాశం ఉన్నది.

ఈనాటి వాస్తవిక పరిస్థితులు చూచినప్పుడు ముఖ్యంగా మధ్యవర్గాలవారు, ప్రధానంగా ప్రభుత్వోద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలను చూచుకొని బడ్జెట్‌ను పరిశీలన చేసుకోవడం అవసరం. చాల సులభంగా మాట్లాడవచ్చు. ఈ ఉద్యోగులు ఉపాధ్యాయులు ప్రభుత్వోద్యోగులుగా ఉండి యింత విపరీతమైన చర్యలకు పూనుకొని సమ్మెలు చేయడానికి తయారు అవుతుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. కఠినమైన చర్యలు తీసుకోవలసిందేనని చెప్పవచ్చు. అధికారంలో ఉన్నారు. మంత్రి

స్థానంలో ఉన్నారు. పోలీసు బలగం ఉన్నది అన్నివిధములైన హంగులున్నాయి. కాబట్టి ఉద్యోగస్థులను బెదరించవచ్చు ఎవరో కొంతమంది నలుగురో అయిదుగురో 10 మందో అరాచక శక్తులు బైలుదేరి జిల్లాలలో తాలూకాలలో అన్యాయం చేస్తుంటే వాళ్ళపైన దాడిచేయడానికి ప్రభుత్వానికి అధికారం ఉన్నది. కాని దేశంలో లక్షలుగా ఉంటున్న ఉపాధ్యాయులు, మధ్యవర్గాలవారు ప్రభుత్వోద్యోగులు మూక ఉమ్మడిగా ఐక్య కంఠంతో తమ హక్కులకొరకు పోరాడదాము అని తమ సమస్యలను శాంతియుతంగా పరిష్కారం చేయండని ప్రభుత్వాన్ని అర్థిస్తుంటే ఇంత విపరీతంగా మాట్లాడడం ఒకవిధంగా మనకు ఉన్నటువంటి అధికారాన్ని దుర్వినియోగం చేయుడమే అవుతుంది గాని, వాళ్ళయొక్క సమస్యలను సాకల్యంగా, ఓపికతో పరిశీలన చేయడం కాదని ప్రభుత్వంవారు తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను Pay Committee recommendations ను గురించి మాట్లాడుతూ కొంతమంది మిత్రులు అసలు విషయాలను వదలిపెట్టి యితర సమస్యలను లేవదీస్తున్నారు. Pay Committee report వచ్చినది. దానిని ఉద్యోగస్థులు చూస్తున్నారు. జీవిత వ్యయసూచిక 400 పాయింట్లవరకు పెరిగిందని ఒప్పుకుంటున్నారు 1947 లో 160 పాయింట్లు ఉన్నది. యుద్ధకాలం దాటి పోయింది. శాంతియుతమైన వాతావరణంలో ఉత్పత్తి ఎక్కువఅయి అభివృద్ధి ఎక్కువఅయి ప్రణాళికాబద్ధమైనటువంటి ఆర్థిక వ్యవస్థలో inflation ఉండదు ధరలు పెరగవు అని అనుకొన్నాం. ఇప్పుడు 400 వరకు పెరిగినప్పటికీకూడా అవే మాటలను వల్లిస్తున్నాం. ఒక్కసారి తిరిగి చూచుకొని 1947 ను basis గా తీసుకున్నా 400 సూచికల వరకు పెరిగినప్పుడు వాళ్ళ జీతాలలో dearness allowance గాని, basic pay గాని ఎంత ప్రమాణంలో పెంచాలి అని చూచుకున్నప్పుడు 40, 60 శాతంవరకు అయినా పెంచక తప్పదు అని Pay Committee వాళ్ళు ఒప్పుకున్నారు. కాని దానికి అనుగుణంగా ఏ stage లోను మార్పు తీసుకురాలేదు. ఒకసారి తెలంగాణా టీచర్ల స్థితిగతులపైన మీదృష్టిని ప్రసరించాలని కోరుతున్నాము. తెలంగాణాలో untrained teacher కు scale 42_54 ఉంటే ఆంధ్రలో 25_35 ఉంటే ఇప్పుడు 26_40 చేశారు. 26 రూపాయలు ఒక ఉపాధ్యాయునికి యిచ్చి విద్యార్థులకు చదువు చెప్పమని అంటే వాళ్ళు మాత్రం మనుష్యులు కారా? ప్రభుత్వాన్ని అడగడానికి నోరులేదా? శ్రీయోరాజ్యమని, రామరాజ్యమని, సోషలిస్టు సమాజమని వక్కాణిస్తూ ఉంటాము. 40, 50 సంవత్సరాలనుంచి జాతీయత అని దేశసేవ అని సామ్యవాదం అని మనమే సిద్ధాంతాలు నేర్పాము. అటువంటప్పుడు పొట్ట చేతబట్టుకొని, ఉపవాసం చేస్తూ, 20 రూపాయల జీతంతో 20 వేలమంది ఉపాధ్యాయులు, గుమాస్తాలు, శ్రామికులు బలహీనమైన స్థితిలో ఉన్నప్పుడు భావి భారత పౌరుల నిర్మాణంచేసి, సామ్యవాదాన్ని సృష్టించి, దేశాన్ని స్వర్గసీమగా తయారు చేయవలెనని మనంచేసే ఉపన్యా

పాలు ఎంత బోగస్ ఉపన్యాసాలో, మనం చెప్పే సిద్ధాంతాలలో ఎంత పసలేదో, మనం ఆచరణలో పెట్టేటటువంటి పద్ధతులకు ఎంత వాస్తవికత లేదో ఒకసారి ఆత్మ విమర్శన చేసుకుంటే మంచిది ఎన్నికలలో చేసిన వాగ్దానాలను జ్ఞాపకం చేసుకొని ఒకసారి ప్రజలవైపు, ఉద్యోగస్థులవైపు, ఉపాధ్యాయులవైపు చూచి మనంచేస్తున్న నిర్ణయాలు సరైనవా కావా అని పునరాలోచన చేయమని ప్రతిపక్షాలు ప్రార్థిస్తే, ఈనాడు ఉద్యోగస్థులు కోరితే అందరూ కమ్యూనిస్టులైపోయి, దేశద్రోహులై పోయి అక్రమాలు చేస్తున్నారనే ఉక్రోషంతో బెదరింపులకు పూనుకుంటే, యిలాంటి బెదరింపు ప్రభుత్వాలు వచ్చాయి, పోయాయి తెలంగాణాలో మాకు చాలా అనుభవం ఉన్నది. అధ్యక్షా, అనేక బెదరింపులు విన్నాం. అనేక బెదరింపులు ఎదిరించాం. బెదరించే ప్రభుత్వాలన్ను మార్చివేశాం. ఆగర్వం మాకువున్నది. అధ్వాన్న పరిస్థితులకు గురిఅవుతున్నటువంటి తెలంగాణా ఉపాధ్యాయులయొక్క తెలంగాణా ఉద్యోగస్థులయొక్క న్యాయమైన కోరికలను విన్నతరువాత మాపార్టీ తరఫున నేను మనవి చేయక తప్పదు. ప్రభుత్వం ఎన్ని బెదిరింపులు అయినా బెదరించవచ్చు, ఉద్యోగస్థులను తీసివేయవచ్చు క్రమశిక్షణచర్య తీసుకోవచ్చు కాని తెలంగాణా ప్రజానీకం, ఆంధ్రలో ఉన్నటువంటి ముక్కోటి ప్రజానీకం యింకెంతోకాలం చూస్తూ ఊరు కోదు. ఈపరిస్థితులను మార్చకతప్పదు. ఈపరిస్థితులను మార్చనిదే ఆంధ్రదేశంలో నిజమైనటువంటి సాంఘికాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి, విద్యాభివృద్ధి జరగదనే సంగతి ప్రజానీకం గుర్తించారు. ఆగుర్తింపును ఈశాసనసభలో మనవిచేయడం నాయొక్క విద్యుక్తధర్మమని భావించి మనవిచేస్తున్నాను.

ఉద్యోగులకు జీతాలుయిస్తే 4 కోట్ల రూపాయల ఖర్చు అవుతాయని Pay Committee ఖర్చులలో చూపించారు. 3 కోట్లు కావచ్చునని బ్రహ్మానందరెడ్డి గారు budget లో చెప్పారు. 3½ కోట్లు కావచ్చునన్నారు. లెక్కలలో 3 కోట్లు అన్నారు వివరాలలోకిపోయి పరిశీలిస్తే 2½ కోట్లే అవుతుందని తేలుస్తారని నాకు విశ్వాసం ఉన్నది. ఉపాధ్యాయులకు జీతాలుయిస్తే 3 కోట్లు రూపాయలు అవుతుందని బ్రహ్మానందరెడ్డిగారి ఉవాచనే ప్రాతిపదికగా తీసుకుంటే మూడుకోట్లు కావడానికి ఏమాత్రం వీలులేదు. ఈనాడు ఉన్నటువంటి scale ను Pay Committee సూచించిన scale ను గంటల తరబడి కూర్చుని మాకు ఉన్నటువంటి mathematical విజ్ఞానాన్నంతా ఉపయోగించి లెక్కవేసి చూస్తే చివరకు కోటి, కోటిన్నర కంటె ఏమాత్రం ఎక్కువ ఖర్చు రాదని స్పష్టంగా తేలింది. ఈ సందర్భంలో ఒక ఉదాహరణ చెబుతాను. Registrar of Births, Marriages and Deaths అనే office లో ఒక ప్యూన్, ఒక attender, ఒక L. D. C., ఒక U. D. C. నలుగురే ఉన్నారు. Pay Committee recommendation ప్రకారం వాళ్ళకు న్యాయంగా పెరగవలసింది 162 రూపాయలు. కాని ప్రభుత్వం,

వారు average ను లెక్కవేశారు. మొత్తం ఈ స్కేళ్ళలో వచ్చేటటువంటి cost ను రాబోయే స్కేలులో వచ్చేటటువంటి cost ను రెంటింటిని కలిపి average న తీసిన లెక్కల సరితంగా 162 రూపాయలు రావలసినటువంటి లబ్ధం 750 వచ్చింది. ఒక department లో నలుగురు ఉద్యోగస్థుల జీతాలు 162 రూపాయలు పెరుగుతాయనుకుంటే 750 రూపాయలు అని ప్రభుత్వంవారు లెక్క చూపిస్తే ప్రభుత్వానికి లెక్కలు లేవో, లెక్కలు రావో, లెక్కలు తీసి ఒప్పచెప్పేటటువంటి విద్య లేదో. ఏమని చెప్పాలో అర్థంకావడం లేదు. దీనికి సంబంధించి మరొక ఉదాహరణ తెలియజేయుట అవసరమనుకుంటాను.

Board of Revenue లో 450 మంది N. G. O లు వున్నారు. కొత్త స్కేల్సు ప్రకారం వారికొరకు 60 వేల రూపాయలు అదనంగా ఖర్చు కావలసి వుంటుంది కాని Pay Committee report లో మాత్రం 1,34,330 రూపాయలు అదనంగా అవుతుందని పేర్కొన్నారు. ఇవి ఆ ఉద్యోగులు పనిచేసే కాలానికా, ప్రస్తుతానికా! ఇంక ప్రభుత్వపు లెక్కలకు మా లెక్కలకు ఖచ్చిత వుండదా! దీనిలో సిద్ధాంత విభేదమేమైనా వుందా? ఈ విషయాలనుగూర్చి ఉద్యోగులతో ప్రభుత్వం ఎందుకు సంప్రదించదు? ప్రభుత్వం బాధ్యతతో యీ సమస్యను పరిష్కరించడానికి పూనుకోవడంలేదు.

కొత్త స్కేల్సువలన ప్రభుత్వోద్యోగులు ఎంతో నష్టపడతారు. ఇదివరకు వున్న ఉద్యోగుల జీతాలను తగ్గించడం లేదుగదా! కొత్తగా వచ్చేవారికి మాత్రమే యీ స్కేల్సు వర్తిస్తాయి అనే వాదనవున్నది. కొత్తగా వచ్చేవాళ్లు ఉద్యోగాలు దొరకక పొట్టచేత్తో పట్టుకొస్తారు గనుక వారికి ఎంత యిచ్చినా పరవాలేదని ప్రభుత్వం అభిప్రాయమా? చదువుకుంటున్నవారు అనేక ఆశలు పెట్టుకుంటారు. దీని వలన వారందరికి అన్యాయం చేసినట్లే అవుతుంది. ఈ సందర్భంలో ప్రత్యేకంగా కాబినెట్ లోని తెలంగాణా మంత్రులతో నేనొక సవాల్ చేయదలచుకున్నాను శ్రేయోరాజ్యములో సామ్యవాద సమాజ నిర్మాణమునకై ప్రయత్న మొనరించుచున్న యీ సమయములో వున్న స్కేల్సు తగ్గించి, ఆదాయాలు తగ్గించి కొత్త స్కేల్సు తీసుకొస్తున్నాం అని చెప్పడం ఆంధ్ర ప్రదేశానికి అన్యాయం చేయడమే నని మనవిచేస్తున్నాను భారతదేశముయొక్క జాతీయాభివృద్ధికి తప్పక నిరోధకమవుతుంది గనుక యిందుకు నిరసనగా యీ సమయములో తెలంగాణా మంత్రులు వెంటనే రాజీనామా యిస్తారా అని అడుగుతున్నాను. బహుశా దీనికి యీ విధముగా జవాబు రావచ్చు. "బడ్జెటు బాగుగనే వున్నది ఇందులో ఆందోళన పడవలసినది ఏమీలేదు బడ్జెటు బ్రహ్మానందంగానే వుంది" అని. కాని, కాసులులేని బ్రహ్మానందం మాకు అవసరం లేదు. కాసులు వుంటేనే యీనాడు దేశం బాగుపడుతుంది Pay Committee సిఫార్సులగురించి ప్రభుత్వం పునరాలోచించాలి. వెంటనే

Pay Committee ని తిరిగివేయాలి. ప్రతిపక్షంపై నిందలు వేయనవసరంలేదు. ఉపన్యాసాలు చేసేటప్పుడు అనేక విషయాలు మాట్లాడుతాము. కాని ప్రభుత్వం తలపెట్టే నిర్మాణ కార్యక్రమాలకు మేము యిస్తున్న సహకారాన్ని ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకొనండి. ఈ రాష్ట్రంలో కమ్యూనిస్టు ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి చేస్తుందని మేము ఎప్పుడు అనలేదు. కాంగ్రెసు ప్రభుత్వ హయాములో కూడ కొన్ని సమస్యలు పరిష్కరింపబడి, ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందవలయుననే దృష్టితో మేము సహకార హస్తాన్ని అందిస్తున్నాము. దీనిని స్వీకరించకుండా యిష్టం వచ్చినట్లు నిరంకుశంగా వ్యవహరిస్తే ఎట్లా? ఎన్నేళ్ళు యీ విధముగా పట్టాలు తప్పిపోతారు? ఈ విషయాన్ని ఆలోచించవలసిందని మంత్రివర్గాన్ని హెచ్చరిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ పి. రామాచార్లు (ధర్మవరం-జనరల్). అధ్యక్షా. ఈనాడు బడ్జెటుపై చర్చ జరుగుతున్నది. చెప్పినదే మరొకసారి చెప్పవలసి వస్తుందేమో! 41 కోట్ల రూపాయలు యీసంవత్సరపు బడ్జెటు అంటే ఊహింపరానిదిగా వుంది. నేను యింతకుముందు లెక్కవేసి చూశాను. బరహంపురంనుండి బళ్ళారివరకు మొత్తం ఆంధ్రదేశం వెయ్యిమైళ్లు వుందనుకుందాం. బడ్జెటులోని మొత్తం అంతా రూపాయి నాణెలుగా మార్చి యీ వెయ్యిమైళ్లు పరిస్తే 40 పర్యాయాలు వరుసలు తిరుగును. లేక దినమునకు వెయ్యిరూపాయలవంతున ఖర్చుపెడితే రెండువేల మున్నూటి సంవత్సరాలకు సరిపోతుంది.' అలెగ్జాండరు పుట్టిననాటనుండి యిప్పటివరకు. దినమునకు వెయ్యిరూపాయలు ఖర్చుపెడితే యింత మొత్తం అవుతుంది. 'ఇంత డబ్బు మనం ప్రతియేడు ఖర్చుపెడుతున్నాం' అని అనుకుంటుంటే నాగుండె దడదడలాడుతున్నది. ఇంత ఖర్చుపెడుతున్నందువలన లాభమేమైనా కలుగుతుందా అంటే ఎంతలాభం కలుగుతుందో నాకు సుబోధకం కావడంలేదు. అయితే ప్రాజెక్టులు మొదలగు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నవి. జరగక పోవడం లేదు. ఇన్నికోట్ల రూపాయలు ఖర్చుకావడం కొరకు యీనాడు మనం ఓటుచేస్తున్నాం. బాగుగానే వున్నది. లైట్లక్రింద వెలుతురులో ఖర్చుని మనమీ విషయం ఆలోచిస్తున్నాం. లైట్ల వలన రాత్రి పగలు ఒక్కటిగనే వున్నది యిక్కడ. ఈడబ్బు అంతా యిక్కడ ఒక్కచోటనే ఖర్చు కాదు. ఆంధ్రదేశంలోని యిరవై జిల్లాలలోను ఖర్చుఅవుతుంది. ఈదేశంలో ఎక్కడ ఎంత ఖర్చుకావలసివుంది? ఎవరికి అవసరాలు వున్నాయి? అనే విషయాలు మనం చూడకుండా యీ బడ్జెటు మంజూరు చేస్తున్నాం. గత నాల్గు సంవత్సరాలుగా మనం శాసనసభ్యులుగా వుంటున్నాం. ఒక్కసారికూడా సభ్యులకు ఆంధ్రదేశమంతా చూడడానికి అవకాశం కల్పించలేదు ఈప్రభుత్వం. ఇక్కడ ఖర్చుని ఏమీ తెలియకుండా గుడ్డిగా మాట్లాడడం జరుగుతున్నది. దేశంలో ఏప్రదేశంలో ఏమి జరుగుతున్నది? ఆయాప్రదేశాల అవసరా లేట్టివి అనే విషయము గమనించడం

లేదు. అందువలన శాసన సభ్యులందరూ ఆంధ్రదేశాన్నంతా ఒక్కసారి చుట్టిరావ డానికి ఒక రైల్వే ఎక్కుట్ యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పార్ల మెంటులో ఆవిధముగా ఇచ్చే సాంప్రదాయంవుంది బహుశా రైల్వేలు పార్లమెంటు కు సంబంధించినవి ప్రశ్నరావచ్చు మనకు డబ్బులేదు అనవచ్చు. ఇందుకు కేంద్ర ప్రభుత్వంకొంతభాగం భరించవలసిన ప్రదేశములకు పోగలరు. రాష్ట్రప్రభుత్వం కొంతభాగం భరిస్తే శాసన సభ్యులుకూడా కొంతభాగం భరిస్తారు. ఇంక ఆంధ్రదేశం నలుమూలలు ఒక్కసారి చుట్టి చూచే అవకాశం లేనేలేదా! ఈ అవకాశాన్ని కల్పించ వలసిందిగా ప్రభుత్వాన్ని మరొకసారి కోరుతున్నాను.

తపాలా విధానమును గురించి ఒక విషయం యీ సందర్భములో చెప్పవలసి యున్నది. ఢిల్లీనుండి బెంగళూరుకు ఒకరోజులో తపాపోతే హైదరాబాదునుండి అనంతపురమునకు మూడునాళ్ళు పడుతున్నది. ఎరామున లండన్‌కు జాబువ్రాశాడు. ఆరునాళ్ళల్లో బదులువచ్చింది? ఢిల్లీనుండి అనంతపురమునకు మూడునాళ్ళుపడు తున్నది. ఇక్కడనుండి అనంతపురం పోవాలంటే కాలము పడుతున్నది. ఇదేమి తపాలా విధానము? దీనికి కారణమేమిటో నాకు అర్థం కావడంలేదు. ఇది మనరాష్ట్ర ప్రభుత్వమునకు సంబంధించిన subject కాకపోయినా కేంద్రం పార్లమెంటుతో యీ శాఖా మంత్రిగారు సంప్రతించి యీవాళ post చేస్తే 24 గంటలలోపల ఆంధ్రదేశము లోని 20 జిల్లాల పట్టణములకును చేరే విధముగా ఏర్పాటు చేయించవలసిందిగా కోరుచున్నాను.

మూడవ విషయం తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ మున్నది హైదరాబాదునుండి తిరుపతి వెళ్ళవలసి వుంటే ఎన్నో రైళ్లలో, బస్సులలో ప్రయాణం చేయవలసి వస్తున్నది ఎన్నోచోట్ల రిజర్వు చేయించుకొనవలసి వస్తున్నది. నేరుగా హైదరాబాదునుండి తిరుపతికి ఒక రైలును వేయడానికి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నించడం లేదు. దీని విషయమై కేంద్రాన్ని ఎందుకు వత్తిడిచేయుటలేదు తిరుపతికి రైలుమార్గం వుంది. కొత్తగా రైలు మార్గం వేయ నవసరం లేదు. నేరుగా చిత్తూరు నుండి హైదరాబాదుకు కలుపవచ్చుగదా! రంగ నాథ మొదలియార్‌గారు యిక్కడికి రావడానికి ఎంతో కష్టపడవలసి వస్తున్నది. అందుకోసమే వారు త్వరగా మార్పును చేరవలయునని ప్రయత్నిస్తున్నారు. అందు వలన ప్రభుత్వం యిప్పటికైనా ఈ సౌకర్యం కలిగించుటకు తగిన ప్రయత్న మొనరించవలసిందిగా కోరుతున్నాను.

మా జిల్లా అంతా క్షామప్రదేశం. రాయలసీమ రాళ్లసీమ అని అందరకూ తెలుసు. దానికికొన్ని ప్రాజెక్టులు కడుతున్నారు. ఆ ప్రాజెక్టులవలన నీరు కొంత ప్రదేశానికి పారుతుంది. మరికొంత ప్రదేశానికి పారదు. ఎల్లకాలము నీరు పారక పోవడము, రెమిషన్‌కు, తక్కావీ వసూళ్ల వాయిదాలు కోరడమేనా మా బ్రతుకు?

ఇదేవిధముగా ఎల్లకాలము వుంటే ఆంధ్రరాష్ట్రము వస్తేనేమి? రాయలసీమ రాష్ట్రం వస్తేనేమి? "రామునిరాజ్యం వస్తేనేమి రావణరాజ్యం వస్తేనేమి; రాగులు విసరుకోవడం తప్పలేదు" అన్నదట ఓ ముసలమ్మ. ప్రజలలో ఇటువంటి అభిప్రాయం వ్యాపిస్తుందేమోనని నా అభిప్రాయం. దానికితోడు మైసూరు రాష్ట్రమువారు మాకు నీరురాకుండా విగపడుతున్నారు ఈ విషయం ఎన్నోసార్లు శాసనసభలో చెప్పడం జరిగింది వారితో correspondence జరుగుతున్నదని అన్నారు. పైనుంచి మాకు నీరు రావలసియున్నది. ఆనీరు రాకుండా అరికట్టి యిదివరకు చేసుకున్న ఒడంబడికలకు భంగంగా వారు ప్రవర్తిస్తున్నారు. పరిస్థితి తీక్షణంగా మారేట్లు మనమేమీ వ్యవహరించుటలేదు వారు పెట్టే conditions అన్నింటినీ ఒప్పుకుంటున్నాం. మన గ్రామాలు ఎన్నిపోయినా ఊరుకుంటున్నాం మైసూరువారికి బళ్లారిని చేతులారా అప్పగించేస్తిమి మనకువచ్చే నీటిని రాకుండా వారు అరికట్టడం ఏమిన్యాయం? దీనినిగురించి మనం గట్టిగా దబాయించి అడగకపోతే ప్రయోజనం లేదు దీనికి సంబంధించి నిన్న ఒక conference జరిగింది విశేషాలు సూక్ష్మంగానే పేపర్లో వచ్చాయి నీటిని క్రిందికి రాకుండా అరికట్టడం ఏమిన్యాయం? మనమంతా ఒక దేశంలో వుంటున్నాం. రాష్ట్రాలు వేరువేరు స్వతంత్ర రాజ్యాలు కావు కావలయునంటే నీటమునుగు గ్రామాలకు పరిహారంగా వారికి మా గ్రామాలు వదియిస్తాం, వారి గ్రామాలేమి యివ్వనక్కరలేదు. తెలుగు మాట్లాడే గ్రామాలు వారు యివ్వకపోయినా కన్నడ మాట్లాడే గ్రామాలు మేమిస్తాం. బ్రతికే ఆధారం లేకుండా నీటిని అరికట్టడం న్యాయంగాలేదు. దీనికొరకు ప్రయత్నించవలసిందిగా యీ సభాముఖాన ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను ఇటువంటి దరిద్రదేశంలో ఉన్నప్పటికీ అక్కడికి electricity supply చేస్తే కొంత ఉపయోగం ఉన్నది. మా జిల్లాలో ఎక్కువగా బావులపల్ల సేద్యం జరుగుతున్నది. మా జిల్లానుంచి ఒకకోటి 75 లక్షల ప్రణాళికలు ప్రభుత్వానికి వచ్చాయి. ఎప్పుడు ఎవరు ఎవరినడిగినా అవి గవర్నమెంటు మంజూరు కొరకు ఉన్నాయి. అంటారు. ప్రభుత్వంలో ఉంటే ఏమిలాభం? ఏమీ పని జరగడంలేదు. 71 కోట్ల రూపాయలు మన ప్రభుత్వం ఖర్చుచేసే సందర్భంలో .... ఒకకోటి డెబ్బది అయిదు లక్షల రూపాయల ప్రణాళికలు pending లో ఉన్నాయి కనుక ఇంకా కొంతడబ్బు అప్పుచేసిగాని, మరేఉపాయం చేతగాని దరిద్రదేశం అయిన రాయలసీమను బాగుచేయించాలి. అక్కడ నీటికి బావులే శరణ్యం. భూగర్భంలో ఉండేనీటిని పైకి ఎత్తడానికి కావలసిన విద్యుచ్ఛక్తిని సప్లయి చేయవలసి యున్నది ఇట్టి సహాయం చేయకుండా నీరుపారేచోటు వడ్డీ, లాభం గిట్టుతున్నదని preference ఇస్తున్నారేమో తెలియదు మమ్ములను ఇతర ప్రాంతాల వారితో సమానంగా చూడడంకూడ ధర్మంకాదు. మా ప్రాంతంలోని రైతులు కష్టపడి పనిచేస్తున్నారు. చక్కగా నీరు ప్రవహించే గోదావరి ప్రాంతంలో పంటలు

పండించటం అంత కష్టంకాదు. మేము భూమిగర్భంలోని నీటిని పైకి తోడవలసి యున్నది. ఇటువంటి సందర్భంలో కొంచెం ఉదారంగా electricity ఇవ్వడానికి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నించకూడదు? ఇప్పుడు కాకపోతే ఇక ముందైనాసరే విశాల దృష్టితో రాయలసీమకు మేలు కలిగిస్తారని అనుకొంటున్నాను.

మా దేశంలో వేరుసెనగ పండుతుంది. రైతులకుగాని, వ్యాపారులకుగాని దీని మీదనే కొంచెం డబ్బు వస్తోంది. ఈమధ్య దానికి కూడ ఒక చిక్కు కల్పించారు. ఏదేశంలో అయినా ఒక పదార్థం మీద ఒక్కసారి మాత్రమే పన్ను వేయాలని ఉన్నది. కాని అక్కడ సెనగకాయ మీద పన్ను వేస్తున్నారు. నూనెగా మార్చిన తరువాత కూడ sales tax వేస్తున్నారు. ఇది అక్రమం. పూర్వము నూనెమీద పన్ను rebate ఇచ్చేవారు. ఇప్పుడు రెండుసార్లు పన్నులు వేస్తున్నారు.

*(Smt. T. Lakshmikanthamma in the Chair)*

కాయమీద, నూనెమీద కూడ పన్నులు వేస్తున్నారు. రెండవసారి వేసే పన్ను మిల్లర్స్ పైన పడుతుందికదా అంటారు. అయితే మిల్లర్స్ పన్నులు తాము యిస్తారా? ఆ భారం రైతు మీదనే పడుతున్నవి. 6 రూపాయలకు మణుగు కొనేచోట 5½రూపాయిలకే కొంటారు. దీనిని గురించి యీ మధ్య ఒక బిల్లును కూడ ప్రభుత్వము ప్రవేశపెట్టినది. కడపట కొనుగోలు దారుపై పన్నులు వేయాలని amendment వస్తున్నది. Rebate ఇచ్చే పద్ధతి ఎందుకు పోగొట్టినారో తెలియదు. Double taxation ఎందుకు వేయాలి. ఈ విషయాలు ప్రభుత్వం గమనిస్తే మంచిదని ప్రార్థిస్తున్నాను.

శ్రీ డి. హనుమంతరావు (జగిత్యాల): అధ్యక్షా, 1959-60 సంవత్సరపు బడ్జెటు ప్రతిపాదనల గురించి యిప్పుడు విపరంగా చెప్పడం కష్టం. అయినా దాని features గురించి క్లుప్తంగా కొన్ని విషయాలు చెబుతాను. 1958-59, 1959-60 సంవత్సరాలలోని బడ్జెటుల అంకెలను పరిశీలించి చూస్తే ఇప్పుడు శాస్త్రీయమైన విమర్శకు అవకాశం ఉండదనే భయం ఉన్నది. 1958-59 లో ఆంధ్రప్రాంతానికి deficit budget గాను, తెలంగాణా ప్రాంతానికి surplus budget గాను రూపొందించారు. వివిధ పద్దులకు చేసిన allotments గురించి విమర్శనాత్మకంగా చెప్పే అవకాశంలేదు కనుక స్థూలంగా కొన్ని పద్దులకు కేటాయించిన డబ్బును గురించి చెబుతాను.

మొట్టమొదట యీ బడ్జెటులోని అంకెలు రూపొందించడంలో ఒక సమగ్రమైన మంచి ఆలోచనతో మన పరిస్థితులకు, అవకాశాలకు అనుకూలంగా చేయలేదని—ఇది less thought out estimates అని నేను అభిప్రాయ పడుతు

న్నాను ఇంతకంటే ఎక్కువగా దీనిని గురించి చెప్పే అవకాశం లేదని భావిస్తున్నాను.

ఈ బడ్జెట్ ఎస్టిమేట్సుతోపాటు గౌరవనీయ మంత్రిగారి ఉపన్యాసం ఉన్నది. ఆ ఉపన్యాసం చాలా నిరుత్సాహాన్ని కల్గించేది మాత్రమేగాక నేటి ప్రధాన సమస్యల గురించి ప్రభుత్వం బాధ్యతతో ఏమి చేయబోతున్నదో తెలియజేయబడలేదు. అంతే కాక ఆహార సమస్య, సర్వీసెస్ ఇంటిగ్రేషన్ సమస్య, laws integration సమస్య, Prohibition — మున్నగు వాటి విషయంలో మనం ఏ stage లోకి వచ్చామో చెప్పలేదు. వాటిని re-orientate చేసే సందర్భంలో పద్ధతు లేమిటో కూడ సూత్రప్రాయంగానైనా వారి ఉపన్యాసంలో సూచించలేదు. మంత్రిగారు వారి ఉపన్యాసంలోని మొట్టమొదటి భాగంలోనే చాల తృప్తిపడినారు నేటి స్థితిలో orderly Government ను establish చేసుకున్నాము కదాయని వారు complacent mood లో ఉన్నట్లు బోధపడుతున్నది. ఈ రెండు సంవత్సరాల లో మన రాష్ట్రంలో ఏర్పడిన అతిక్లిష్టతర సమస్యలను ఎదుర్కొనడంలో, పరిష్కరించడంలో మన ప్రభుత్వంవారు గొప్ప statesmanship ను ప్రదర్శించలేదు. తెలంగాణాలో, ఆంధ్రప్రాంతంలో కూడ regional feelings రేకెత్తించబడ్డాయి. Emotional integration కు అవకాశం కల్పించిందని చెబుతున్నాను ఈ పరిణామానికి నేటి ప్రభుత్వపాలసీ, తీసుకొనే చర్యలే దారితీశాయని చెప్పడానికి నేనేమీ సంకోచించడం లేదు.

Land reforms గురించి ప్రభుత్వంవారు యీ మధ్య ఒక బిల్లు తెచ్చారు. ఇదివరకు హైదరాబాదులో ఉన్న శాసనమును అమలు చేయకుండానే, దానిని కుంటు పరచి దానికి భిన్నంగా యీ బిల్లును సమోదు పరిచారు. ఇదివరకునుంచి ప్రజలు పెట్టుకొన్న ఆశలు ఫలించడంలేదు, వారి సమస్యలు పరిష్కారం కావడంలేదు. Nationlisation of transport లో ప్రభుత్వం అవలంబించే విధానంలో కూడ discriminative policy కనబడుతున్నది. వారు పక్షపాత వైఖరిని రుజావు చేసుకొన్నారని గట్టిగా చెబుతున్నాను. మన రాష్ట్రంలో law and order విషయంలో ఏర్పడుతున్న తీవ్రపరిస్థితులు చూస్తే ప్రభుత్వం interference ఎక్కువగానున్నట్లు తెలుస్తుంది. ఇక పౌరుల జీవితమే దుర్భరమై పోతున్నది, Property కి గాని life కు గాని security లేదని ప్రజలు బాధపడుతున్నారు. Prohibition అమలు చేయడంలో ఆంధ్ర ప్రాంతలోను, తెలంగాణా ప్రాంతం లోను పోలీసులు మరి political executive యొక్క, జోక్యంవల్ల ఏ విధంగా సక్రమంగా పనులు చేయలేక ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఈ బీభత్సం ఆంధ్రప్రదేశ్‌లో పెరిగిపోతున్నది. అంతేకాకుండా యీ రోజు ప్రధానంగా ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోవుచున్నవి. గ్రామాలలోనే కాకుండా పట్టణాల

లో నివసి[illegible] వారికి కూడా కొనుగోలు శక్తికి మించిన ధరలు పెరిగిపోవుచున్నవి ధర[illegible] control చేయుటకుండా ధరలు పెంచే పద్ధతి గవర్నమెంటు policy వున్నది. [illegible] విధిగా నిస్పృహ కలిగించుచున్నది. రాబోయే సంవత్సరములో మన రాష్ట్ర స్వరూపము ఆర్థికముగాను, సాంఘికముగాను ఇతరత్రా ఏ విధముగా వుంటుందో కొంచెము కూడా ఈ బడ్జెటులో గోచరించడంలేదు. యీ బడ్జెటులోని అంకెలు, [illegible] చాల నిరుత్సాహకరముగా వున్నవి. ప్రభుత్వమువారు ఏ a [illegible] నుతన్నారో అది చాల ప్రమాదకరమైనది రెండు మాటలలో నా [illegible] ముగిస్తాను. ఒకవైపు taxation పెరుగుచునే వున్నది. రెండవవైపు ప్రాజెక్టులలో అక్రమము, అవినీతి విపరీతముగా డబ్బు ఖర్చుపెట్టడము ఇవి కూడా Estimates Committee report లోను Accounts Committee report లోను ఋజువైనవి. ఈ అక్రమపద్ధతివల్ల ప్రజల మీద భారముపడి జీవనము దుర్భరమైందని నేను మీతో గట్టిగా మనవి చేస్తున్నాను. N.G.Os ను గురించి నేనొక విషయాన్ని మనవి చేస్తున్నాను. ఈ Pay Committee సిఫార్సులు ఆ ఉద్యోగులకు సంతృప్తికరముగా వున్నవా? లేవా? వారు తీసుకున్న step సక్రమమైందా, కాదా, అని మనము విమర్శ చేసుకోవచ్చును. కాని యీరోజు ఒక stage ఏర్పడింది ఉద్యోగులకు నిస్పృహ కల్గించబడింది. వారన్ని మార్గాలు exhaust చేసిన తర్వాతనే యీ రోజు token గా పనిని మానుకోవలసిన దినము ఏర్పడింది ఈ సందర్భంలో అంతకు పూర్వమే మేము మా అసంతృప్తిని వెల్లడించాము దీనితోబాటు మరల నేను ప్రభుత్వ వైఖరిపట్ల నిరసనను తెల్పుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ యన్. నారాయణప్ప (గుత్తి—జనరల్): అధ్యక్షా, నేను ఆర్థిక మంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ప్రతిపాదించిన బడ్జెటును అందులో కనబరచిన పద్దులను సమర్థిస్తున్నాను. వారు న్యాయశాస్త్ర ధురీణులు. ఆర్థిక శాస్త్రాన్నికూడా చక్కగా అర్థము చేసుకొని యీ 59-60 సంవత్సరానికి బడ్జెటును చాలా సమర్థనీయంగా సవరించి దేశానికి అవసరమైన కార్యాలను దృష్టిలో వుంచుకొని బడ్జెటును తయారుచేసినారు. అందులో సందేహములేదు ఇపుడు ప్రతిపక్షము తరఫున కాని లేక ఇటు ప్రభుత్వ పక్షాన కాని సభ్యులు కొన్ని సూచనలు చేశారు. వాస్తవంగా ఆనాడు రాష్ట్రంలో విశాలాంధ్ర ఏర్పడిన తర్వాత కాని యీ ప్రభుత్వంవారు వ్యవసాయరంగంలో కాని విద్యావిషయములో కాని వైద్యవిషయములో కాని అభివృద్ధి చూస్తే అనన్య సామాన్యమైన మార్పులు కలుగజేసి దేశానికి ప్రజలకు అవసరమైన కార్యాలు సాధించినారు. ఇది గమనించని కొందరు సభ్యులు ఇంకనూ విమర్శిస్తూవుంటే ప్రభుత్వం ఏమి చేస్తుంది? ఈ విషయంలో చాల విచారము కలుగుచున్నది. వ్యవసాయరంగంలో చూస్తే నాగార్జున ప్రాజెక్టులాంటి బ్రహ్మాండమైన ప్రాజెక్టులను

నిర్మించుకుంటున్నాము. ఇది రాయలసీమలో ప్రధానమైనటువంటి తుంగభద్రా ఎగువ కాల్వ అని అందరికి తెలిసినదే. ఈ తుంగభద్ర ఎగువకాల్వ విషయములో కర్నూలులో జరిగిన అసెంబ్లీ సమావేశాలలో అప్పుడు ప్రతిపక్ష నాయకుడుగా వున్నటువంటి నాగిరెడ్డిగారు రాయలసీమకు సంబంధించిన ఎగువకాల్వను త్రవ్వాలంటే మరల కల్లు సారాయి అంగళ్ళు పెట్టించి వాటిద్వారా వచ్చే ఆదాయముతో యీ ఎగువ కాల్వను త్రవ్వించాలని చెప్పిన ఉదంతము లేకపోలేదు. Planning Commission ద్వారా కాని కేంద్రప్రభుత్వముద్వారా కాని వచ్చిన ఆదాయముతో నాగార్జున సాగర్‌లాంటి పెద్ద ప్రాజెక్టులను కట్టించాలని ఆనాడు చెప్పినారు. ఐతే ఇప్పుడు రాయలసీమ జిల్లాలలో కమ్యూనిస్టుపార్టీ తరపున నాగిరెడ్డిగారు సంచారముచేస్తూ తుంగభద్ర ఎగువకాల్వను తామే సాధించినట్లు దానికి తామే కృషిచేసినట్లు తమ పార్టీ సభ్యులు ఆ ఖ్యాతిని కీర్తిని సంపాదించుకోవాలనే దృష్టితో ప్రచారము సాగిస్తున్నారు. వారా మాదరిగా ప్రచారము చేసుకుంటే మాకొచ్చిన నష్టము, కష్టము ఏమి లేదు. అయితే జరిగిన చరిత్రను తమద్వారా వారికి మనవి చేస్తున్నాను. అనవసరమైన మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు ప్రజలు తెలుసుకొన్నారు. ఈ తుంగభద్ర ఎగువ కాల్వకొరకు ఎన్ని సంవత్సరాలుగా మన ఆంధ్ర ప్రభుత్వముకాని, మద్రాసు రాష్ట్రంలో వున్నపుడు రాయలసీమ Development Board కాని, అందులో ముఖ్యంగా ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు కష్టపడి అహర్నిశలు అందుకు పోరాడి కేంద్ర ప్రభుత్వములోవున్న పెద్దలలో ఘాటుగా మాట్లాడి దానిని సాధించడానికి ఎంత కృషి చేశారో చరిత్రే ఋజువు చేయగలదు. ఈ తుంగభద్ర ఎగువకాల్వను రెండు భాగాలుగా చేసినారు. దానిని కేంద్రప్రభుత్వమువారు ఆమోదించారు దానిని అమలుపరుస్తూ బడ్జెటులో 56లక్షల రూపాయిలు కేటాయించినారు. అవసరమైతే ఇంకా 30 లక్షలు ఖర్చుపెట్టడానికి మేము ఏర్పాట్లు చేస్తున్నామని ఆర్థికమంత్రిగారు సెలవిచ్చారు. ఇంకొకటి మనవి చేసేదేమిటంటే యీ ఎగువకాల్వను రెండు భాగాలుగా విభజించి దాదాపు 26 కోట్ల రూపాయలుఖర్చు పెట్టదలచుకొన్న ప్రాజెక్టును యీ విధంగా మందకొడిగా సాగించే దాని కంటే ప్రత్యేకమైనకృషిచేసి కేంద్ర ప్రభుత్వమునుంచి కనీసము రెండు కోట్లైనా సంపాదించి యీ సంవత్సరానికి డబ్బు కేటాయించి కార్యక్రమమును జరిపిస్తే యీ క్షామ ప్రాంతంలో శీఘ్రముగ నీరు పారడానికి అవకాశముంటుంది. పంటలు అధికముగా పండించి నేడు దేశాన్ని కలవరపెట్టుచున్న ఆహార సమస్యను పరిష్కారము చేయడానికి వీలుపడుతుంది. యీ విషయంలో ముఖ్యమంత్రిగారు ఆర్థికమంత్రిగారు గట్టిగా కృషిచేసి సాధించాలని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. వారింతవరకు తుంగభద్ర ఎగువకాల్వకు నాగార్జున సాగర్‌లాంటి పెద్ద ప్రాజెక్టులకు కృషిచేసి సాధిం సందులకు వారిని అభినందిస్తున్నాను.

విద్యావిషయంలో తిరుపతి యూనివర్శిటీని తిరుపతి వెంకటేశ్వరుల పాదాల క్రింద సృష్టించారు. తర్వాత వైద్య విషయంలో ప్రతి తాలూకా కేంద్రములోనూ కూడా ప్రభుత్వపు Hospital పెట్టి డాక్టర్లను అక్కడ కావలసిన మందుల విషయమై వ్యవహారము జరుపు చున్నారు. అయితే పల్లెప్రాంతాలలోని ప్రజానీకానికి వైద్య సౌకర్యము తక్కువనేది వాస్తవమైన విషయము ఆ విషయంలో మన బ్రహ్మానంద రెడ్డిగారు హోమియోపతి, నేచురోపతి వైద్యవిధానాలను అక్కడ అమలు పర్చడానికి శ్రద్ధ తీసుకొని వారికి కావలసిన వైద్యసౌకర్యాలు కలుగజేస్తానన్నారు. ముఖ్యంగా మా అనంతపురము జిల్లా వెనుకపడిన ప్రాంతము. మెట్ట ప్రాంతము కూడా. ఈసంవత్సరము విద్యుచ్ఛక్తికి కేటాయించిన మొత్తము చాల తక్కువ. Electricity అన్ని ప్రాంతాలలోను చాల అవసరమైనటువంటిది. ఇది ముఖ్యంగా బావులక్రింద సేద్యముచేసే రైతులకు అవసరమైనది. 'గుత్తి ఉరవకొండ, రాయదుర్గము, కళ్యాణదుర్గము తాలూకాలలో బావులక్రింద సేద్యము చాల ఎక్కువగా జరుగుతుంది. అక్కడిరైతులకు ఇపుడు విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో allotment చాల తక్కువగా యిచ్చినారు అదెంతమాత్రము చాలదు. కనుక ఎక్కువ allotment చేసే పద్ధతి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. అదీ కాకుండా మాప్రాంత మెపుడు కాటకమునకు గురిఔతుంది. దారుణమైన పరిస్థితులు ఏర్పడినవి. తెల్లజొన్న. ప్రత్తి ముంగారి పంటలు ఇతర cash crops పూర్తిగా పోయినవి. అక్కడున్న రైతులు చాల బాధలకు గురిఅవుతున్నారు. మన గవర్నర్‌గారిటీవలనే ఆ ప్రాంతాలను చూచి వచ్చినారు. రైతులు గ్రామాల నుంచి వేనకువేలుగా వచ్చి వారికి విజ్ఞప్తులు చేశారు. ముఖ్యమంత్రిగారిని ఆర్థిక, రెవెన్యూ శాఖల మంత్రులనుకూడా యీకాటక పరిస్థితులను రూపుమాపడానికి వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా కోరినాము. నాలుగురోడ్ల మరమ్మతుకుగాను లక్షరూపాయలు అపుడే మంజూరు చేసినారు. అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అయితే ఇది ఏమాత్రము చాలదు. అక్కడున్న రైతాంగానికి తృప్తి కల్గించడానికి భూమిశిస్తు surcharges మొదలైనవి మాఫీచేసి త్రాగేనీళ్ళకు కష్టంగా వుండే ప్రాంతాలకు నీటివసతి కల్గిస్తూ తక్కావీ ఋణాల వసూళ్ళను నిలుపుదలచేసి వెంటనే వారికి తక్కావి ఋణాలు విరివిగ ఇచ్చి పశుగ్రాసమునకు మంచినీటి supply కొరకు తగిన ఏర్పాటులు చేయుమని మనవి చేస్తున్నాను. రోడ్లమరమ్మత్తుల విషయములో మా నియోజక వర్గములో చాల ఆలస్య మగుచున్నది. కరువులు సంప్రాప్తించిన కాలములో వేసిన రోడ్లు మరమ్మత్తులులేక అట్లాగే నిలిచిపోయినవి. 3, 4 సం॥లుగా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తూనే వున్నాము. కనీసము ఒక పద కొన్నివేసి వాటిని మరమ్మత్తుచేయిస్తే బాగుంటుంది పల్లెలకు రాకపోకల సౌకర్యములు కలుగచేసిన వారమవుతాము.

ఇక N. G. O. ల గురించి ఒక సంగతి ప్రభుత్వము మూడు పువ్వులు. ప్రతిపక్షంవారందరు వారిపై సానుభూతిగా సభను విడిచిపెట్టి వెళ్లారు. ఈవిధముగా రాజకీయవాదులు సానుభూతిగా మేము సభనుంచి వెడుతున్నా మనడం అంతా వట్టి బూటకం..... ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తాము, అని చెప్పేబాధ్యతగలవారు ఈవిధమైన ప్రయత్నాలకు తావుయివ్వకూడదని నా ఉద్దేశ్యము. వీలైనంతవరకు N. G. O. లకు సౌకర్యములు కలిగించడానికి ముఖ్యమంత్రిగారిని ఆర్థిక మంత్రిగారిని, అవసరమైన యితర అధికారులనుకలుసుకొని చర్చించవలయును కాని ఈవిధముగ ప్రభుత్వ కార్యకలాపములు స్థంభింప చేయడం న్యాయముకాదు. ఈవుద్యమాన్ని ఉద్యోగస్థులు విరమించాలని, వారికి కావలసిన సౌకర్యములు సంప్రదింపులు ద్వారా పొందవలయునని చెపుతూ విరమిస్తున్నాను.

श्री बानप्पा गाधे ( Makthal Gener ) अध्यक्षजी । अभी हमारे सामने माननीय आर्थिक मत्री श्री ब्रह्मानन्दजी ने जो बजेट पेश किया हे वह ऐसा मालूम होता है कि ब्रह्मा महात्मा है । आगे चलकर देखते हैं तो मालूम होता है कि कांग्रेस की हुकूमत है और यह सजीव रेड्डी साहब की हुकूमत है । यह साफ जाहेर होता है कि डेमोक्रेसी का बुरका पहेन कर डिक्टेटरशिप चला रहे हे ।

मै आपके द्वारा चन्द सूचनाये माननीय मत्रीजी को देना चाहता हूँ । पूरे बजेट को देखने से मालूम होता हे कि न नफा है न नुकसान । बजेट न सरपलस (Surplus) है न डेफिसिट (Deficit) । इससे साफ जाहेर होता है कि हुकूमत को न ता ज्यादा खर्च करने की ताकत है और न जितनी रकम एलाट करते है उसको पूरी तरह से खर्च कर सकती है। बल्कि साल के खतम के वक्त खत्म मार्च पर टेन्डर्स काल करके रकम लेप्स होने का मौका देते है। इससे मालूम होता है कि हुकूमत खर्च करने की ताकत नही रखती। मै तो ऐसा ही समझ रहा हूं । माननीय चीफ मिनिस्टर साहब के पीछे हर वक्त एक गार्ड (Guard) रहता है । यह क्यों रहता है मेरी समझ में नही आता । यह हुकूमत पर खाह-मखाह खर्च क्यो बढाया जा रहा है । वह भी तो प्रजा के प्रतिनिधि हे फिर उनको क्यो डर है । जब उनकी मोटर जाती है तो उसके पीछे एक गार्ड राइफल्स लेकर रहता है। क्या वह प्रजा के प्रतिनिधि नहीं है। इससे तो यह मालूम होता है कि उनकी हुकूमत मे कमजोरिया है, गलतियां हो रही है और चोर की दाढी मे तिनका मालूम हो रहा है ।

आगे चलकर हम देखते हैं तो यह मालूम होता है कि कोआप्रेशन डिपार्टमेट मे काफी करपशन हो रहा है । वहा के सेक्रेट्रीज और अधिकारी मनमाने खाकर सुसाइटीज को खतम करते जा रहे है । मै माननीय मत्रीजी से कहूंगा कि वह ऐसा न होने दे । और इसके रोकथाम की व्यवस्था करे ।

విషయంలో ఒక కమిటీని వేసిందంటే, రైతులమీద అధికంగా పన్నులు పడుతా యనే ధృఢవిశ్వాసం మాకు ఉంది. అదేవిధంగా ఆనాడు అనంతరామన్ కమిటీని వేశారంటే, రైతులపై అధికంగా పన్నులను వేయడానికి ఉద్దేశించినట్లు మాకు తెలుస్తోంది. ఒకవైపు క్రొత్తగా పన్నులేమీ వేయడంలేదని చెబుతూనే, మరొక వైపు ఇంకోరూపంగా రైతులపైన, గ్రామీణ ప్రజలపైన ఎక్కువ పన్నులు వేయ డానికి ప్రయత్నించడం శోచనీయమైన పరిస్థితి అని చెబుతున్నాను, వారికి సహా యం చేయడంపోయి, వారిపైన అధికపన్నులను వేయడం ఏమాత్రం సమంజసంగా లేదు.

తిమ్మారెడ్డిగారు నిత్యమూ రైతులనుగురించి ఏవో చెబుతూఉంటారు. కాని వాటివల్ల ప్రయోజనం ఏమి కలుగుతోంది? ఆంధ్రప్రదేశ్ ప్రధాన వ్యవసాయిక రాష్ట్రం. ఈ విషయాన్ని కేంద్రంతో చెప్పి ఇక్కడి రైతులకు ఉపయోగపడే పథకా లను తయారుచేయించే పరిస్థితి వీరికిలేదు. రైతులకు కావలసిన వస్తువులకు సక్రమమైన ధరలు నిర్ణయించి, అవి వారికి supply అయ్యేటట్లు చేయకుండా వారు పండించే పంటలకు ధరలు నిర్ణయించి ఫలానా ప్రదేశాలలో అమ్మాలని చెప్పే అధికారం కేంద్రానికి ఎక్కడనుంచి వచ్చింది? ఈవిధంగా చేయాలని కేంద్రం బిల్లులను pass చేసినా, వాటిని అనుభవర్చడానికి మన రాష్ట్ర ప్రభుత్వం సిద్ధ మౌతోంది కాని, వారికి ఈవిధంగా చేయడం ఏమిన్యాయం అని అడిగి, సమర్థించు కొనే పరిస్థితిలో మన రాష్ట్ర ప్రభుత్వం లేదు.

ప్రకాశంపంతులు గారి ప్రభుత్వం పతనం కాకముందు రు. 10/-ల లోపు ఉన్న భూమిశిస్తును మాఫీ చేస్తామని చెప్పడం జరిగింది. ఈనాడు ముఖ్యమంత్రిగా ఉన్నవారు అనాడు డిప్యూటీ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈ శిస్తు మాఫీ విష యాన్ని ఎన్నికల ప్రణాళికలోకూడా నమోదు చేశారు. దానిని తగ్గించడం పోయి, ఈనాడు వారిపై ఛ 4-5లు అధికంగా వేయడం జరిగింది. ఒకవైపు ఈవిధంగా వారిపై పన్నులు విధిస్తూ, ఇంకొకవైపు వారు ఉత్పత్తిచేసే సరుకులను సక్రమంగా అమ్ముకోవడానికి వీలులేకుండా చేయడం చాలా శోచనీయంగా ఉంది.

ప్రభుత్వ సహాయం లేకుండానే ఈ రోజున రైతులు గృహావసరిమగా వేతిని ఉత్పత్తి చేసి, ప్రతి సంవత్సరం 2.8 లక్షల మణుగులను బొంబాయి, బెంగాల్, ఉత్తర ప్రదేశ్‌లకు ఎగుమతి చేస్తున్నారు. దీని ఖరీదు దాదాపు రు 3.4 కోట్లు ఉంది. ఇందులో కొన్ని లక్షలు మధ్య దళారీలకు పోయినా రు 2.8 కోట్లు మన రైతులకు ముట్టుతోంది. ఇక ముందు ఇటువంటి ఎగుమతి మన రాష్ట్రం నుండి జరగకుండా చేయడానికి బెంగాల్ ప్రభుత్వ pressure చేత కేంద్ర ప్రభుత్వం నిషేధం ఎత్తి వేస్తోంది. అందుకు rules కూడా తయారుచేసి పార్లమెంటు ముందు పెట్టినారు. 1-3 మాసాల్లో మన ప్రభుత్వం జోక్యం చేసుకొని, దానిని అమలు చేయించకపోతే

ప్రతి సంవత్సరం రు 2-కి కోట్లు మన గ్రామీణ ప్రజలకు నష్టం వస్తుంది, ఇంత వరకు మన ప్రభుత్వం ఈ విషయంలో ఎట్టి ప్రయత్నం చెయ్యలేదని నేను చెప్ప డంలేదు. కాని ఆ ప్రయత్నం చాలదు, ఇంకా ఎక్కువ శ్రద్ధ తీసుకొని పని చేయా లని మనవి చేస్తున్నాను. ఈవిధంగా ప్రతి విషయంలోను కేంద్ర ప్రభుత్వంయొక్క వత్తిడికి లోబడి-"ప్రొవిన్షియల్ అటానమీ" ఒక "ఫార్సు"గా తయారయి-ఇక్కడి ప్రజలకు జరుగుతున్న నష్టాలను చూస్తూ ఊరుకొనే పరిస్థితులు మనరాష్ట్ర ప్రభుత్వానికి ఏర్పడుతున్నాయి ఈ ప్రభుత్వ విధానంవల్ల ఇక్కడి ప్రజలకు నష్టం కలుగుతోంది కాని కేంద్ర ప్రభుత్వాన్ని ఢీకొనే potency ఈ ప్రభుత్వానికి లేదని మనవి చేయడానికి నేను చింతిస్తున్నాను.

Joint and Co-operative farming ను గురించి నాగపూరు కాంగ్రెస్ లో తీర్మానం చేయబడింది. మన ప్రభుత్వం కూడా 13-15 వందల Farming Societies పెట్టడానికి ప్రయత్నం చేసింది. ఇది చాలా ముఖ్యమైన విషయం. దీనిని గురించి ఒక్క మాటయినా బడ్జెటులో ప్రస్తావించక పోవడం చాలా శోచ నీయం ఇది చాలా burning issue. ఈ విషయంలో శ్రీ రాజగోపాలచారి, శ్రీ మున్షీలాంటి మహావిజ్ఞాన వేత్తలు, ప్రముఖ నాయకులు యిది చాలా అక్రమ మైనదని, ప్రపంచంలో ఎక్కడా ఇది రైతాంగానికి దోహదం చేయలేదని, దీనివల్ల యుగోస్లావియా పోలెండు మొదలైన దేశాలలో విషమ ఫలితాలు కలిగాయని తెలియ చేస్తున్నారు. మన రాష్ట్ర వ్యవసాయ మంత్రికి దీనిలో పరిపూర్ణ విశ్వాసం లేకపోయినప్పటికీ, కేవలం కేంద్ర ప్రభుత్వం చెప్పింది కాబట్టి, వారి హుకుములకు లోబడి "డూడూ బసవన్న" మాదిరిగా "కో-ఆపరేటివ్ ఫార్మింగ్"ను పెట్టడానికి ప్రయత్నించడం చాలా శోచనీయం. ఈ విషయంలో ప్రభుత్వం ఎట్టి తొందరపాటు చర్యలు తీసుకోకుండా, దీర్ఘంగా ఆలోచించి ఒక నిర్ణయానికి రావలసిందిగా కోరు తున్నాను తమరు నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను.

శ్రీమతి జయలక్ష్మి దేవమ్మ (అలంపూర్): అధ్యక్షా! ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ప్రవేశబెట్టిన బడ్జెటును నేను బలపరుస్తున్నాను గౌరవ నీయులైన మంత్రిగారు, పూర్వంకంటె, మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగున్నదని చెప్పినారు. అందుకు ఉదాహరణగా 1959-60 సంవత్సర జమా ఖర్చులు, అంచ నాలు పరిశీలించినట్లయితే, కొంతవరకు రాష్ట్ర ఆర్థికపరిస్థితి, సంతృప్తికరంగా, ఆశాజనకంగా ఉన్నట్లు కనుపిస్తున్నది. ఇది దేశ భవిష్యత్తుకు శుభసూచకంగానే ఉన్నది. చిన్న చిన్న ఇరిగేషన్ పనులకు కొంతవరకు ఈ బడ్జెటులో కేటాయించ

ఠం జరిగినది. ఇది చాలదు కాబట్టి, అవుసరం అయితే వీటిని సవరించి అయినా మైనరు ఇరిగేషన్‌కు, ఎక్కువ కేటాయించి, ఆ విధంగా అభివృద్ధిపనులకు ప్రోత్సాహమివ్వవలసినదిగా కోరుతున్నాను. మొదటి పంచవర్ష ప్రణాళికయొక్క ప్రయోజనాలు, పల్లెవాసులకు అంతగా అందలేదు.

శ్రీ బసప్ప గాంధి : అధ్యక్షా : వ్రాసుకొనివచ్చినది చదువవచ్చునా ?

మిస్టర్ ఛైర్మన్ : ప్రతిసారి అడగడం పరిపాటి అయిపోయినది ఈ విషయముమీద, ఇదివరకే స్పీకర్ రూలింగు యివ్వడం జరిగినది.

శ్రీమతి జయిలక్ష్మీ దేవమ్మ : అధ్యక్షులవారు చదువవచ్చునని చెప్పినప్పటికి, కొంతమందికి ఆ విధంగా అడగడం, అలవాటు అయిపోయినది.

కాబట్టి ఈ రెండవ ప్రణాళికలో గ్రామవాసుల అభివృద్ధికి ఎక్కువగా పాటుపడాలని కోరుతున్నాను మనం తెచ్చుకొనే పన్నులు అన్ని రైతులనుండే ఎక్కువగా వస్తున్నవి. అందుచేత రైతు క్షేమంకోసమే ఎక్కువపాటు పడాలని కోరుతున్నాను. రైతు భూమిలో విత్తనంవేసి, ఆకాశంవైపు చూసే పరిస్థితులు యింకా పోలేదు అటువంటి పరిస్థితులు తొలగించాలని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి ఎక్కువగా పట్టణాలకే అందజేయడం జరుగుతున్నది. ఆ విద్యుచ్ఛక్తిని, అభివృద్ధి కార్యక్రమాల కొరకు రైతులు వినియోగించుకొనేటట్లుగా 10% నుంచి 7, 8%లకు తగ్గించినట్లయితే బాగుంటుందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. గ్రామాలకు ఈ విద్యుచ్ఛక్తిని ఎక్కువగా సప్లయి చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. ఈ విద్యుచ్ఛక్తిని వ్యవసాయాభివృద్ధికి ఉపయోగించినట్లయితే అధికాహారోత్పత్తిని సాధించడానికి వీలు ఉంటుంది. ముఖ్యంగా, మా తెలంగాణా ప్రాంతములో నిరంకుశ నైజాము నవాబు పరిపాలనక్రింద, కర్షకులు వ్రంగి కృశించిపోయి ఉన్నారు ఈ ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత కొంతవరకు తల ఎత్తగలిగారు ఎన్నో సంవత్సరాలనుండి చెరువులు గట్లుతెగిపోయి, పాడుబడిపోయి ఉన్నవి. గత రెండుమూడు సంవత్సరాలుగా కొంత మరమ్మతులు జరిగి, ప్రయోజనకరంగా ఉంటున్నవి. ఇంకను మరమ్మతు కావలసినవి అనేకంగా ఉన్నవి కనుక వాటి విషయంలో శ్రద్ధ వహించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత గ్రామాలలో రోడ్ల సౌకర్యాలు సరిగా లేకుండా ఉన్నవి. రైతులకు, పల్లెవాసులకు ఎంతో యిబ్బందిగా ఉన్నది. ఈమధ్య మనం కొన్ని కొన్ని రోడ్లను నిర్మించుకున్నప్పటికిని. ఇంకను నిర్మించవలసినవి ఉన్నవి కాబట్టి, జిల్లాలలో రోడ్ల సౌకర్యాలకు, ప్రభుత్వం యితోధికంగా సహాయం చేయాలని మనవి చేస్తున్నాను.

ఆంధ్రప్రాంతంలో కంటె తెలంగాణా ప్రాంతంలో స్త్రీలు చాల వెనుకబడి ఉన్న సంగతి ప్రభుత్వానికి తెలును. ఆంధ్రలో ఉండే woman welfare సౌక

ర్యాలు తెలంగాణా స్త్రీలకుకూడ వర్తింపజేయాలని కోరుతున్నాను. దేశంలో స్త్రీలు ముందంజ వేయనిదే దేశానికి భవిష్యత్తు లేదని అందరూ అంటూ ఉంటారు. 'పౌరుషపు ఉద్యమంలో స్త్రీల పాత్ర అత్యవసరమని' చెబుతుంటారు. అందుచేత స్త్రీల అభివృద్ధికి దోహదం కల్పించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వైద్య విషయం చూచినట్లయితే, తాలూకా హాస్పిటల్సులో లేడీ డాక్టర్లు లేకుండా ఉన్నారు. జిల్లాలలో ఉన్న ప్రజలు ముఖ్యంగా స్త్రీలు లేడిడాక్టరుకోసం, జిల్లా ఆసుపత్రికివెళ్ళ డం అంటే చాల కష్టమైన విషయం. పురుషులతోపాటు సమానంగా స్త్రీలు కూడ ఉన్నారు కాబట్టి, కనీసం స్త్రీల సౌకర్యాలకొరకు ప్రతి తాలూకా ఆసుపత్రిలోను, ఒక లేడీడాక్టరును వేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ విధంగానే కనీ సం తాలూకా కేంద్రాలలోనైనా స్త్రీలకొరకు, విద్యా సౌకర్యాలు ఏర్పరచవలసినదిగా మనవిచేస్తున్నాను. రాబోయే పంచాయతీ ఎన్నికలలో కనీసం ఒక్కొక్క పంచా యతీలో, ఇద్దరు స్త్రీలకైన ప్రాతినిధ్యం కల్పించవలసినదిగా కోరుతున్నాను. తెలంగాణాలో దేవాలయాలకు కమిటీలు చాల తక్కువగా ఉన్నాయి. ఎక్కడైన కమిటీలు ఉన్నా, ఆ ప్రముఖులు, ఆ దేవస్థానాల ఆదాయాన్ని కాజేస్తున్నారు కాబట్టి ఉత్సవాల కమిటీలను వేసి ఆ రాబడి సరిగా ఉండేటట్లు చేసి, తద్వారా వచ్చే ఆదాయాన్ని, ఆయా గ్రామాల అభివృద్ధికి వినియోగించగలరని, అధ్యక్షా! మీ ద్వారా మనవిచేస్తూ నాకు అవకాశం యిచ్చినందులకు ధన్యవాదములు అర్పిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: గౌరవ సభ్యురాలు, తమ ఉపన్యాసము చదువలేదని యిప్పటికైన బన్నప్పగాంధిగారికి తెలిసినదా? ఆవిడ points వ్రాసుకొని వచ్చి, ఆ points ను డెవలప్ చేస్తు మాట్లాడారు. ఆ విధంగా, గౌరవ సభ్యురాలేగాక, అన్ని పార్టీల నాయకులతో సహా సభ్యులందరూ చేస్తున్న విషయమే! అదీగాక వ్రాసుకొని వచ్చి చదువవచ్చునని యిదివరకే స్పీకరుగారు రూలింగు యిచ్చి ఉన్నందున మీరు వేసిన ప్రశ్న ఉదయించదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ముఖ్యంగా, స్త్రీలు వ్రాసుకొని వచ్చి చదుపుటకు అవకాశం యివ్వాలి.

శ్రీ చౌదరి సత్యనారాయణ (షేర్‌మహమ్మదుపురం): అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతము. మాజిల్లాలో వంశధార ప్రాజెక్టు చాలా ముఖ్యమైనది. దానిని నిర్మించే విషయమై ఇంతవరకు ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాలేదు. ప్రాజెక్టు ఎక్కడ నిర్మించవలెననే విషయమై తర్జన భర్జనలు సాగి స్తున్నారు. ఇన్‌వెస్టిగేషన్ నిమిత్తమే ఇంతవరకు లక్షల రూపాయలు వృధాచేశారు మా శ్రీకాకుళం జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన పుస్తకంలోని 28వ పేజీలో కింతలి ఛానల్‌కు రూ. 100 వేల రూపాయలు స్పెషల్ రిపేర్సుపు

గాను ఖర్చుచేసినట్లు, 36వ పేజీలో 147 వేలు ఖర్చుచేసినట్లు 41వ పేజీలో 173 వేలు ఖర్చుచేసినట్లు ఉన్నది. దాదాపు 510 వేలు వరకు యీపని నిమిత్తం ఖర్చుచేసినట్లు చెబుతున్నారు. అయితే అక్కడ ఒక దమ్మిడీ ఖర్చుకాలేదు, ఒక అరసెంటు భూమిని అదనంగా సాగులోనికి తీసుకొని రావడం జరుగలేదు. ఎందువల్ల ఇటువంటి తప్పుడు అంకెలు ఇస్తారో బోధపడకుండా ఉన్నది.

బ్లాకు ఏరియాలలో కోఆపరేటివ్ సొసైటీలు ఎర్పాటు చేస్తున్నారు. ఇందుకుగాను నెలకు 200 రూ.లు జీతముపై ఎక్స్‌టెన్‌షన్ ఆఫీసర్లను నియమించడం జరుగుతున్నది. యీ ఉద్యోగుల ప్రోత్సాహంవల్ల అనేకమంది షేర్లు డబ్బు ఇచ్చారు. వాటిని బ్యాంకులలో డిపాజిట్ చేయడం జరిగింది కాని ఇంతవరకు ఆ సొసైటీలను రిజిష్టరు చేయలేదు. ఎన్నో పర్యాయములు మంత్రిగారితోకూడా యీ విషయాలు మనవిచేసుకొన్నాము. ఇదిగో రిజిస్ట్రారుతో మాటాడుతాను, రిజిష్టర్ చేయిస్తాము అని చెప్పడం వరకే జరుగుతున్నదికాని చర్యతీసుకొనినట్లు కనపడడంలేదు. కాబట్టి ఎక్స్‌టెన్‌షన్ ఆఫీసర్లను తీసివేసి యీ సహకార సంఘముల నిర్మాణాన్ని విరమించుకొనినట్లయితే ప్రభుత్వానికి బ్లాకు ఏరియాలలో నెలకు రు. 200 ల చొప్పున మిగులు ఉంటుంది. ప్రజలవద్దనుంచి వసూలుచేసినడబ్బును వారికి తిరిగి ఇచ్చివేయడం మంచిది. యీకోపరేటివ్‌లవల్ల ప్రజలకు ఎటువంటిలాభం కలుగుటలేదు. అమ్మోనియం సల్ఫేటు, దంచికమ్మలు మొదలైనవి యీసంఘాలకు ఇస్తున్నారు. మా జిల్లాలోని పొందూరు సహకారసంఘం వీటిని హెచ్చుధరలకు అమ్ముతున్నదని ఫిర్యాదుచేసినా ఎటువంటి చర్యా తీసుకోలేదు.

ఇరిగేషను సౌకర్యాలను గురించి పరిశీలన చేసే నిమిత్తం ఒక స్పెషల్ డివిజనును వేశారు. ఆ స్పెషల్ డివిజనువారు రెండు సంవత్సరాల క్రితమే బుడుమూరు గెడ్డ స్కీమును అమలు చేయమని తెలిపినప్పటికి దానిని అమలు చేయలేదు. దీనికి 50, 60 వేల రూపాయలు మాత్రమే ఖర్చుఅవుతుంది. రమారమి 5, 6 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది. దీనిని గురించి గత సంవత్సరమేచెప్పాను. ఎన్నిమార్లు చెప్పినప్పటికి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడంలేదు. కింతలి ఛానల్ మొగ గురించి కలెక్టరుగారుకూడా పరిశీలన చేశారు. 52 వేల రూపాయలతో యీపని అవుతుందని 4, 5 వేల ఎకరాలు సాగుచేయటానికి వీలవుతుందని అన్నారు. కాబట్టి యీపనిని తొందరగా శాంక్షన్ చేయవలెనని కోరుతున్నాను.

చిన్న ఉద్యోగస్థులకు జీతాలు హెచ్చుచేయటానికి 4 కోట్ల రూపాయలువరకు ఖర్చు అవుతుందని ప్రభుత్వంవారు అంటున్నారు. ఆ ఉద్యోగులను అడిగితే 120 లక్షలకన్న ఎక్కువకాదని అన్నారు. ఎందుకు ప్రభుత్వం యీవిధంగా చెబుతున్నదో అర్థం కావడంలేదు. పంచాయితీల కొరకు రశీదు పుస్తకములు సరిగా అందడంలేదు.

ఎన్నిసార్లు గవర్నమెంటు ప్రెస్‌లకు వ్రాసినా వారు జవాబుయీయరు. డబ్బు పంపినా పుస్తకాలు పంపించరు వారు ప్రభుత్వంయొక్క దత్తపుత్రులవలె నున్నారు.

గత సంవత్సరం మా ప్రాంతంలో అధికవర్షాలవల్ల రైతులు చాలా నష్టపడ్డా వారికి అప్పులీయడానికిగాను ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిసింది అయినా ఉద్యోగులు డబ్బు యీయడంలేదు. ఎందువల్ల యీ విధంగాచేస్తున్నారని అడిగితే ఇపుడు డబ్బుఇస్తే తిరిగి వసూలుచేయడం కష్టం కనుక డబ్బు ఇవ్వడంలేదు అంటున్నారు దీనిని గురించి ప్రభుత్వం తగిన శ్రద్ధతీసుకోవలెనని మనవి చేస్తున్నాను.

కో-ఆపరేటివ్ సంఘాలు కొంతమంది చేతులలో పడిపోతున్నాయి.- ఆ సంఘాల అధ్యక్షులు డిక్టేటర్లవలె ప్రవర్తిస్తున్నారు క్రొత్తవారికెవరికీ ఆ సంఘాలలో స్థానంలేకుండా చేస్తున్నారు. బాగా పనిచేస్తున్న కొన్ని సంఘాలను ప్రభుత్వం సూపర్‌సీడ్ చేస్తున్నది. సహకార వ్యవసాయ క్షేత్రాలు కావాలని ఒక వంక చెబుతూ యీ విధంగా చేయడం మంచిదికాదు. కింతల్ ఛానల్ గురించి థోరట్టా తెప్పించి ఆ స్కీమును వెంటనే అమలు చేయించవలసినదని కోరుతున్నాను. యీ అవకాశం ఇచ్చినందులకు తమకు నమస్కరిస్తున్నాను.

శ్రీ డి. నరసయ్య (హుజూరునగర్). అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు కేవలం అంకెలతో కూడుకున్నది, మనము ఆ దస్త్రాలను మోసుకొని వెళ్ళాము యీ సంవత్సరం పెద్దగా లోటులేదని, పన్నులు అదనంగా వేయలేదని వారు చెప్పుకొంటున్నారు. యీ బడ్జెటులో ప్రభుత్వ విధానమేమీ తెలియజేయలేదు. దీని భావమేమి తిరుమలేశా అన్న విధంగా ఎన్నో విషయాలు గోప్యంగా ఉన్నాయి యీనాడు దాదాపు రెండు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు శెలవుపెట్టారు. ఇటువంటి పరిస్థితి ఎందుకువచ్చినదో తెలుపవలసి ఉన్నది.

గ్రామాలలోని వ్యవసాయ కూలీల పరిస్థితి దుర్భరముగా ఉన్నది. యీనాడు ప్రభుత్వం ఏ విధంగా వారిని చూస్తున్నది వారికి తెలుసు.

కష్టపడి, శ్రమపడే ప్రజలకు, వాళ్ళు కొనేటటువంటి సరకులకు, తిండి గింజలకు ఈవేళ ధరలు అందుబాటులో లేకుండా విపరీతంగా పెరిగిపోతున్నాయనే విషయము గవర్నమెంటువారి లెక్కలప్రకారమే స్పష్టంగా తెలుస్తున్నది వారిలో ఏమాత్రం ఉత్సాహం కల్పించడంలేదు పోనీ రైతాంగంయొక్క పరిస్థితిని చూచినప్పుడుకూడా, వారి పరిస్థితికూడా చాలా అధ్వాన్నంగా ఉన్నది. ఈనాడు వ్యవసాయాభివృద్ధికోసమని, ఎరువులకోసమని, మందులకోసమని ఈ బడ్జెటులో ఎంత ఖర్చుచేస్తున్నామని చెప్పుతున్నారు? గత సంవత్సరంలోకూడా ఈ లెక్కలే చూడలేదా? కాని మా స్వానుభవంలో రైతులకు ఏమీ సౌకర్యాలు కలుగజేసినట్లు కన్పించ

డంలేదు. మా నల్గొండ జిల్లాలో పంటల విషయం చూచినట్లైతే, ఈ సంవత్సరం వేరుశనగపంట పూర్తిగా నాశనమై పోయింది. ఆముదపు తోటలు నాశనమైనవి అది ప్రకృతి అనివార్య పరిస్థితులవల్ల అంటె అతివృష్టివల్లగాని, అనావృష్టివల్లగాని కాదు. పైరుకు చీడపట్టి, పురుగుపట్టి, పంట నాశనమై పోతుంటే, ఆ పురుగునుచంపే మందు స్ప్రే చేయమని దరఖాస్తులు పెట్టుకొంటె, దానికి అతీగతీలేదు. వ్యవసాయాభివృద్ధికొరకు లక్షలు ఖర్చుపెడుతున్నామని చెప్పే ప్రభుత్వము మందులు స్ప్రే చేయలేక పోయింది. ఆ రైతాంగమంతా వచ్చి కలెక్టరుదగ్గర స్వయంగా చెప్పుకొంటే వారికి ఆ పురుగులనుచంపే మందు 7 డొన్నులు మాత్రమే జిల్లా కేంద్రములో వున్నదని చెప్పబడింది. ఈ రకంగా ఎవరుకూడా సంతృప్తికరంగా లేరు. ఈవేళ ఎవరినో కొంతమంది మహానుభావులను సంతృప్తి పరుస్తున్నారు తప్ప, ప్రజల యొక్క పరిస్థితిలో ఏమి మార్పురాకుండా ఉన్నది. ఈ బడ్జెటువల్లకూడా ఏమైనా మార్పు వస్తుందనే భ్రమ ఎవరికికూడ లేదని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఎందుకంటె, కేవలం స్కీముచూచి, లెక్కలుచూచి సంతృప్తిపడింది అంటె, దానివల్ల దేశానికి మాత్రం ఏమీ సంతృప్తి ఉండదు. గత సంవత్సరం నా నియోజకవర్గంలో, హరిజన welfare క్రింద కొన్ని బావులు sanction చేశారు. estimates జరిగినాయి, sanction చేయడం జరిగింది: అంతా కాగితాలమీద మాత్రమే జరిగినాయి. అట్లాగె హరిజన ఇళ్ళ సమస్యల విషయంలోకూడా. ఏ ఒక్క సమస్య తీసుకొన్నప్పటికి దేనిలోను అభివృద్ధి జరగలేదు. ఒక్కసారిగా 'అ' నుండి 'క్ష' వరకు చేయమని అనడంలేదు. కాని ఏపని పూర్తిచేయకపోగా వాగ్దానాలతోను, లెక్కలతోను గారడీమాత్రం చేస్తున్నారు. ఈ గారడీ ఎన్నో రోజులు చలామణీ కావని స్పష్టం చేస్తున్నాను.

ఇప్పుడు ప్రధానమైనటువంటి fundamental issues మీద నాగ్‌పూరు తీర్మానం ఒప్పుకొన్నామని చెప్పుతున్నారు. మరి, ఇదేపరిస్థితులలో నల్లగొండ జిల్లాలో, బంజరుభూములను సాగుచేసుకొనేటటువంటి లక్షలాది ప్రజలు బంచరాయి conference ఒకటి చేసుకొని, అన్ని తాలూకా centres నుంచీకూడా, కలెక్టర్లకు, తాశీల్దార్లకు వేలకొలది దరఖాస్తులు పెట్టుకొన్నారు, పోయిన నెలలోనె. మేము 10 ఏళ్లనుంచి సాగుచేసుకొంటున్నటువంటి పరిస్థితిలో, మాకు సహకారము ఇవ్వకపోగా, మమ్ములను వెళ్లగొట్టేటటువంటి 1406 G. O. ను రద్దుచేసుకోండి అని దరఖాస్తులు పెట్టుకొన్నారు. వారి సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వానికి ఏ పాలసీ అడ్డము వచ్చిందో నాకు అర్థంకావడంలేదు. వారి సమస్య ఇప్పటివరకు పరిష్కారం చేయకుండా అట్లాగె ఉండిపోయాయి. మా నల్లగొండ జిల్లాలో జమీందార్లు కౌలుదార్లను బేదఖలుచేసి కొత్తగా బంజర్లు పాడుపెట్టి ఉంచారు. రెండు లక్షల ఎకరాలు బేదఖలు చేసినటువంటి భూమిని పాడుపెట్టి ఉంచి ఆ జమీందార్లను ఏమి

ముట్టుపోకుండా, వారికి సంబంధించిన భూసంస్కరణలు తీసుకురాకుండా దేశంలో ఆహారసమస్య పరిష్కారం చేస్తాము, దీనికి అందరు సహకారం చేయండి, అంటే అసలు ఆహార సమస్య ఎట్లు పరిష్కార మవుతుంది? పోనీ minor irrigation విషయం చూచినప్పటికిని. ఆ సమస్య వచ్చినపుడు, ఏదో Minor Irrigation Conference ఒకటి జరిపారు. మమ్ములను మాకు కావలసిన list తీసుకు రమ్మన్నారు నేను మా నియోజకవర్గములకు సంబంధించి చిన్న ప్రాజెక్టులు. చిన్న ఆనకట్టలు, చిన్న కాలువలు, ఈ రకమైన స్కీములన్నీ తీసుకొని పోయినాను. కాని చివరకు వాటికంతా ఏవో technical కారణాలు చెప్పి పంపించారు వెనుక పెద్దలు వాటిని కాలువలుగా చెరువులకు మరల్చి సాగుచేసుకొనేటటువంటి వాటిని ఈనాడు ఏదో technical పేరుపెట్టి కొట్టి పారేస్తున్నారు పోనీ, గవర్నమెంటు ఇంతవరకు పంచవర్షప్రణాళికలో ఒప్పుకొన్నటువంటి ప్రాజెక్టులు చూస్తాము. మూసీ ప్రాజెక్టు విషయం చెప్పాలంటే అది ఒక భాగవతం. అది Irrigation మంత్రికి బాగా తెలుసు, ముఖ్యమంత్రికికూడా తెలుసు అనేకసార్లు దానినిగురించి అసెంబ్లీలో మొత్తుకొన్నాము. అది కోటి 10 లక్షల రూపాయల స్కీము అది ఎప్పుడు ప్రారంభించినప్పటికినీ, ఇంతవరకు అనలేదు, కట్టలేదు. కనుక మేము ఏవో ఆనకట్టలు కట్టుతాము ప్రాజెక్టులు ఇస్తాము అని అనడమేగాని, ఆచరణలో మాత్రం ఏమీ జరగడంలేదు ఉదేరకంగా హుజూర్‌నగర్ తాలూకాలో నా నియోజకవర్గానికి సంబంధించినటువంటి ప్రాజెక్టు ఉన్నది. అది పది లక్షల ప్రాజెక్టు. దానికోసం నాలుగు సంవత్సరాలనుంచి ఆందోళనచేస్తూ ఉన్నప్పటికినీ, అదిగో ఇదిగో అని చెప్పుతూనె ఉన్నారు. అక్కడ పదిమంది మాత్రం పనిచేస్తున్నారు, ఏడులక్షల ప్రాజెక్టును 10 మందితో కట్టిస్తామని చెప్పితే రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయినప్పటికినీ, అది మాత్రం పూర్తికాలేదు కాబట్టి ఈ బడ్జెటు ఎవరినీ సంతృప్తి పరచేటటువంటిది కాకపోగా, అన్ని వర్గాలకుకూడ ఈనాడు అసంతృప్తి కలగజేసింది. ఈరకంగా లెక్కల గారడీతో సంతృప్తి పరుస్తామని ఉపన్యాసాలు చేస్తేమాత్రం అది న్యాయంకాదు. కాకపోగా, ఈ బడ్జెటు ప్రజలకు ఏమీ ఆశాజనకంగా లేదని తమద్వారా తెలియజేస్తూ శెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ (నాగర్‌కర్నూలు–రిజర్వుడు) : అధ్యక్షా, ఇప్పుడు మన యెదుట గౌరవనీయులైన ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన రాబోయె సంవత్సరపు ఆదాయ వ్యయ పట్టికలో కొత్త విషయాలేవి కన్పించలేదు. అది ఒక routine పద్ధతిలో జరిగిపోయినదని ఇదివరకే చాలామంది చెప్పారు. అయితే దీనిని గురించి ఒక సలహా ఇవ్వదలచుకొన్నాను. సాధారణంగా ప్రతి సంవత్సరం బడ్జెటు సమావేశములలో మాట్లాడడం మాత్రం జరుగుతోంది. కాని సభ్యులు మాట్లాడే విషయాలకు ఏ రూపకంగా ప్రభుత్వం అమలు చేయదలచుకొన్నదో.

తెలియడం లేదు. డబ్బు వసూలు చేసినప్పుడు మాత్రం తాలూకా నుంచి జిల్లా నుంచి, పన్ను వసూలు చేసేటప్పుడు, అక్కడి అధికారులను, ప్రజలను అడగడం జరుగుతుంది కాని ఖర్చు వినియోగం వచ్చినప్పుడు ప్రజల అభిప్రాయాలు కనుక్కోవడానికి అవకాశం కలిగించడం లేదు. అందుకొరకు ఇకముందైనా, Budget Estimates చేయక ముందు ఆయా జిల్లాలలో ప్రజా ప్రతినిధుల ద్వారాను, ప్రజా ప్రతినిధుల కమిటీల ద్వారాను, అక్కడి అవసరమైన estimates చేయించి తీసుకొన్నట్లైతే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను.

హరిజనుల అభివృద్ధిని గురించి సాంఘిక సంక్షేమ శాఖకు ఈ సంవత్సరం allotment తగ్గించినందుకు కారణాలు మంత్రిగారు తమ ఉపన్యాసములో వివరిస్తారని ఆశిస్తున్నాను. ప్రత్యేకించి హరిజన ఇళ్ళ స్థలాలకు, విద్యార్థి వేతనాలకు గత సంవత్సరం కేటాయించిన డబ్బుకంటె ఈ సంవత్సరం చాలామట్టుకు తగ్గించినారు కాని రెండవ వైపు మాత్రం రెవిన్యూ శాఖకు సంబంధించి వివరాలు చూచినప్పుడు అందులో Revenue penalties క్రింద దాదాపు 20 లక్షల డబ్బు ప్రభుత్వము ఆశించినట్లు కన్పడుతున్నది. ఇది ఎక్కడనుంచి తీసుకురావలెను? ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా తెలంగాణాలో గైరాన్ భూములను పోరంబోకు భూములను హరిజనులు తదితర పేదరైతులు 7, 8 సంవత్సరములనుంచి దున్నుతున్నారు. దానికి ఒక సక్రమమైన పద్ధతి పెట్టినట్లైతే, దానినుంచి ఒక విధమైన ఆదాయం వస్తుందేమోనని Budget Estimate లో కూడా కొన్ని లక్షలు రాగలవని దానికి అవకాశము కల్పించడం చాలా శోచనీయమైన విషయము. ఇక ముందైనా ఈలాంటి అవకాశం లేకుండా ఏదైనా ఇవ్వగలిగిన భూమి ఉంటే, వెంటనే వాళ్ళకు ఇచ్చివేసి ఒక స్థిరమైన పద్ధతిని గవర్నమెంటు వారు అవలంబించితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. కాని ఈ విషయంలో ఇంకో మాట వారి దృష్టికి తీసుకురాదలచాను. చట్టాలు సమన్వయం చేస్తామని మన మంత్రులు పదే పదే తెలియపరచుచున్నారు. కాని ఈ కార్యక్రమం గత రెండు సంవత్సరములనుంచి చూచినట్లయితే, ఇంకో రూపంలో జరుగుతూ ఉంది. ఈనాడు తెలంగాణాలో ఉండే Land Revenue Act ను, ఆంధ్ర ప్రాంతములో ఉండే Land Revenue Act ను సమన్వయం చేయలేదు, దానికి సంబంధించిన రూల్సు సమన్వయం చేయలేదు కాని ఈ లావునీ సమన్వయం మాత్రం, మేము ఆంధ్ర తెలంగాణా rules సమన్వయం చేశామని 1406 G.O. ద్వారా ఒక policy చేశామని చెప్పారు. అయితే హరిజనులకు, బీదవారికి సంబంధించిన సమస్యకు మాత్రం సమన్వయం ఉన్నదా? Act కు సమన్వయం లేదా? ఒకవేళ సమన్వయం చెయ్యాలనుకుంటే ముందు Act, Acts కు సంబంధించిన రూల్సు చేసి తత్సంబంధమైన ఏ ఒక్క రూలుక్రిందనో, సెక్షనుక్రిందనో వచ్చే ఈ లావునీ రూల్సు సమన్వయం చేయవచ్చు. ఇంకొక విషయం, ఈ సమన్వయం పేరుతో

పూర్వపు హైదరాబాదు ప్రభుత్వములో ఉన్న మంత్రులు బాగా ఆలోచించి, అయి దాదు సంవత్సరాల అనుభవముతో కొన్ని గస్తీలు అమలులో పెడుతూ వచ్చారు

(*Mr. Speaker in the Chair*)

అలాంటి గస్తీలు యిప్పుడు యిచ్చిన G.O. ననుసరించి retrospective effect తో రద్దుపరచి దాని ప్రకారము నడుచుకోవాలని అన్నారు. అది అన్యాయం. పూర్వపు హైదరాబాదు మంత్రివర్గంలో ఉండిన తెలంగాణా మంత్రులు యిప్పుడు కూడ మంత్రులుగా ఉన్నారు ఈ మంత్రులు తమ చేతులతో తయారుచేసిన శాసనాలు తమచేతులలోనే ఎందుకు రద్దుఅవుతున్నాయి; ఇప్పుడు ఈమంత్రులు చెప్పేమాటలకు విలువలేదా ? వీరి అభిప్రాయములకు గౌరవము లేదా ? చట్టాలను, రూల్సును అటుపెట్టి, జి ఓ లకు సమన్వయం కల్పించడం మంచిది కాదని దానివల్ల ప్రత్యేకంగా తెలంగాణాలో పెద్ద ఆందోళనకు దారితీయవచ్చునని మనవి చేస్తున్నాను 25-7-58 న జారీచేసిన G O.ను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతున్నాను.

ఇంకొక విషయం ప్రతి సంవత్సరం, నేను యం.ఎల్.ఏను అయినప్పటి నుంచి ప్రతి బడ్జెటుసెషన్‌లో గవర్నమెంటు అడ్మినిస్ట్రేషన్ వ్యవహారం గురించి గవర్నమెంటు పక్షసభ్యులు. ప్రతిపక్ష సభ్యులు – ఆక్షేపణ తెలుపుతున్నారు. గాని administration లో మార్పు రావడంలేదు. ప్రభుత్వ యంత్రాంగం సవరించబడలేదు ఈ యంత్రాంగం మన స్వతంత్రదేశమునకు సరిపోయేదిగా లేదని అనుకొంటున్నాను. మన పూర్వీకులు అనేక విషయాలు చెప్పారు మంత్రము, యంత్రము, తంత్రము–ఒకే విధంగా ఉండాలని అన్నారు. కాని మనకు స్వరాజ్యం వచ్చిన తరువాత మంత్రము, తంత్రము మాత్రమే పనికి వచ్చినట్లుకనబడుతోంది. యంత్రం బ్రిటిష్ ప్రభుత్వంవారు ఏర్పాటుచేసి పోయారు కాబట్టి అందులో మంత్రం తంత్రం సాగుటలేదు. మంత్రంలో యంత్రం తిరిగే బదులు ఈనాడు యంత్రంలోనే మన మంత్రం తిరిగిపోతోంది. ఒక కవీశ్వరుడు చెప్పినట్లు 'పశువులు దొంగఅయిన పశువుల కాపరిది తప్పు' అన్నట్లు అడ్మినిస్ట్రేషన్ గురించి వచ్చే ఆక్షేపణలకు మంత్రిమండలిగురిఅవుతున్నది. కాబట్టి దేశము స్వతంత్రమైనతరువాత మనపాలసీకి అభిప్రాయాలకు తగిపోయేలా, ప్రభుత్వ యంత్రాంగంలో మార్పులు తీసుకురావాలని, అందుకు నిపుణులతోను. దేశ స్వాతంత్ర్యమునకై పాటుపడిన పెద్దలతోను ఒక కమిటీని వేయించి పరిశీలించి అవసరమైన మార్పులు తేవాలని కోరుతున్నాను.

N.G.O. ల గురించి అనేకమంది సభ్యులు చెప్పారు. ఈనాడు చిన్న తరహా ఉద్యోగులు Pay Committee సిఫార్సులకు అసమ్మతి తెలుపుతూ సమ్మె చేశారని తెలుస్తోంది. మన ప్రభుత్వ యంత్రాంగంలో కష్టజీవులైన వీరి కోర్కెలను ప్రభుత్వం చాలాసానుభూతితో ఆలోచించవలసి యున్నదని తెలుపుతున్నాను.

తెలంగాణాలో ప్రభుత్వం, హరిజనుల అభివృద్ధిగురించి సోషల్ సర్వీసు డిపార్టుమెంటుద్వారా కొన్ని నిబంధనలు, జి.ఓ.లు అమలుపెట్టింది. దానిననుసరించి హరిజన విద్యార్థుల వసతి గృహాలు నడుపబడుతున్నవి. కాని వాటిని రద్దుపరుస్తూ కొత్త జి.ఓ.ను అమలుపెట్టాలని ప్రభుత్వం ఆజ్ఞాపించినట్లు తెలుస్తోంది. తెలంగాణాలో హరిజనులు మరీ వెనుకబడి ఉన్నారని తెలిసినప్పుడు, ఆంధ్రలో 10, 20 సంవత్సరములుగా అమలులో ఉన్న పద్ధతిని అకస్మాత్తుగా యిక్కడ అనువర్తింప చేయుటవల్ల యిక్కడ హరిజనులు మరింత వెనకబడే అవకాశం ఉన్నది. ఈ మాదిరి G.O.ల సమన్వయమునకు దిగకుండ, ఏదైనా పొరపాట్లు జరిగితే సరిదిద్దాలని, ఆ G.O.ను రద్దు పరచాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీమతి బి. రుక్మిణీదేవి (హిందుపూరు-రిజర్వుడు): అధ్యక్షా, ఆర్థిక శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటును బలపరుస్తూ తమ ద్వారా వారి దృష్టికి కొన్ని విషయములు తెచ్చుచున్నాను. ప్రస్తుతము మనము ప్రణాళికల యుగములో ఉన్నాము. దేశ సౌభాగ్యమునకు వెన్నెముకవలెనున్న మన గ్రామముల అభివృద్ధి దృష్ట్యా, యీ జాతీయ విస్తరణ ప్రణాళికల నేర్పరచుకున్నాము. ఈ ప్రణాళిక లక్ష్యము నెరవేర వలయునన్న మున్ముందు మారుమూలలనున్న గ్రామములకు ఈ ప్రణాళికను విస్తరింపచేయవలసిన అవసరము ఎంతైనా కలదు.

అనంతపురం జిల్లా మడకశిర తాలూకాలో ఏ సిద్ధాంతములపై బ్లాకును ఏర్పాటు చేసినారోగాని, తాలూకాలో ఆచివరన కొన్ని గ్రామములు, యీ చివరన కొన్ని గ్రామములు వదిలి, మధ్యన తాలూకా హెడ్‌క్వార్టర్సుగా బ్లాకును ఏర్పాటు చేయడమైనది. ఆ బ్లాక్ ఏరియాలో నుండు ప్రజలు దాదాపు 70 వేలు. బ్లాకు ఏర్పడుటకు 60 వేల జనాభా ఉండిన సరిపోవును. కాబట్టి తాలూకా అభివృద్ధి దృష్ట్యా 60 వేల ప్రజలకు ఒక బ్లాకు చొప్పున, యీ తాలూకాకు రెండు బ్లాకులు రాగలవు. తాలూకా చుట్టు మైసూరు స్టేటు ప్రాంతములున్నవి. ఈ తాలూకా సరిహద్దులోగల ఆస్టేటు గ్రామములన్నియు అభివృద్ధి దశలోనున్నవి. రహదారి సౌకర్యములుగాని, వైద్య సౌకర్యములుగాని బొత్తిగా లేవు. నిత్య జీవితావసరముల నిమిత్తమై మిట్టపల్లములు గలిగిన ఈ రహదారులపై తిరుగు గ్రామీణులు అనేక కష్టములకు గురియగుచు ప్రభుత్వము మా కొరకు ఈ రహదారులనైనను బాగుచేయుటలేదు, మా బాగోగులతో ప్రభుత్వమునకు ఏమియూ సంబంధము లేదు—అని నిరాశ పడుట సంభవించుచున్నది. కాబట్టి బ్లాక్ ఏరియాలో లేకుండ మిగిలిపోయిన యీ గ్రామములకు ఆ ఏరియాలో గల కొన్ని గ్రామములను కలిపి యింకొక బ్లాకు నేర్పాటు చేసిన యీ గ్రామములు అభివృద్ధికి రావచ్చును. కాబట్టి అన్నివిధముల వెనుకబడిన యీ తాలూకాను దృష్టిలో నుంచుకొని, తాలూకాకు మరియొక బ్లాకును ఏర్పరచవలయునని తమ ద్వారా ప్రభుత్వమునకు విన్నవించుచున్నాను.

ఇంక సరిహద్దులోగల యీ తాలూకాకు అన్నియీతి బాధలు కలవు. తాలూకాలో ముఖ్యవృత్తి వ్యవసాయము. అది సక్రమ పద్ధతిలో సాగుటకు సకాల వర్షములుగాని, నీటివనరులు ఎటువంటి ఆధారములుగాని లేవు. ఇక యీ వ్యవసాయము సాగవలయునన్న బావులు, కుంటలు, చెరువులు మూలముననే సాగవలసియున్నది. కాని యివి దశాబ్దముల తరబడి మరమ్మతులు లేక గండ్లుపడి నిరుపయోగమైనవి. ఎప్పుడోవచ్చే అకాల వర్షమువల్ల దాదాపు 2, 3, మాసముల నీరు ఈ చెరువులకు, కుంటలకు చేరగలదు కాని వీటికి మరమ్మతులు లేనందువలన యీ రెండుమూడు మాసముల నీరు కూడ వర్షము కురిసిన వెంటనే ఎప్పటికప్పుడే, నిలవక వెళ్ళిపోవుచుండును. అందువలన యిక ఈ చెరువులు కుంటలు నిరుపయోగమైనందున బావుల మీదనే యీ సేద్యము ఆధారపడవలసి యున్నది. ఒక వైపున ఆహార సమస్యను తీర్చుటకు అధికోత్పత్తిని పెంచమని చెబుతూ, మరియొక వైపున యీ మైనర్ ఇర్రిగేషన్ వర్క్స్ క్రింద తక్కువ డబ్బు కేటాయించడం చాల విచారకరము. ఆహారోత్పత్తి అధికము కావలయునన్న మైనర్ ఇర్రిగేషన్ క్రిందకు వచ్చే యీ చెరువులు, కుంటలు మరమ్మతులు చేయించుట అవసరము. మా తాలూకాకు ఎటువంటి నీటి ఆధారములు లభించవలయునన్నను మైసూరు స్టేటు ప్రాంతముల నుండియే లభించవలసియున్నది కాని గత 30 సం॥నుంచి వారు ఎటువంటి నీటి ఆధారములు ఈ తాలూకాకు అందకుండ నిలిపివేసి పూర్తిగా వారే ఉపయోగించుకొనుచున్నందువలన, యీ తాలూకా చెరువులు నిర్జలములై, నిరుపయోగములై, బావుల ద్వారా సేద్యము సాగించవలసిన పరిస్థితి ఏర్పడినది. ఈ పరిస్థితి వలన ప్రతి సంవత్సరము కూడ యీ తాలూకాకు క్షామము తప్పుటలేదు. ఈ సంవత్సరము కూడ క్షామ పరిస్థితులు ఏర్పడినవి. తాలూకాలో ఒక ఫిర్కా పూర్తిగా దెబ్బతిని రెండణాల పంటకూడ పండనప్పటికీ, క్రింది ఉద్యోగస్థులు వారి అంచనాలు ప్రకారము తప్పుడు లెక్కలు తయారుచేసి రిపోర్టుపంపినారు. పశువులకు గడ్డి, ప్రజలకు తినుటకు తిండి లేక గ్రామాలను వదలిపెట్టి వెళ్ళిపోవు పరిస్థితి సంభవించినది. ఇటువంటి పరిస్థితులు ఉండినప్పుడు. ప్రభుత్వము నిజపరిస్థితులను గమనించి. అప్పటి ప్రజలకు శిస్తు రిమిషను, తక్కావి విలువుదల చేయుటకు సిద్ధపడి ఉదారముగా ప్రవర్తించినందులకు, వారికి కృతజ్ఞులను. క్షామపీడిత ప్రాంతాలకు అందజేసే ప్రభుత్వ ఆర్డరు త్వరితముగ పంపుట మంచిది. అట్లు పంపిన పేద రైతులకు సహాయకారి కాగలదు. కాకున్న పెద్ద రైతులు బాగుపడగలరు

ఇక, బావులద్వారా. సేద్యము సాగింపవలెను అన్న, పేద మధ్యతరగతి ప్రజలకు వ్యయప్రయాసలు కలిగించును. ఈ కపిల బావులద్వారా సేద్యము చాలా తక్కువ ఫలితము ఇచ్చును. ఎక్కువ కష్టము కలుగును. కాబట్టి యీ తాలూకాలోని మారుమూల గ్రామాలకు విద్యుచ్ఛక్తి వెంటవెంటనే విస్తరింపచేసిన ఎడల,

సేద్యము చేయబడి, రైతులకు కష్టములుతగ్గి, కొంతవరకు ఫలితము హెచ్చగలదు; క్షామపరిస్థితి తప్పగలదు ప్రతి సంవత్సరము, యీ గవర్నమెంటును బాధించే శిస్తు రెమిషన్, తక్కావీల బాధ తొలగగలదు కాబట్టి తమద్వారా ప్రభుత్వమును కోరునదేమన, ఈ తాలూకాలోని మారుమూల గ్రామములకు వెంటవెంటనే విద్యుచ్ఛక్తిని విస్తరింపజేయ వలయునని ప్రభుత్వమును అర్థించుచున్నాను. ఇంతటి దుర్భిక్ష పరిస్థితులకు లోనై తాలూకా ఉండగా, ఏలింట శనివలె, యీ నీరా సొసైటీలొకటి దాపురించినవి. ఈ నీరా సొసైటీలు తాలూకా అంతటికి రెండేగలవు. మధ్యాహ్నంనుండి మారుమూల గ్రామములకుపోయి రాత్రి ఏడు గంటలవరకు నీరాను అమ్మ ఈ సొసైటీలు ఈ నీరు మామూలుగా ఈతచెట్టునుండి తీసిన ద్రవము అనియు, అది ఉదయము ఎనిమిది గంటలవరకే నీరాగా ఉంటుందనియు, తరువాత సూర్యుడు ఎక్కినకొలది, ఇది కల్లుగా మారుననియు తెలిసినది. కాని వీరు మధ్యాహ్నంనుండి బయలుదేరి, రాత్రి ఏడు గంటలవరకు మారుమూల గ్రామాలకుపోయి అమ్ముతున్నది నీరానా ? లేక మద్యమా ? పేదప్రజల, హరిజనుల ఆర్థిక సాంఘిక అభివృద్ధుల గురించియే అమరజీవి పూజ్య బాపూజీ మద్యపానము నిషేధించినాడు. కాని యీ నీరా సొసైటీలవలన యీనాడు ఆ బాపూజీ ఆశయమునకు మనము తిలోదకము లివ్వవలసినవని ఉన్నది. ఈ నీరా సొసైటీలు రాక పూర్వము, ఆ తాలూకాలోని పేదప్రజలు, రైతుకూలీలు, హరిజనులు కొంతవరకు ప్రశాంతజీవితము గడుపుతూ, కొద్దోగొప్పో ధాన్యమును మిగుల్చుకొంటూ భార్యాపిల్లల నాదరించుతూ ఉండేవారు. కాని ఈనాడు ఆ సొసైటీల ధర్మమా అని, కూడబెట్టుకొనిన ఆ ధాన్యమునంతా అమ్మి, త్రాగుటయేగాక, వారి ఇంటిలోగల తట్టబుట్టలుకూడ అమ్మి త్రాగి, భార్యపిల్లలను బాదబాది, వీధులలో కొట్టుకోవటము, తిట్టుకోవటము సంభవించుచున్నది. ఈ పరిస్థితులను ఎప్పటికప్పుడు గ్రామములన్ని తిరిగి నేను స్వయముగా చూచినాను. ఒకవైపున "మద్యపానము మహాపాపము, చెడ్డది" అని చెబుతూ, మరొకవైపున యీ నీరా సొసైటీలను ఏర్పాటుచేసి, "నీరా" అనే సాకుతో యీ కల్లును అమ్మింపజేయుట అంత సమంజసముకాదు. ఈ నీరా అనబడే కల్లును త్రాగునది ముఖ్యులైన పేదప్రజలు, హరిజనులేకాని ధనవంతులు, ఉన్నత కులస్థులు కాదు పేదరైతుల హరిజనుల అభివృద్ధికొరకు కోట్లకొలది ద్రవ్యము ఖర్చుపెడుతూ, మరొకవైపున యీ నీరా సొసైటీలను పెట్టటము హరిజనుల పేదప్రజల అభివృద్ధికో లేక (వారి) దిగోభివృద్ధికో తెలియకుండా ఉన్నది. కాబట్టి మా తాలూకాకు సంబంధించినంతవరకు యీ నీరా సొసైటీలను రద్దుచేయించవలసినదిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ ఉన్నాను.

తాలూకా హాస్పటల్స్‌లో వైద్య సౌకర్యములు చాలా తక్కువగా ఉన్నవి. తాలూకాలో ఇతరత్రా హాస్పటల్స్ లేవు ఆ తాలూకా హాస్పిటల్‌లో మంచములుకాని,

సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్‌కాని లేవు కడకు, స్త్రీలకు ఒక మెటర్నటీవార్డ్, లేడీ డాక్టర్ కూడలేని శోచనీయ పరిస్థితి ఉన్నది ఈ తాలూకా హెల్త్ సెంటరు. ఇక్కడ ఉండే మేల్ డాక్టర్ మధ్యాహ్నంవరకు వైద్యాలయములో ఉండి, తరువాత గ్రామములలోని రోగులనుచూచి, మందులు ఇచ్చుటకుగాను గ్రామములకు బయలుదేరును కాబట్టి ఆయన పూర్తిగా అయినను, తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో ఉండుటకు సాధ్యపడక, రోగులకు చాలా ఇబ్బంది కలుగుచున్నది. కాబట్టి వెంటనే అక్కడ ఇంకొక లేడీ డాక్టర్‌ను ఏర్పాటుచేసి స్త్రీలకు మెటర్నటీ వార్డ్ ఏర్పాటు చేయవల ఉన్నది. ఆ తాలూకాలో ఇతరత్రా హాస్పిటల్స్ లేనందువలన, తాలూకా హాస్పిటల్‌లో మందులు, సరైన సర్జికల్ ఇనుస్ట్రుమెంట్స్ ఏర్పాటు చేయవలెనని ప్రభుత్వమును అర్థించుచున్నాను.

మిస్టర్ స్పీకర్ : రేపు ఉదయము ఎనిమిదిన్నర గంటలకు సమావేశమవుదాము.

*The House then adjourned till Half Past Eight of the Clock on Saturday, the 28th February, 1959*